
ఆంధ్రజ్యోతి చిత్తూరు 16
శుక్రవారం, 11 ఆగస్టు 2017





స్వతంత్ర పోరాటంలో అక్షరాయుధం అనీబిసెంట్

ఈ నేల మీద పుట్టలేదు. ఇక్కడి నీళ్లు తాగి పెరగలేదు. అయినా ఈ నేల కోసం, ఇక్కడి ప్రజల దాస్య విముక్తి కోసం ఉక్కు పిడికిలిగా మారింది. రంగు, జాతి భేదాన్ని జయించింది. బ్రిటీష్ దౌర్జన్య పాలనను నిరసించింది. స్వదేశీ ఉద్యమ నినాదంతో ఊరూవాడా ఏకం చేసింది. అరెస్టులనూ, జైళ్లనూ ఎదుర్కొంది. రెండో దశ భారత స్వతంత్ర పోరాటంలో చిత్తూరు జిల్లాను ముందుకు నడిపించిన ధీర వనిత అనీబిసెంట్. మదనపల్లె కేంద్రంగా అక్షరోద్యమాన్ని ప్రారంభించిన ఆమె స్వతంత్రపోరులో తనే ఆయుధంగా మారింది.

అనీబిసెంట్ పోరాట జాడలు ....9వ పేజీలో

సెలవులు బంద్

- జిల్లాస్థాయి అధికారులంతా ఇక తిరుపతిలోనే మకాం
- స్వాతంత్ర్య దినోత్సవాలకు వేగవంతమైన ఏర్పాట్లు
- విమానాశ్రయం, రైల్వేస్టేషన్, బస్టాండుల్లో హెల్ప్‌డెస్కులు
- ప్రముఖ కూడళ్లలో ఎల్‌ఈడీ స్క్రీన్లపై 'ఆగస్టు 15' రిహార్సల్స్
- నేడు సీఎం సెక్యూరిటీ రాక

వివరాలు 15లో



స్వాతంత్ర్య దినోత్సవాల్లో నృత్య ప్రదర్శనకు విద్యార్థుల రిహార్సల్స్

వర్షం

- వేరుశనగ పంటకు ఊపిరి
- ఐరాలలో గార్గేయి నది పరవళ్లు
- రెండు గంటలు ఆగిన వాహనాల రాకపోకలు
- చెక్‌డ్యాములకు, పంట సంజీవని కుంటలకు పలుప్రాంతాల్లో జలకళ

16

జనరేటర్ సాయంతో టీచర్ల కౌన్సెలింగ్

- వెయ్యిమంది ఎస్జీటీలకు, 250మంది పీఈటీలకు పూర్తయిన బదిలీలు
- ఉర్దూ స్కూల్ అసిస్టెంట్లకు మూడోసారి వాయిదా
- నేడు వెయ్యిమంది ఎస్జీటీలకు బదిలీల కౌన్సెలింగ్
- 86మంది భాషా పండితులకు నేడు పదోన్నతులు

2




ఐరాల తహసీల్దార్ కార్యాలయం వద్ద పొంగి పొరలుతున్న గార్గేయి నది

కుప్పం ప్రభుత్వ శాఖల్లో నోడల్ వ్యవస్థ

- అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు నోడల్ అధికారే బాధ్యుడు
- ప్రజా వినతులపై సత్వర నిర్ణయాలు తీసుకోకపోతే చర్యలు
- వీడియో కాన్ఫరెన్సులో కలెక్టర్ ప్రద్యుమ్న

ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంపై పూర్తిస్థాయిలో కలెక్టర్ ప్రద్యుమ్న దృష్టి సారించారు.ప్రభుత్వ పథకాల అమలుపై గురువారం ఆరా తీసిన కలెక్టర్ అధికారుల అలసత్వంపై అసహనం వ్యక్తం చేశారు.ప్రత్యేకంగా నోడల్ అధికారుల వ్యవస్థను ఏర్పాటు చేసి అభివృద్ధిని వేగవంతం చేయాలని నిర్ణయించారు.

2



వీడియో కాన్ఫరెన్సులో కలెక్టర్

జనరేటర్ సాయంతో
టీచర్ల కౌన్సెలింగ్

- వెయ్యిమంది ఎస్జీటీలకు, 250 మంది పీఈటీలకు బదిలీలు
- ఉర్దూ స్కూల్ అసిస్టెంట్ల కౌన్సెలింగ్ నేటికి వాయిదా



కౌన్సెలింగ్‌ను పర్యవేక్షిస్తున్న ఆర్జేడీ ప్రతాపరెడ్డి,ఇన్‌చార్జి డీఈవో శామ్యూల్

చిత్తూరు సిటీ: చిత్తూరు నగరం జిల్లా కేంద్రమయినా గంటకోసారి కరెంటు సరఫరాలో అంతరాయం ఏర్పడడంతో ఆ ప్రభావం టీచర్ల కౌన్సెలింగ్‌పై పడుతోంది. నిత్యం తెల్లవారుజాము వరకు కౌన్సెలింగ్ చేపట్టాల్సివస్తుండడంతో దాన్ని అధిగమించడానికి విద్యాశాఖ అధికారులు ఎస్జీటీలకు నిర్వహించే కౌన్సెలింగ్ సెంటర్ వద్ద గురువారం నుంచి ప్రత్యేకంగా జనరేటర్‌ను ఏర్పాటు చేశారు. దీంతో నిన్నమొన్నటివరకు 700 మందికి మాత్రమే నిర్వహిస్తూ వచ్చిన కౌన్సెలింగ్‌ను గురువారం వెయ్యిమందికి చేపట్టగలిగారు. అయినా స్పౌజ్ విషయంలో ప్రాంతాన్ని ఎంచుకునే సమయంలో కాస్త ఆలస్యం కావడంతో కొందరికి 5 నుంచి 10 నిమిషాల వరకు సమయం తీసుకోవడం వల్ల రాత్రి 9 గంటల వరకు కౌన్సెలింగ్ కొనసాగింది. షర్మన్ హైస్కూల్లో గురువారం కూడా ఎక్కువమంది స్పౌజ్ కేసులే ఉండడంతో చాలావరకు ఆలస్యమయ్యింది. స్పౌజ్ కేసులు ముగిసిన తర్వాతే ఎస్జీటీల కౌన్సెలింగ్ ఊపందుకుంది. అయినా అర్ధరాత్రి వరకు కొనసాగక తప్పలేదు.

ముగిసిన పీఈటీల కౌన్సెలింగ్

పీసీఆర్ హైస్కూల్‌లో గురువారం 250మంది పీఈటీలకు తొలుత కౌన్సెలింగ్‌ను చేపట్టారు. అయితే ఇక్కడ కూడా స్పౌజ్‌ల అంతరాయం తప్పలేదు. కొందరికి అనుకూలమైన పాఠశాలల ఖాళీలు చూపకపోవడంతో కౌన్సెలింగ్ నిర్వహించే అధికారులతో వాదనకు దిగడంతో కొంత ఆలస్యం తప్పలేదు. పీఈటీల కౌన్సెలింగ్‌ను మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించాల్సివున్నప్పటికీ కమిషనరేట్ నుంచి జాబితా విడుదల కావడం ఆలస్యమవడంతో సాయంత్రం 5 గంటల తర్వాత చేపట్టారు.పీఈటీల కౌన్సెలింగ్ ముగిసిన తర్వాత అదే సెంటర్‌లో స్కూల్ అసిస్టెంట్ల కౌన్సెలింగ్‌ను నిర్వహించి రాత్రి 9 గంటల తర్వాత పూర్తిచేశారు.అమరావతి నుంచి జాబితా రాకపోవడంతో 23మంది ఉర్దూ స్కూల్ అసిస్టెంట్లకు నిర్వహించిన కౌన్సెలింగ్ శుక్రవారానికి వాయిదా పడింది.ఉర్దూ స్కూల్ అసిస్టెంట్లకు కౌన్సెలింగ్ వాయిదా పడడం ఇది మూడోసారి కావడం గమనార్హం.

టీచర్ల సెల్‌ఫోన్లకు అందని ఎస్ఎంఎస్‌లు

కౌన్సెలింగ్‌కు హాజరు కావాల్సిన టీచర్లందరికీ ఎస్ఎంఎస్‌ల ద్వారా సమాచారాన్ని అందిస్తామని ప్రకటించిన విద్యాశాఖ అధికారులు ఇక రెండు మూడురోజుల్లో కౌన్సెలింగ్ పూర్తికావస్తున్నా ఎస్ఎంఎస్‌లు పంపడం లేదు.దీంతో కౌన్సెలింగ్ కేంద్రాల వద్దకు నాలుగైదుగంటల ముందే చేరుకుంటున్న ఉపాధ్యాయులకు అవసరమైన సౌకర్యాలు కల్పించకపోవడంతో ముఖ్యంగా ఉపాధ్యాయినులు బాగా ఇబ్బంది పడుతున్నారు.

నేడు వెయ్యి మంది ఎస్జీటీలకు కౌన్సెలింగ్

వెయ్యిమంది ఎస్జీటీలకు షర్మన్ బాలికోన్నత పాఠశాలలో శుక్రవారం కౌన్సెలింగ్‌ను నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జి డీఈవో శామ్యూల్ పేర్కొన్నారు. అదే విధంగా పీసీఆర్ ఉన్నత పాఠశాలలో సాయంత్రం 4 గంటలకు 86మంది భాషా పండితులకు పదోన్నతులను కల్పించనున్నట్లు తెలిపారు. ఉదయం 8 గంటలకు 2701 నుంచి 3050 వరకు, మధ్యాహ్నం 2 గంటలకు 3051 నుంచి 3400 వరకు, సాయంత్రం 5 గంటలకు 3401 నుంచి 3700 వరకు ఎస్జీటీలకు కౌన్సెలింగ్‌ను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా 56 మంది తెలుగు భాషా పండితులు , 24మంది హిందీ భాషా పండితులు, ముగ్గురు ఉర్దూ భాషా పండితులు, ముగ్గురు తమిళ భాషా పండితులకు పదోన్నతులను కల్పించనున్నట్లు వివరించారు. అప్‌గ్రెడేషన్ ద్వారా పదోన్నతులు పొందిన ఈ 86మంది భాషా పండితులు తమ సర్వీసు రిజిస్టర్లతో పాటు ఒరిజినల్ సర్టిఫికెట్లను విధిగా తీసుకురావాలన్నారు.

కాణిపాకం హైస్కూలా... మాకొద్దు

చిత్తూరుకు 10 కిలోమీటర్ల దూరంలో వుండడంతో పాటు బస్సులకు కొదవలేని కాణిపాకం హైస్కూల్లో పనిచేసేందుకు బయటినుంచి వచ్చే ఏ టీచరూ ముందుకు రాలేదు. కాస్త దూరమైనా మరో పాఠశాలకు వెళతాం కానీ కాణిపాకం మాత్రం వద్దంటుండడంతో కీలకమైన సబ్జెక్టులకు చెందిన టీచరు పోస్టులన్నీ ఖాళీగా వుండే పరిస్థితి ఏర్పడింది. దాంతో ఈ పరిస్థితి ఎందుకొచ్చిందా అని విద్యాశాఖాధికారులు ఆరా తీసేపనిలో పడ్డారు. కొంతమంది టీచర్లను విచారించాక అక్కడ పెత్తనం చెలాయించే ఒకరిద్దరి ప్రవర్తనకు భయపడి అంతా పక్క స్కూళ్లను కోరుకున్నట్టు తెలుసుకున్నారు. తర్వాత కొంతమంది టీచర్లకు నచ్చజెప్పి ఆ హైస్కూలును ఆన్‌లైన్ కౌన్సెలింగ్‌లో కోరుకునే విధంగా సర్దుబాటు చేయగలిగారు.

కుప్పం ప్రభుత్వ శాఖల్లో నోడల్ వ్యవస్థ

సంక్షేమ కార్యక్రమాలకు నోడల్ అధికారే బాధ్యుడు ● ప్రజా వినతులపై సత్వర నిర్ణయాలు తీసుకోకపోతే చర్యలు ● వీడియో కాన్ఫరెన్సులో కలెక్టర్





వీడియో కాన్ఫరెన్సులో కుప్పం నియోజకవర్గ అధికారులు, జిల్లాస్థాయి అధికారులతో కలెక్టర్ ప్రద్యుమ్న

కుప్పం : ముఖ్యమంత్రి నియోజక వర్గమైన కుప్పంపై పూర్తిస్థాయిలో కలెక్టర్ పి.ఎస్.ప్రద్యుమ్న దృష్టి సారించారు. తాజాగా నియోజకవర్గానికే ప్రత్యేకించి నోడల్ వ్యవస్థను నిర్మించారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో తప్పొప్పులకు ఇకమీదట వారినే బాధ్యులను చేయనున్నారు. కలెక్టర్ ప్రద్యుమ్న గురువారం ఉదయం కుప్పం నియోజకవర్గానికే ప్రత్యేకించి వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు.ప్రతి సోమవారమూ ఆయా మండలాల పరిధిలో అధికార యంత్రాంగం నిర్వహిస్తున్న గ్రీవెX్స సెల్‌లో ప్రజలనుంచి వచ్చిన వినతులు, ఫిర్యాదులపై తొలుత ఆయన దృష్టి సారించారు. శాఖలవారీగా ప్రజలనుంచి వచ్చిన వినతుల్లో పరిష్కరించినవెన్నో, పెండింగులో పెట్టిన సమస్యలెన్నో ఆరా తీశారు.అయితే అధికారులు ప్రజల వినతులపై తీసుకున్న చర్యల గురించి స్పష్టమైన సమాధానాలు చెప్పలేకపోయారు. వివిధ శాఖల అధికారులు ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకోవడానికి ప్రయత్నించారు. దీనిపై తీవ్రంగా స్పందించిన కలెక్టర్ గ్రీవెX్స సెల్ ఉద్దేశాన్నే నీరు కారుస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి వినతికి, ఫిర్యాదు అవుతుందా, కాదా అన్న స్పష్టమైన సమాధానం అధికారుల వద్ద ఉండాలని ఆదేశించారు. ఒకవేళ ఆయా సమస్యలను పరిష్కరించలేకపోతే కారణాలు చూపాలన్నారు. లేనిపక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమస్యను తొలగించడానికి నియోజకవర్గ స్థాయిలో ప్రతి ప్రభుత్వ శాఖకూ నోడల్ అధికారులను నియమిస్తున్నామని చెప్పారు. నియోజకవర్గ స్థాయి అధికారులు, వారు లేకపోతే ఆయా శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు నోడల్ అధికారులుగా వ్యవహరిస్తారన్నారు. ఉదాహరణకు వ్యవసాయ శాఖకు నియోజకవర్గస్థాయి అధికారి ప్రత్యేకంగా స్థానికంగా లేరు కాబట్టి, ఆ శాఖకు ఏడీ నోడల్ అధికారిగా ఉంటారు. ఆర్ అండ్ బి శాఖకు కుప్పంలోనే డీఈ ఉన్నారు కాబట్టి, ఆ శాఖకు ఆయనే నోడల్ అధికారి అవుతారు. ఇకమీదట తమకు కేటాయించిన శాఖలకు సంబంధించి అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలన్నింటిపై తనకు ఆయా నోడల్ అధికారులే జవాబుదారీగా ఉంటారని కలెక్టర్ పేర్కొన్నారు. తాను సమావేశాలు ఏర్పాటు చేసినా, వీడియో, టెలీ కాన్ఫరెన్సులు నిర్వహించినా కడా ఎస్వో నియోజకవర్గం మొత్తంమీద ఆయా శాఖల గురించి స్థూల వివరాలు చెబుతారన్నారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో ఆయా శాఖల్లో అమలవుతున్న కార్యక్రమాల పురోగతి, ఎదురవుతున్న సమస్యల గురించి నోడల్ అధికారులే వివరించాల్సి ఉంటుందని సూచించారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమల్లో పూర్తి బాధ్యత వారిదేనని, ఎక్కడైనా ఏవైనా పొరపాట్లు జరిగినట్లు తేలినా, అభివృద్ధి మందగమనంలో ఉన్నట్లు నిరూపితమైనా మొదట నోడల్ అధికారులనే బాధ్యులను చేస్తానని హెచ్చరించారు. ప్రతి ప్రభుత్వ పథకానికి సంబంధించి దరఖాస్తుదారుల్లో అర్హులను గుర్తించడమేకాక, ఆయా మంజూర్లు ఏ ప్రభుత్వ శాఖలో ఏ అధికారి ద్వారా జరగాల్సి ఉందో తేల్చి మరీ నివేదికలు పంపాలని సూచించారు. హౌసింగ్, పింఛన్లు, వ్యవసాయ, ఉద్యాన శాఖల సబ్సిడీ పథకాలు వంటి సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలు ఇదే రీతిలో జరగాలని నిర్దేశించారు. సంబంధిత ఫార్మాట్ తాను పంపుతానని, ఆయా ఫార్మాట్‌లో ఉన్న వివరాలు భర్తీ చేసి మరీ ఈ విషయంలో తనకు సమర్పించాలని ఆదేశించారు. ఉపాధి హామీ పనులు గుర్తించి, చేపట్టడంలో ఎందుకు వెనుకబడ్డారంటూ రామకుప్పం ఎంపీడీవోను కలెక్టర్ ప్రశ్నించారు. జూన్X 20 నుంచి చెల్లించాల్సిన బిల్లులు పెండింగులో ఉన్నాయని, ఇందువల్ల పనులు ముందుకు సాగడం కష్టమవుతోందని ఆయన చెప్పారు. జల సంరక్షణ పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. అంగన్X వాడీ భవనాలను వెంటనే పూర్తి చేయాలన్నారు. ఇరిగేషన్X , వ్యవసాయ, ఉద్యాన, హౌసింగ్, ఉపాధి హామీ, ఇరిగేషన్X , పంచాయతీరాజ్, ఆర్ అండ్‌బి.. ఇలా ప్రతి శాఖకు సంబంధించి పథకాల అమలుపై ఆరా తీసిన కలెక్టర్ అధికారుల అలసత్వంపై అసహనం వ్యక్తం చేశారు. మళ్లీ తాను శనివారం వీడియో కాన్ఫరెన్సు నిర్వహిస్తానని, సమగ్ర వివరాలతో సిద్ధంగా ఉండాలని కుప్పం నియోజకవర్గ అధికారులను కలెక్టర్ ప్రద్యుమ్న ఆదేశించారు. కాన్ఫరెన్సులో ట్రైనీ కలెక్టర్ కీర్తి చేకూరి, జలవనరులశాఖ ఎస్ఈ రామకృష్ణ, జేడీఏ విజయకుమార్, డీఆర్డీఏ, డ్వామా పీడీలు రవిప్రకాశ్‌రెడ్డి, కూర్మనాథ్ తదితరులతోపాటు మదనపల్లె నుంచి సబ్ కలెక్టర్ వెట్రిసెల్వి, కుప్పంనుంచి నాలుగు మండలాల తహసిల్దార్లు, ఎంపీడీవోలు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ సిబ్బందిపై
కలెక్టర్ తీవ్ర ఆగ్రహం

వీడియో కాన్ఫరెన్సులో సాంకేతిక లోపమే కారణం

'ఏమ్మా వెట్రీ వినిపిస్తోందా..'

'ఆ.. సార్. 'ఐదు కేటగిరీల్లో..' మాత్రం వినిపించింది సార్, తర్వాత వినిపించలేదు'

'కుప్పం తహసిల్దార్.. నీకు వినిపిస్తోందా?'

'సార్ ఇంతకుముందు వినిపించలేదు. ఇప్పుడు మీ మాటలు మాత్రం వినిపిస్తున్నాయి'

కుప్పం నియోజకవర్గ అభివృద్ధి, పనుల పురోగతిపై మాత్రమే కలెక్టర్ పిఎస్.ప్రద్యుమ్న గురువారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్సులో తరచూ ఇటువంటి సంభాషణలే చోటు చేసుకున్నాయి. మదనపల్లెనుంచి సబ్ కలెక్టర్ వెట్రిసెల్వి, కుప్పం నుంచి నియోజకవర్గ అధికారులు పాల్గొన్న ఈ కాన్ఫరెన్సులో కేవలం కలెక్టరేట్‌లోనే తరచూ అంతరాయం కలుగుతూ వచ్చింది.

ముఖ్యమైన అంశాల గురించి కలెక్టర్ ప్రస్తావించే సమయంలో హఠాత్తుగా ప్రసారం ఆగిపోయి బొమ్మ స్తంభించిపోవడంతోపాటు మాట కూడా వినిపిం చడం మానేస్తూ వచ్చింది. వీడియో కెమెరాకు, మైకుకు అతి దగ్గరగా తన ముఖాన్ని కలెక్టర్ ఉంచి మాట్లాడినా ప్రసారంలో అంతరాయం ఏమాత్రం తగ్గలేదు. ముక్కలు ముక్కలుగా, ఆగిఆగి మాటలు వినిపించడంలో ఇటువైపు కాన్ఫరెన్సులో ఉన్నవారికి ఆయనేం చెబుతున్నారో ఏమాత్రం అర్థం కాలేదు. దీనితో కలెక్టరేట్‌లోని సిబ్బందిపై కలెక్టర్ మండిపడ్డారు. 'ఏమయ్యా ఇది కలెక్టరేటయ్యా.. నేను కలెక్టర్‌ను ఇక్కడే ఇంత ఘోరంగా పరిస్థితి ఉంటే ఎలా?' అంటూ ఆయన సమీపంలోనే ఉన్న సిబ్బందిపై ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. కాన్ఫరెన్సులో ఒకమాట మాట్లాడడం, తన మాటలు వినిపిస్తున్నాయో లేదో ఇవతలివైపు ఉన్న సబ్ కలెక్టర్, ఇతర అధికారులను ఆరా తీయడంతోనే సమయం మొత్తం కలెక్టర్‌కు గడిచిపోయింది. ఈ పరిస్థితిపై పూర్తిగా విసిగిపోయిన కలెక్టర్ కలెక్టరేట్ సిబ్బందిపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. 'కనీసం చూసు కోవద్దా.. ఏం చేస్తున్నారు.. ముందుగానే చెప్పాను కదా..' అంటూ సిబ్బందిని కడిగిపారేశారు. ఉదయం 9.30 గంటలకు ప్రారంభమైన వీడియో కాన్ఫరెన్సును ఈ ప్రసార అంతరాయాలతోనే11 గంటల వరకు లాక్కొచ్చారు. అంతరాయం మరీ అధికం కావడంతో చివరకు లాభం లేదని భావించిన కలెక్టర్ తానో ఫార్మాట్ పంపుతానని, వివరాలు అన్నీ అందులో భర్తీ చేయాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్సు నుంచి వెలుపలికి వచ్చిన అధికారులు, ప్రసారాల అంతరాయాలవల్ల కలెక్టర్ ఏం చెబుతున్నారో, ఏం వింటున్నామో తమకు అర్థం కాలేదని నిస్సహాయత వ్యక్తం చేశారు. 'మీకేమన్నా అర్థమైందా..?' అని ఒకరినొకరు ఆరా తీసుకుంటూ మొత్తమ్మీద కలెక్టర్ వీడియో కాన్ఫరెన్సు స్థూల సారాంశాన్ని తెలుసుకోవాల్సి వచ్చింది.

నాలుగు లేన్ల రహదారిగా బళ్లారి-చెన్నై మార్గం

193కి.మీల మేర రోడ్డు నిర్మాణం ● ఎన్‌హెచ్‌ఏఐ ఆధ్వర్యంలో సర్వే పూర్తి ● మూడు నెలల్లో టెండర్లు





పీలేరు శివారులో నాలుగులేన్ల రహదారిగా రూపుదిద్దుకోనున్న రోడ్డు - వేపులబైలు వద్ద బైపాస్ రోడ్డు ఏర్పాటుకు నాటిన రాళ్లు - పీలేరులో బైపాస్ రోడ్డు కోసం వేసిన సర్వే గుర్తు

పీలేరు : జిల్లాలోని పడమటి ప్రాంతాల్లో సుదీర్ఘకాలంగా నిరీక్షిస్తున్న బళ్లారి-చెన్నై జాతీయ మార్గంలోని రహదారిని నాలుగు లేన్ల స్థాయికి విస్తరించే పనులకు అధికార యంత్రాంగం శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా జిల్లాలోని ఎన్‌హెచ్ నంబరు 71లో మదనపల్లె నుంచి తిరుపతి వరకు నాలుగు లేన్ల రోడ్డు ఏర్పాటుకు నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్‌హెచ్‌ఏఐ) ఆధ్వర్యంలో సర్వే పనులు పూర్తయ్యాయి. బళ్లారి నుంచి నాయుడుపేట వరకు 193 కి.మీల మేర నాలుగు లేన్ల రహదారి నిర్మాణానికి గతంలోనే ప్రతిపాదనలుండగా ఇటీవల సర్వే ప్రక్రియ పూర్తి చేశారు. టెండర్ల ప్రక్రియ, పనుల నిర్వహణకు అధికార యంత్రాంగం కసరత్తు చేపట్టింది. నాలుగు లేన్ల రహదారి నిర్మాణంలో భాగంగా పీలేరు ప్రాంతంలో బైపాస్ రోడ్డును నిర్మించనున్నారు. పీలేరు పట్టణం జాతీయ రహదారి మీదుగా విస్తరించి ఉండడంతో ఇక్కడ బైపాస్ రోడ్డు నిర్మాణానికి ఎన్‌హెచ్‌ఏఐ ఆమోదించింది. దీనికి తోడు పట్టణంలో రైల్వే ఓవర్‌బ్రిడ్జి కూడా నిర్మించనున్న దృష్ట్యా బైపాస్ రోడ్డు నిర్మాణమే సరైనదని అధికార యంత్రాంగం సూచించడం జరిగింది. దీంతో మదనపల్లె- తిరుపతి ప్రధాన రహదారికి మహర్దశ కలగనుంది.

నాలుగు లేన్ల రహదారితో పెరగనున్న ప్రాముఖ్యత

జిల్లాలో బెంగళూరు నుంచి మదనపల్లె మీదుగా తిరుపతికి ఉన్న జాతీయ రహదారి నాలుగు లేన్ల స్థాయికి అభివృద్ధి చెందిన పక్షంలో ఈ మార్గానికి ప్రాముఖ్యత చేకూరనుంది. ఇది వరకు ఈ మార్గం రెండు లేన్ల రహదారిని కలిగి ఉంది.వాహనాల రాకపోకలు పెరిగిపోయి తరచుగా ట్రాఫిక్ సమస్య ఎదురవుతోంది. ఈ నేపథ్యంలో ఈ మార్గాన్ని నాలుగు లేన్ల రహదారిగా విస్తరించాలని గతంలో ప్రతిపాదనలు పెట్టినా కార్యరూపం దాల్చలేదు. ఇటీవల మూడు నెలలుగా ఈ ప్రతిపాదనలపై అధికార యంత్రాంగంపై స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు ఒత్తిడి తేవడంతో ఎన్‌హెచ్‌ఏఐ సర్వే ప్రక్రియను చేపట్టి ఎట్టకేలకు పూర్తి చేసింది. దీంతో నాలుగు లేన్ల రహదారి విస్తరణకు ప్రభుత్వపరంగా ఆమోదం లభించింది. సర్వే ప్రక్రియ పూర్తయిన నేపథ్యంలో మూడు నెలల్లో టెండర్లు ఆహ్వానించేందుకు అధికార యంత్రాంగం సన్నాహాలు చేస్తున్నట్లు తెలిసింది.

పీలేరుకు బైపాస్ రోడ్డు

పీలేరు పట్టణం నాయుడుపేట-బళ్లారి జాతీయ రహదారి మీదుగా విస్తరించి ఉండడంతో ఇక్కడ బైపాస్ రోడ్డు నిర్మాణానికి అధికార యంత్రాంగం ఆమోదించింది. అంతేకాకుండా పట్టణంలోని ఇదే జాతీయ రహదారి మీదుగా రైల్వే ట్రాక్ ఉన్న నేపథ్యంలో రైల్వేశాఖ ఈ మార్గంలో ఆర్‌వోబీ (రైల్వే ఓవర్‌బ్రిడ్జి) నిర్మాణానికి చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా స్థానిక మదనపల్లె మలుపులోని బోదేషావలీ దర్గా నుంచి మార్కెట్ కమిటీ కార్యాలయం సమీపం వరకు 90అడుగుల వెడల్పుతో రోడ్డును విస్తరించనున్నారు. ఒక వైపు జాతీయ రహదారి మీదుగా పట్టణం విస్తరించి ఉండడం, మరొక వైపు ఆర్‌వోబీ నిర్మాణం దృష్ట్యా రోడ్డు విస్తరణ పనులు చేపట్టనున్న నేపథ్యంలో ఎన్‌హెచ్‌ఏఐ ఇక్కడ ట్రాఫిక్ సమస్య నివారించేందుకు బైపాస్ రోడ్డు నిర్మాణానికి ఆమోదం తెలిపింది. ఈ బైపాస్ రోడ్డును మదనపల్లె మార్గంలోని వేపులబైలు సమీపం నుంచి పింఛానది తీరంగా కడప మార్గంలోని బోడుమల్లువారిపల్లె బ్రిడ్జి వరకు నిర్మించేందుకు సర్వే చేశారు. దీంతో నాలుగు లేన్ల రహదారికి పట్టణంలోని ట్రాఫిక్, శివారులోని పింఛానదితో సంబంధం లేకుండా ఉంటుందని అధికారులు అంచనాకు వచ్చారు. ఈ క్రమంలో పీలేరు పట్టణ శివారు ప్రాంతాలు కూడా అభివృద్ధి చెందేందుకు అవకాశం ఏర్పడుతోంది. నాలుగున్నర దశాబ్దాలుగా పట్టణవాసులు నిరీక్షిస్తున్న బైపాస్ రోడ్డు కల కూడా నెరవేరనుంది.

త్వరలో ఆర్‌వోబీ పనులు

పీలేరు పట్టణంలో రైల్వే ఓవర్‌బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరలో చేపట్టనున్నారు. ఇప్పటికే జాతీయ రహదారులశాఖ అధికారులు సర్వే ప్రక్రియ పూర్తి చేసి ఆర్‌వోబీ నిర్మిత ప్రాంతానికి ఇరువైపులా ఉన్న మార్గాల్లో మార్కింగ్ కూడా ఇచ్చారు. తొలుత ఆర్‌వోబీ విస్తరణ నిమిత్తం 140 అడుగుల వెడల్పుతో అధికారులు దాదాపు కిలోమీటరు మేరకు మార్కింగ్ ఇవ్వడంతో ఈ మార్గంలోని పలువురు ఇళ్లు, దుకాణాలు కోల్పోవాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో స్థానిక ప్రజలు, వ్యాపారులు ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులకు విన్నవించడంతో వారు రైల్వే ఉన్నతస్థాయి అధికారులపై ఒత్తిళ్లు తెచ్చి రోడ్డు వెడల్పు పరిధిని 140అడుగుల నుంచి 90 అడుగుల మేరకు కుదిస్తూ ఎట్టకేలకు అనుమతులు పొందారు.

దీంతో ఆర్‌వోబీ నిర్మాణ పనులకు లైన్ క్లియర్ అయింది. స్థానిక మదనపల్లె మార్గంలోని బోదేషావలీ దర్గా నుంచి మార్కెట్ కమిటీ కార్యాలయ సమీపం వరకు 90అడుగుల వెడల్పుతో రోడ్డు విస్తరణ పనులను చేపట్టేందుకు అధికారులు సన్నాహాలు చేపట్టారు. ఇందులో భాగంగా తొలుత మార్కింగ్ మేరకు ఆక్రమణలు, నిర్మాణాలు తొలగించనున్నారు. నిర్మాణాల తొలగింపు పూర్తయిన వెంటనే రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించేందుకు అధికారులు సమాయత్తం అవుతున్నారు.

విద్యుదాఘాతంతో రైతు మృతి



జయచంద్ర మృతదేహం

పూతలపట్టు: విద్యుదాఘాతంతో మండలానికి చెందిన ఓ రైతు మృతిచెందాడు. మండలంలోని వావిల్‌తోట పంచాయతీ నయనంపల్లెకు చెం దిన ఎ.జయచంద్ర నాయుడు (53) వ్యవసాయంతో జీవనం సాగిస్తున్నాడు. బుధవారం రాత్రి భారీగా వర్షం కురవడంతో వరి నాట్లు వేసేందుకు గురువారం ఉదయం ఆయన పొలం వద్దకు వెళ్లాడు. ఈ క్రమంలో పొలం గట్టుపై విద్యుత్ స్తంభానికి ఉన్న స్టేవైరును పట్టుకున్నాడు. విద్యుత్తు సరఫరా అవడంతో ఒక్కసారిగా కేకలు వేస్తూ పడిపోయాడు. పక్కనే పొలం దున్నుతున్న ట్రాక్టర్ డ్రైవర్ గుర్తించి ఆయన వద్దకు వెళ్లగా అప్పటికే జయచంద్ర మృతిచెందాడు. పొలం వద్ద వెళ్ళి వస్తానన్న భర్త శవమవడంతో మృతుడి భార్య ధనలక్ష్మి, ఇద్దరు కుమార్తెలు శోకసంద్రంలో మునిగిపోయారు. ట్రాన్స్‌కో సిబ్బంది సరైన చర్యలు తీసుకోక పోవడంతోనే రైతు ప్రాణాలు పోయాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. సమాచారం అందుకున్న ఏఈ కరీముల్లా ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. సంఘటనపై ఎస్ఐ మురళీమోహన్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

చిన్నారితో అసభ్య ప్రవర్తన

● కామాంధుడికి మహిళల దేహశుద్ధి

ఏర్పేడు : అంగన్ వాడీ చిన్నారితో అసభ్యంగా ప్రవర్తించిన యువకుడికి మహిళలు దేహశుద్ధి చేశారు. ఏర్పేడు మండలం గోవిందవరంవాసుల కథనం మేరకు... గురువారం మధ్యాహ్నం అంగన్ వాడీ కేంద్రం బయట గిరిజనకాలనీకి చెందిన చిన్నారులు ఆడుకుంటుండగా గోవిందవరానికి చెందిన మహబూబ్‌బాషా (25) చాక్లెట్లు ఇస్తానని నమ్మబలికి సమీపంలోని ముళ్లపొదల్లోకి ముగ్గురిని తీసుకెళ్లాడు. ఐదేళ్ల వయసున్న ఓ చిన్నారితో అసభ్యంగా ప్రవర్తిస్తుండగా అటుగా వెళుతున్న మహిళలు గమనించి మహబూబ్ బాషాకు దేహశుద్ధి చేశారు. అనంతరం అతడిని పోలీసులకు అప్పగించారు.ఎస్ఐ వెంకటరమణ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బ్యాంకు ఖాతాలోని

రూ.40వేల మాయం

మదనపల్లె అర్బన్: బ్యాంకు పాస్‌బుక్కు, ఏటీఎంకార్డు ఇంట్లో ఉన్నట్టే ఖాతాలోని రూ.40వేలు నగదు మాయమైన సంఘటన గురువారం మదనపల్లెలో జరిగింది. పట్టణంలోని కమ్మగడ్డవీధికి చెందిన ఎస్.నవాజ్‌పీర్ కూలిపనులు చేస్తుండేవాడు. కాగా ఇతనికి పట్టణంలోని సీటీఎంరోడ్డు ఎస్బీఐ మెయిన్ బ్రాంచ్ లో అకౌంట్ ఉంది. ఈక్రమంలో గురువారం ఎవరో గుర్తు తెలియని ఓ వ్యక్తి ఇతని సెల్‌ఫోన్ కు కాల్ చేసి మేము బ్యాంకు నుంచి మాట్లాడుతున్నాము..మీ ఏటీఎంకార్డు పిన్ నంబర్ చెప్పాలని అడిగాడు. దీంతో నవాజ్‌పీర్ వెంటనే తన ఏటీఎంకార్డు పిన్ నంబర్ అతనికి చెప్పాడు. అనంతరం ఒక గంట తరువాత ఖాతాలోని రూ.40వేలు నగదు ఏడుసార్లు డ్రా చేసినట్లు ఇతని సెల్‌ఫోన్ కు మెసేజ్ వచ్చింది. బ్యాంకు పాస్‌బుక్కు, ఏటీఎంకార్డు ఇంట్లో ఉన్నట్టే ఖాతాలోని నగదు మాయంపై బాధితుడు నిర్ఘాంతపోయి ఒక చోట కూర్చున్నాడు. దీంతో నవాజ్‌పీర్ వెంటనే బ్యాంకు అధికారులకు, టూటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈమేరకు కేసుదర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. కాగా సెల్‌ఫోన్ కు తొలుత వచ్చిన ఫోన్ కాల్, నగదు డ్రాపై క్షేత్రస్థాయిలో విచారణ చేస్తున్నట్లు బ్యాంకు అధికారులు తెలిపారు. ఈక్రమంలో ఘటనపై క్షుణ్ణంగా విచారణ చేసి న్యాయం చేస్తామని బ్యాంకు అధికారులు బాధితునికి హామీ ఇచ్చారు.కాగా బాధితుని ఫిర్యాదు మేరకు బ్యాంకు అధికారులు వెంటనే ఏటీఎంకార్డు పిన్ నంబర్‌ను బ్లాక్ చేశారు.

చోరీ కేసులో

నిందితురాలి అరెస్టు



నిందితురాలు, పోలీసులు స్వాధీనం చేసుకున్న నగలు

ఎర్రావారిపాళెం: ఓ ఇంటిలో పట్టపగలే చోరీకి పాల్పడిన ఘటనలో నిందితురాలిని అరెస్టు చేసి ఆమె వద్ద నుంచి నగలను స్వాధీనం చేసుకున్నట్లు పీలేరు రూరల్ సీఐ మహేశ్వర్, ఎర్రావారిపాళెం ఎస్ఐ గోపి తెలిపారు. వివరాలు.. ఎర్రావారిపాళెం మండలం నెరబైలు పంచాయతీకి చెందిన మీనాక్షి ఇంట్లో ఆగస్టు 4వ తేదీ ఉదయం 10గంటల సమయంలో దోపిడీ జరిగింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. విచారణలో మీనాక్షి ఇంట్లో దొంగతనానికి పాల్పండి అదే గ్రామానికి చెందిన గుర్రమ్మగా పోలీసులు గుర్తించారు. ఆమెను అదుపులోకి తీసుకుని రెండు బంగారు డాలర్లు, 7 చిన్న ఉంగరాలు, రెండు జతల కమ్మలు, మైనర్ చైను, నెక్లెస్ స్వాధీనం చేసుకున్నారు. దాదాపు 75గ్రాముల బరువున్న వీటి విలువ రూ.2.10లక్షలు ఉంటుందని సీఐ తెలిపారు. నిందితురాలిని గురువారం కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు.

ఆంధ్రజ్యోతి
చిత్తూరు
చిత్తూరు జోన్
శుక్రవారం 11 ఆగస్టు 2017



కుటుంబసభ్యులతో కలసి తిరుమల శ్రీవారిని దర్శించుకున్న జడ్పీ చైర్‌పర్సX గీర్వాణి చంద్రప్రకాష్

దళిత క్రైస్తవులను ఎస్సీలుగా గుర్తించాలి



క్రిస్టియన్ ఫెడరేషన్ నాయకుల నిరసన

చిత్తూరు కల్చరల్: దళిత క్రైస్తవులను ఎస్సీలుగా గుర్తించాలని ఆల్‌ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ అధ్యక్షుడు రెవరెండ్ జోబ్ డిమాండ్ చేశారు. ఈ విషయమై గురువారం నగర గాంధీ విగ్రహం వద్ద క్రిస్టియన్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఫాస్టర్లు, క్రైస్తవులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్నేళ్ళుగా చర్చిలపై దాడులు పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. దళితులు సిక్కు, బౌద్ధమతాన్ని స్వీకరిస్తే దళిత హోదా పోవడం లేదనీ, క్రైస్తవ మతం స్వీకరిస్తే ఆ హోదా ఎందుకు పోతుందని ప్రశ్నించారు. గత ఎన్నికల్లో సీఎం ఇచ్చిన హామీని నెరవేర్చాలని కోరుతూ ర్యాలీగా వెళ్ళి కలెక్టరేట్‌లో అధికారులకు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఫాస్టర్లు అరుళ్‌అరసు, రాబర్ట్, రమేష్‌ప్రసాద్, రవికుమార్, ఉదయ్‌కుమార్ పాల్గొన్నారు.

రైతులు భూ సమస్యలు పరిష్కరించుకోవాలి



చిత్తూరు కల్చరల్: రైతుల భూ సమస్యల పరిష్కారం లక్ష్యంగా గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ చంద్రశేఖర్ తెలిపారు. గురువారం చిత్తూరు రూరల్ మండలం చింతలగుంటలో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ... ఈ-పాస్ బుక్, 1బి మంజూరు తదితర సమస్యలను రైతులు తమ దృష్టికి తెస్తే పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో డీటీ గోపాలయ్య, సర్వేయర్ బాలకృష్ణ, వీఆర్వోలు, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

మార్కెట్ల వేలంలో రూ.35.67 లక్షల ఆదాయం

చిత్తూరు రూరల్: నగర పరిధిలోని పలు మార్కెట్లకు గురువారం నగరపాలక సంస్థ అధికారులు వేలం పాటలు నిర్వహించారు. మొత్తం మూడు ప్రదేశాల్లో నిర్వహిస్తున్న మార్కెట్లకు 11 మంది పోటీపడ్డారు. కాగా, మెయిన్ మార్కెట్ పరిధిలో సంతపేట, గిరింపేట, కొంగారెడ్డిపల్లె, చర్చివీధిలోని మార్కెట్లను కలిపి వేలం వేశారు. వీటిని దక్కించుకోవడానికి జయరాములు, శ్రీధర్, సాయిరాం పోటీ పడ్డారు. అధికంగా రూ.35.67 లక్షలకు జయరాములు పాట పాడి వేలం దక్కించుకున్నారు. ఎన్టీఆర్ బస్టాండ్ మార్కెట్‌కు కూడా జయరాములు, శ్రీధర్, రవీంద్రబాబు, గంగాబాయి పోటీపడగా రవీంద్రబాబు రూ.3.51 లక్షలకు దక్కించుకున్నారు. స్లాటర్‌హౌస్‌కు శ్రీధర్, అక్బర్‌బాషా, మస్తానమ్మ, జయరాములు పోటీపడగా శ్రీధర్ రూ.61 వేలకు దక్కించుకున్నాడు. ఆయా మార్కెట్ల కాల వ్యవధి ఏడునెలలు ఉంటుందని అసిస్టెంట్ కమిషనర్ పి.రవి తెలిపారు. వేలం పాటల్లో ఆర్ఐ ఆదాం, నగరపాలక సిబ్బంది సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నియంత్రణకు సహకరించండి

చిత్తూరు రూరల్: నగరంలో ట్రాఫిక్ సమస్య నియంత్రణకు నగరపాలక సంస్థ అధికారులు సహకారం అందించాలని ట్రాఫిక్ డీఎస్పీ కోరారు. గురువారం నగరపాలక సంస్థ కార్యాలయంలో ఆయన కమిషనర్ బాలసుబ్రహ్మణ్యంను కలిసి పలుఅంశాలపై చర్చించారు. నగర పరిధిలో అధికంగా ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాల్లో స్పీడ్‌బ్రేకర్లు ఏర్పాటు చేయాల్సి ఉందని డీఎస్పీ చెప్పారు. ఆర్‌అండ్‌బీ అధికారులతో మాట్లాడి ఏర్పాటు చేయించాల్సి ఉందని సూచించారు. ఎంఎస్‌ఆర్ సర్కిల్ నుంచి గాంధీ విగ్రహం వరకు కొత్త డివైడర్ స్టాండ్లను సిద్ధం చేయాలని కోరారు. సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని కమిషనర్ హామీ ఇచ్చారు.

రైతుల సమస్యల పరిష్కారమే రెవిన్యూ గ్రామసభల లక్ష్యం

గుడిపాల: మండలంలోని నారగల్లు పంచాయతీలో గురువారం రెవిన్యూ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ బెన్నిరాజ్ పలు సమస్యలను పరిష్కరించారు. ఇందులో భాగంగా ఆయన పలుగ్రామాల్లో శ్మశానాల ఏర్పాటుకు స్థలాన్ని కేటాయించారు. ఈ మేరకు మండలకేంద్రంలో స.నెం.344లో 50 సెంట్లను కేటాయించడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. రైతులు పట్టాదారు పాసుపుస్తకాలు, భూ సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ బాబు, డీటీ కుప్పయ్య, ఆర్ఐ శశికళ, మండల వీఆర్వోల సంఘం అధ్యక్షుడు రవిచంద్ర, వీఆర్వో లోకనాథం, సర్వేయర్ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

పూతలపట్టులో: పేద ఎస్సీ, ఎస్టీలకు భూ పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ సుధాకరయ్య చెప్పారు. మండలంలోని తిప్పనపల్లె, సిద్ధనపల్లెలో జరిగిన గ్రామసభల్లో ఆయన మాట్లాడుతూ.. మండలంలో భూమి కొనుగోలు పథకం కింద నిరుపేదలకు భూములు అందించేందుకు చర్యలు చేపట్టామన్నారు. భూములిచ్చే రైతులు రెవిన్యూ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. తిప్పనపల్లె గ్రామసభలో 15 అర్జీలందగా, సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు వివరించారు. కార్యక్రమంలో ఆర్ఐలు మహేశ్వరి, దేవి, వీఆర్వోలు హరికృష్ణ, రాజేశ్వరి, ఆదినారాయణ, బాలాజీ, హేమంత్ పాల్గొన్నారు.





గుడిపాల, తిప్పనపల్లెల్లో అర్జీలను స్వీకరిస్తున్న తహసీల్దార్లు బెన్నిరాజ్, సుధాకరయ్య

యాదమరిలో: రైతు సమస్యల పరిష్కారమే రెవిన్యూ సభల లక్ష్యమని తహసీల్దార్ రెడ్డెప్ప అన్నారు. మండలంలోని మోడిపల్లెలో జరిగిన గ్రామసభలో అధికారులకు 15 అర్జీలందాయి. ఇందులో భూముల రికార్డుల్లో మార్పుచేర్పులు తదితర సమస్యలున్నాయి. కార్యక్రమంలో ఆర్ఐ ప్రవీణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

పాకాలలో: మండలంలోని కె.వడ్డేపల్లెలో జరిగిన గ్రామసభలో తహసీల్దార్ బాబు రాజేంద్రప్రసాద్‌కు భూముల సమస్యలు, పట్టాదార్ పాస్‌పుస్తకాల మంజూరుపై అర్జీలందాయి. దీంతో ఆయన పలువురికి వన్‌బీలను అక్కడికక్కడే అందజేశారు. శుక్రవారం నిర్వహించే కార్యక్రమంలో రైతులు తమ సమస్యలను పరిష్కరించుకోవాలని తహసీల్దార్ కోరారు. కార్యక్రమంలో డీటీ సుందరరాజులు, ఆర్ఐలు రిషివర్మ, ఉషారాణి, సర్వేయర్ హేమాద్రి, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

పాలసముద్రంలో: రైతుల సమస్యలను పరిష్కరించడానికే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ సువర్ణమ్మ పేర్కొన్నారు. మండలంలోని ఎస్‌ఆర్‌ఆర్‌కండిగలో జరిగిన గ్రామసభలో ఆమె మాట్లాడుతూ భూముల సమస్యలను రైతులు తమ దృష్టికి తెస్తే అక్కడికక్కడే పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ గంగయ్య, ఆర్ఐ ప్రభు, వీఆర్వో శీనుపాల్గొన్నారు.

తవణంపల్లెలో: భూ సమస్యలను పరిష్కరించడానికే గ్రామసభలను నిర్వహిస్తున్నట్లు డీటీ గోవిందX తెలిపారు. మండలంలోని ఉత్తరబ్రాహ్మణపల్లెలో జరిగిన సభలో ఈ-పాసు పుస్తకాల మంజూరు, సర్వే నెంబర్ల నమోదు తదితర వాటిపై అధికారులకు అర్జీలందాయి.

బందోబస్తు నడుమ హంద్రీ-నీవా పనులు



అధికారులతో వాగ్వాదానికి దిగిన రైతులు

తవణంపల్లె: అరగొండ వద్ద పోలీసు బందోబస్తు నడుమ హంద్రీనీవా కాలువ పనులు చేపట్టినట్లు తహసీల్దార్ వరలక్ష్మి పేర్కొన్నారు. మండల పరిధిలోని పలు గ్రామాల్లో హంద్రీనీవా కాలువ పనులు జరుగుతున్నాయి. భూముల సేకరణకు సంబంధించి ఇప్పటికే రైతులకు పరిహారం కూడా అందజేశారు. కాగా, పైమాఘం రెవిన్యూ పరిధిలోని అరగొండ గ్రామ స.నెం.412, 413, 415లో షణ్ముగ మందడి తదితరుల 3.77 ఎకరాల భూమిని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఇటీవల కాలువ పనులు చేసేందుకు రైతులు అడ్డుకుని, అదనపు పరిహారం అందించాలని కోర్టును ఆశ్రయించారు. విచారణ తర్వాత కోర్టు ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పునిచ్చింది. దీంతో రెవిన్యూ అధికారులు 3.77 ఎకరాలకు సంబంధించి రూ.19 లక్షల పరిహారాన్ని కోర్టులో డిపాజిట్ చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం రెవిన్యూ సిబ్బంది, సీఐ ఆదినారాయణ ఆధ్వర్యంలో అరగొండ వెళ్లారు. అక్కడ పోలీసు బందోబస్తు నడుమ హంద్రీనీవా కాలువ పనులు చేపట్టారు.

ఘనంగా యూటీఎఫ్ ఆవిర్భావ దినం



యాదమరి: మండలకేంద్రంలో గురువారం యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆ సంఘ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ జిల్లా కార్యదర్శి కనకాచారి మాట్లాడుతూ యూటీఎఫ్ నేతలు రామిరెడ్డి, వెంకటస్వామి, చెన్నుపాటి అడుగుజాడల్లో ఉపాధ్యాయులు నడవాలని కోరారు. కార్యక్రమంలో యూటీఎఫ్ మండల గౌరవాధ్యక్షుడు ధనంజయరాజు, అధ్యక్షుడు శివప్రసాద్, నాయకులు కృష్ణయ్య, శేఖర్, వాణి, విజయప్రభ, తులసీప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

14న కాణిపాకంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు

ఐరాల(కాణిపాకం): కాణిపాకంలో ఈనెల 14న శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఈవో పూర్ణచంద్రరావు తెలిపారు. హిందూ ధర్మపరిరక్షణ ట్రస్టు, దేవాదాయశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తామని వివరించారు. ఈ సందర్భంగా ఆలయ గోశాలలో గోపూజ జరుగుతుందనీ, ఆలయ ఉభయదారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

అర్ధగిరి హుండీ ఆదాయం రూ.8.7 లక్షలు

తవణంపల్లె: ప్రముఖ పుణ్యక్షేత్రం అర్ధగిరి వీరాంజనేయ ఆలయ హుండీ లెక్కింపు గురువారం ఈవో రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. మొత్తం 65 రోజులకుగాను భక్తుల నుంచి రూ.8.7 నగదు లభించింది. దీంతోపాటు 6 యూఎస్ డాలర్లు, 16 సింగపూర్ డాలర్లు, వంద ఒమనX రియాల్స్ వచ్చినట్లు ఈవో తెలిపారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, అరగొండ సప్తగిరి గ్రామీణబ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

సినిమా గైడ్

చిత్తూరు

రాఘవ	లై
దేవి	వండర్ ఉమెX
గురునాథ	ఫిదా
ఎంఎస్‌ఆర్	జయ జానకి నాయక
విజయలక్ష్మి	నేనేరాజు నేనే మంత్రి
చాణక్య	నక్షత్రం
వెంకటేశ్వర	మీసై మురుక్కు(త)
ఆనంద్	దండుపాళ్యం-2

ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థుల ర్యాలీ

పాకాల: స్థానిక ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో స్వచX్ఛ పక్వాడా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలనీ, వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని సూచించారు. అనంతరం కళాశాల పరిసరాల్లో ముళ్లకంపలను తొలగించి, వాటర్ ట్యాంకును శుభ్రం చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ చంద్రమ్మ, ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ యశ్వంత్, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి ఎం.వెంకటయ్రయ్య, అధ్యాపకులు సుధాకర్, వంశీ, కిశోర్, బాలు, ప్రసాద్, మధుసూదన్‌రాజు తదితరులు పాల్గొన్నారు.



ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు, అధ్యాపకుల ర్యాలీ

కాణిపాకంలో ఆక్రమణల తొలగింపు



ఐరాల(కాణిపాకం): కాణిపాకం ఆలయ ప్రాంతంలో పలు ఆక్రమణలను గురువారం అధికారులు తొలగించారు. ఇటీవల పలు దుకాణాలకు ఆలయాధికారులు వేలం నిర్వహించారు. దీంతో దుకాణాలను దక్కించుకున్న పాటదారులు తమకు కేటాయించిన స్థలాలు ఆక్రమణలకు గురైనట్లు గుర్తించి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు గురువారం అధికారులు ఆక్రమిత దుకాణాలను తొలగించారు.

బాలకార్మికులతో పనులు చేయించొద్దు



కార్మికులతో మాట్లాడుతున్న నాగశైలజ

చిత్తూరు లీగల్: నగర ఎస్టేట్ సమీపంలోని శ్రీవెంకటేశ్వర ఇటుకల తయారీ కేంద్రాన్ని డీఎల్ఎస్ఏ కార్యదర్శి నాగశైలజ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె బట్టీ యజమాని, కూలీలతో వసతులు తదితర అంశాలపై ఆరా తీశారు. ఇటుకలు నాణ్యతగా తయారు చేయాలని సూచించారు. బాలకార్మికులతో పనులు చేయించడం నేరమని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో డీఎల్ఎస్ఏ సిబ్బంది పాల్గొన్నారు.

అందరికీ ఆదర్శం.. అంబేడ్కర్ జీవితం

ఆహుతులను ఆకట్టుకున్న సంఘం శరణం గచ్ఛామి నాటకం

చిత్తూరు రూరల్: రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ జీవిత చరిత్ర అందరికీ ఆదర్శనీయమని ఎంపీ ఎన్.శివప్రసాద్ పేర్కొన్నారు. గురువారం నగర అంబేడ్కర్ భవన్‌లో రాష్ట్ర అంబేడ్కర్ యువజన సంఘం, హైదరాబాద్ అభ్యుదయ ఆర్ట్ అకాడమీ ఆధ్వర్యంలో సంఘం శరణం గచ్ఛామి నాటక ప్రదర్శన జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీ మాట్లాడుతూ అంబేడ్కర్ పుణ్యమాని దళితులందరూ ఉన్నతస్థానాల్లో ఉన్నట్లు గుర్తుచేశారు. అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా యువత నడవాలని సూచించారు. సాంఘిక సంక్షేమశాఖ జేడీ టీ.విజయ్‌కుమార్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాతను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో దళితసంఘ నాయకులు రాజ్‌కుమార్, ధనశేఖర్, చార్లస్, పరమశివం తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న రాజ్యాంగ నిర్మాత జీవిత చరిత్ర.....

అంబేడ్కర్ జీవిత చరిత్రను 'సంఘం శరణం గచ్ఛామి' పేరిట జరిగిన నాటక ప్రదర్శన ఆహుతులను ఆకట్టుకుంది. రాజ్యాంగ నిర్మాత చదువుకున్న రోజుల్లో ఉన్న పరిస్థితుల నుంచి రాజ్యాంగ రచన దాకా జరిగిన పలు ఘట్టాలను కళాకారులు అద్భుతంగా ప్రదర్శించారు. కులవివక్ష, అంటరానితనం, దళితుల దుర్భర పరిస్థితులు, అగ్రకులస్తుల ఆజమాయిషీ తదితర అంశాలతో కూడిన దృశ్యాలు అబ్బురమనిపించాయి. చెరువు నీటిని దళితులతో తాగించేయత్నంలో అగ్రకులస్థుల ఆగ్రహానికి అంబేడ్కర్ గురైన ఘటన కళ్లచెమర్చేలా చేసింది.



నాటక ప్రదర్శనలో ఓ దృశ్యం

ప్రభుత్వ బడుల పరిరక్షణే ధ్యేయం: యూటీఎఫ్

చిత్తూరు సిటీ: ప్రభుత్వ బడుల పరిరక్షణే ధ్యేయంగా అందరూ పనిచేయాలని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు సోమశేఖర్ నాయుడు కోరారు. యూటీఎఫ్ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గురువారం నగరంలోని ఆ సంఘ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జెండాను ఎగురవేసిన ఆయన మాట్లాడుతూ.. మూతబడనున్న ప్రభుత్వ బడులను రక్షించుకోవడానికి ప్రజలు, ప్రజాప్రతినిధులు, మేధావులు చేయూతనివ్వాలని కోరారు. ఉపాధ్యాయుల సంక్షేమానికి కృషి చేయడంలో రాష్ట్రంలోనే అగ్రగామిగా యూటీఎఫ్ పనిచేస్తోందన్నారు. కార్యక్రమంలో సంఘ నాయకులు శేఖర్, కృష్ణమూర్తిరెడ్డి, నాగరాజు, ఆంజనేయులు, వెంకటరమణ, కుప్పుస్వామి నాయుడు, రెడ్డెప్ప, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం ఇచ్చిన హామీలను నెరవేర్చాలి: ఈదల

చిత్తూరు సిటీ: సీఎం చంద్రబాబు ఎన్నికల సమయంలో రైతులు, మహిళలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని శాంతియుత ఉద్యమ నేత ఈదల వెంకటాచలం నాయుడు డిమాండ్ చేశారు. రైతు సమస్యల పరిష్కారం కోరుతూ నగర గాంధీ విగ్రహం వద్ద ఆయన చేపట్టిన దీక్షలు గురువారంతో రెండోరోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఈదల మాట్లాడుతూ పాడిరైతులకు ఆసరాగా ఉన్న చిత్తూరు విజయా డెయిరీ ప్రారంభం వెనుక ఎన్వీ వీరరాఘవులు నాయుడు, రాజగోపాల నాయుడు, పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి, నల్లారి అమరనాథరెడ్డి తదితరుల కృషి ఉందని పేర్కొన్నారు. ఆదాయపరంగా దేశంలోనే రెండోస్థానంలో నిలిచిన విజయా డెయిరీ ఎందుకు నష్టాల పాలయిందో జిల్లా ప్రజలే తేల్చాలని చెప్పారు.

ఉద్యోగ భద్రత కల్పించండయ్యా!

కాంట్రాక్టు కార్మికుల ధర్నా

చిత్తూరు టౌన్: తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ గురువారం పాత కలెక్టరేట్‌లోని లేబర్ అసిస్టెంట్ కమిషనర్ కార్యాలయం వద్ద స్థానిక ప్రభుత్వాస్పత్రి కాంట్రాక్టు కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా నేత నాగరాజన్ మాట్లాడుతూ నగర ప్రభుత్వాస్పత్రిలో గత 12ఏళ్లుగా 70 మంది కాంట్రాక్టు కార్మికులుగా పనిచేస్తున్నారని చెప్పారు. ఐదునెలలుగా వేతనాలు అందక పోవడంతో అప్పుల పాలవుతున్నారని వాపోయారు. సమస్యను పరిష్కరించాల్సిన ఉన్నతాధికారులు లేనిపోని కుంటిసాకులు చెబుతున్నారన్నారు. ఇలాగైతే పేద కార్మికులు ఎలా కుటుంబాలను పోషిస్తారని ప్రశ్నించారు. అనంతరం పారిశుధ్య కార్మికులకు ఆరోగ్య భద్రత కల్పించి, పెండింగ్‌లో ఉన్న వేతనాలను మంజూరు చేయాలని కోరుతూ అసిస్టెంట్ కమిషనర్ రవికి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ, సీపీఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కార్మికశాఖ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న కాంట్రాక్టు కార్మికులు

వైభవంగా పడవేటమ్మ ఆలయ కుంభాభిషేకం



కలశాలతో ఊరేగింపుగా వచ్చిన బ్రాహ్మణ కులస్థులు

చిత్తూరు కల్చరల్: నగర మురకంబట్టులో వెలసిన అగ్రహారం పడవేటమ్మ ఆలయ కుంభాభిషేకం గురువారం నేత్రపర్వంగా నిర్వహించారు. కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారమైన పడవేటమ్మకు తమిళ ఆడిమాసంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీ. ఈ సందర్భంగా ఉదయం బ్రాహ్మణ కులస్థులు శాస్త్రోక్తంగా అమ్మవారికి అభిషేకం తదితర పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు శంకర్, గణేష్ అయ్యర్, శ్రీకాంత్, సంపూర్ణమ్మ, మురళి, భూపతి, భాస్కర్, నాదముని పాల్గొన్నారు.

పైపులైను పనులను వేగవంతం చేయాలి

ఎన్టీఆర్ జలాశయాన్ని పరిశీలించిన కమిషనర్



జలాశయాన్ని పరిశీలిస్తున్న కమిషనర్

చిత్తూరు రూరల్: నగర ప్రజల దాహార్తి తీరుస్తున్న ఎన్టీఆర్ జలాశయాన్ని గురువారం కమిషనర్ బాలసుబ్రహ్మణ్యం పరిశీలించారు. ఇటీవల జలాశయంలో నీటి మట్టం డెడ్‌స్టోరేజ్‌కు చేరుకుంది. కాగా, రెండు మూడురోజులుగా సమీప మండలాల్లో వర్షాలు పడడంతో జలాశయంలో నీటి చేరికను కమిషనర్ పరిశీలించారు. ప్రజలకు నీటి కష్టం రాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. రెండు బోర్లను డ్రిల్ చేసేందుకు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. పూనేపల్లె బావుల నుంచి ఫిల్టర్‌హౌస్ వరకు చేపట్టిన పైపులైన్ల పనులను వేగవంతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈ సుబ్బరాయుడు, ఏఈ రమణ తదితరులు పాల్గొన్నారు.

రేపు వీఆర్వోల చలో ఒంగోలు

చిత్తూరు రూరల్: గ్రామసేవకులుగా పనిచేస్తూ పదోన్నతి పొందిన వీఆర్వోలకు సీపీఎస్ నుంచి మినహాయించాలని విలేజ్ రెవిన్యూ అధికారుల సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ.బాలాజీరెడ్డి, ఎం.రామచంద్ర, సబ్‌కమిటీ కో-కన్వీనర్లు ఇ.అశోక్‌రెడ్డి, జి.గురుస్వామి, ఇ.సుబ్బరామిరెడ్డి గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. వీఆర్వోలకు పాత పెన్షన్ విధానం అమలు లక్ష్యంగా శనివారం ఒంగోలులోని అంబేడ్కర్ భవన్‌లో ప్రత్యేక సదస్సు నిర్వహిస్తున్నట్లు వారు వివరించారు.

జామీనుదారుకి నెల జైలుశిక్ష

చిత్తూరు లీగల్: ఫైనాన్స్ కంపెనీలో అప్పు తీసుకుని ఓ వ్యక్తి సొమ్ము చెల్లించలేదు. దీంతో జామీనుదారుకి జిల్లా జడ్జి కనకదుర్గారావు నెలరోజుల జైలు శిక్ష విధించారు. పూతలపట్టు మండలం మద్దలయ్యగారిపల్లెకు చెందిన మోహన్ నాయుడు తన స్నేహితుడు ప్రతాప్‌కు చిత్తూరు శ్రీరామా ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ సంస్థలో రుణం మంజూరు చేయించారు. అయితే సకాలంలో ప్రతాప్ రుణాన్ని తీర్చక పోవడంతో జామీనుదారు మోహన్‌నాయుడికి కోర్టు వారెంట్ జారీ చేసింది. ఈ మేరకు గురువారం అలిపిరి పోలీసులు ఆయన్ను గురువారం జిల్లా కోర్టులో హాజరు పరిచారు. దీంతో జడ్జి కేసు పూర్వాపరాలను పరిశీలించి మోహన్ నాయుడికి నెలరోజుల జైలు శిక్ష విధించారు.

పార్లమెంటు సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి: ఎమ్మార్పీఎస్



నిరసన తెలుపుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

చిత్తూరు రూరల్: వర్షాకాల పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి గోపి డిమాండ్ చేశారు. సంఘ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షెడ్యూల్డ్ కులాల రిజర్వేషన్లు ఉమ్మడిగా ఉన్నందున ఎస్సీలలో ఉండే ఒకటి, రెండు కులాలు మాత్రమే రిజర్వేషన్లను తన్నుకుపోతున్నాయని వాపోయారు. వర్గీకరణ జరిగితే ఎస్సీల్లోని 59 ఉపకులాలకు సమన్యాయం జరిగే అవకాశం ఉందన్నారు. సమస్య పరిష్కారానికి ఏళ్లుగా మాదిగలు ఆందోళన చేస్తున్నా కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని విమర్శించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఎం.సుధాకర్‌బాబు, కె.రామాంజులు, రామస్వామి, హరి, రవి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

దళితుల గుడిసెలను తొలగించిన టీడీపీ నేతపై చర్యలు తీసుకోండి: డీహెచ్‌పీఎస్

చిత్తూరు టౌన్: వి.కోట మండలం పత్రపల్లెలో దళితుల గుడిసెలను తొలగించిన టీడీపీ నేతపై అధికారులు చర్యలు తీసుకోవాలని దళిత హక్కుల పోరాట సమితి(డీహెచ్‌పీఎస్) జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాటూరి వెంకటరత్నం, ఎస్.నాగరాజన్ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. 1973లో దళితులకు ప్రభుత్వం ఎస్సీ సొసైటీ ద్వారా భూములు మంజూరు చేసిందన్నారు. వీటిలో అధికార పార్టీకి చెందిన ఓ నేత కళాశాల నిర్మించారని తెలిపారు. ఇందుకు ప్రత్యామ్నాయంగా స్థలం ఇస్తానని నమ్మించి ఆయన మోసం చేశారన్నారు. దీంతో ఆ భూముల్లో దళితులు వేసుకున్న గుడిసెలను ఆయన తొలగించడం దారుణమన్నారు. అధికారపార్టీ నేత, రెవిన్యూ సిబ్బందిపై అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

కడకు చేరాల్సింది రుద్రభూమికే!

● శ్మశానాలను అభివృద్ధి చేయాలన్న స్పీకర్



శ్రీవారి ఆలయం వెలుపల టీటీడీ అధికారులతో స్పీకర్ కోడెల శివప్రసాద్

ఆంధ్రజ్యోతి, తిరుమల: ప్రతి మనిషి చివరికి రుద్రభూమికి చేరాల్సిందేనని, అందువలన శ్మశానాలను అభివృద్ధి చేసుకోవాలని సభాపతి కోడెల శివప్రసాద్ ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం ఉదయం ఆయన ప్రారంభ సమయంలో వేంకటేశ్వరుని దర్శించుకున్నారు. అనంతరం ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ తిరుపతిలో ఏర్పాటు చేసిన గోవిందధామం శ్మశానవాటికను బుధవారం సందర్శించానన్నారు. శ్మశానాన్ని అంతగా అభివృద్ధి చేయడం అసాధారణ విషయమని చెప్పారు. తరాలుగా దెయ్యాలు భూతాలు ఉంటాయనే భయంతో శ్మశానాలను ఎవ్వరూ పట్టించుకోవడం లేదని, కాని అది రుద్రభూమి అని, అందరం అక్కడికి చేరాల్సిన వాళ్లమేనని చెప్పారు. శ్మశానవాటికను పునరుద్ధరించ డం ఒక పవిత్రమైన కార్యం మాత్రమే కా దని, పర్యావరణానికి, పరిశుభ్రతకు సంకేతంగా భావించాలని కోరారు. ప్రతి ఒ క్కరూ పరిశుభ్రతను గూర్చి కూడా ఆలోచించాలన్నారు. చెట్ల పెంచడంలో శ్రద్ధ చూపించాలన్నారు. ఈ భావన ప్రజల్లో ఇనుమడిస్తే రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. పరిశుభ్రత విషయంలో తిరుమలకు ప్రపంచంలోనే గుర్తింపు లభించిందని గుర్తు చేశారు.

ఇక అధికారుల పల్లెయాత్ర

● గ్రామబాట పట్టాలని ప్రభుత్వ ఆదేశాలు
● వారంలో మూడురోజుల పర్యటన, ఒకరాత్రి బస
● 'పీపుల్స్ ఫస్ట్' పేరిట ప్రత్యేక కార్యక్రమం

చిత్తూరు కలెక్టరేట్: ప్రజలే దేవుళ్లు.... గ్రామీణ పేదల సంక్షేమానికే ప్రాధాన్యత లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా అధికార యంత్రాంగం గ్రామాల బాట పట్టాలంటూ 'పీపుల్స్ ఫస్ట్' పేరిట ఓ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. దీంతో పేదల కోసం అమలవుతున్న పథకాల లబ్ధి అర్హులకు సక్రమంగా అందుతున్నాయో లేదో అధికారులు స్వయంగా పరిశీలించవచ్చు. స్థానిక సమస్యల పరిష్కారం వేగవంతం అవుతుందన్నది ప్రభుత్వ ఆశయం.

గ్రామీణ ప్రజల సంక్షేమాన్ని కాంక్షిస్తూ ప్రభుత్వం పలురకాల పథకాలను అమలు చేస్తోంది. ఇందులో అధికశాతం లబ్ధిదారుల ఎంపిక జన్మభూమి కమిటీల ద్వారానే జరుగుతోంది. ఈ మేరకు అర్హులకు నష్టం జరుగుతోందన్న ఆరోపణలూ లేకపోలేదు. దీంతో గ్రామీణస్థాయిలో సంక్షేమ పథకాల లబ్ధి అర్హులందరికీ అందేలా సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. ఇందుకు అనుగుణంగా గ్రామాల బాట పట్టేందుకు జిల్లా, మండలస్థాయి అధికారులు సమాయత్తమయ్యారు. గతంలో ప్రజల వద్దకు పాలన కార్యక్రమం అమలు చేసినా సమస్యల పరిష్కారం సభలు, సమావేశాలకే పరిమితమైంది. దీంతో గ్రామీణులకు సమున్నత సేవల లక్ష్యంగా ప్రభుత్వం రాష్ట్రస్థాయి అధికారుల నుంచి మండలస్థాయి అధికారుల వరకు ప్రతివారం గ్రామాలకు వెళ్లాలని ఆదేశించింది. పల్లెనిద్ర చేసి స్థానిక ప్రజలతో మమేకమై వారి కష్టసుఖాలను తెలుసుకుని ప్రతినెలా నివేదిక ఇవ్వాలని ఉత్తర్వులు జారీ చేసింది. అధికారుల వద్దకు ప్రజలు వెళ్లడం కన్నా ప్రజల వద్దకే అధికారులు వెళ్లడంలోనే సార్థకత ఉంటుందని భావిస్తోంది.

కలెక్టర్ సహా అధికారులు పల్లె నిద్ర

ప్రభుత్వ ఆదేశాల మేరకు కలెక్టర్‌తో పాటు జిల్లాస్థాయి ఉన్నతాధికారులు వారంలో మూడురోజుల పాటు తప్పనిసరిగా గ్రామాల్లో పర్యటించాలి. వారంలో ఏదో ఒకరోజు గ్రామాల్లో పల్లెనిద్ర చేసి, స్థానిక ప్రజలతో మమేకం కావాలి. తమ వృత్తిలో భాగంగా డివిజన్, మండలస్థాయి అధికారులు కూడా గ్రామాల బాట పట్టాలి. నెలలో 15 నుంచి 20 రోజుల పాటు గ్రామాల సందర్శనకు ప్రణాళికలు రూపొందించుకోవాలి. దీనికి సంబంధించి ప్రతినెలాఖరున నెలవారీ నివేదికలు ప్రభుత్వానికి పంపాలి. జిల్లాలో జరిగే ఈ కార్యక్రమాన్ని కలెక్టర్ పర్యవేక్షిస్తారు.

రాష్ట్రస్థాయి అధికారులు కూడా..

మండల, డివిజన్, జిల్లా, రాష్ట్రస్థాయి అధికారులు పంపే నివేదికలను పొందుపరిచేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా ఒక వెబ్‌సైట్ రూపొందించనుంది. కాగా, ఛీఫ్ సెక్రటరీ, డీజీపీ స్థాయి అధికారులు కూడా పల్లెనిద్ర చేయనున్నారు. నెలలో రెండురోజుల పాటు గ్రామీణ ప్రజలతో మమేకం అవుతారు. కలెక్టర్ సహా జిల్లాస్థాయి అధికారులు గ్రామాల్లో పర్యటిస్తున్నందున స్థానికంగానే గ్రీవెన్స్‌డే జరగనుంది. తరచూ ఉన్నతాధికారులు గ్రామాల్లో పర్యటిస్తే మండలాధికారుల పనితీరు కూడా మెరుగుపడే అవకాశం ఉంది. ప్రజల నుంచి ఫిర్యాదులు రాకుండా అప్రమత్తంగా వ్యవహరించడంపై దృష్టి సారిస్తారు.

చుక్కల భూమి యజమానులకు శుభవార్త

● జిల్లాలో 1.69 లక్షల ఎకరాల గుర్తింపు
● మదనపల్లెలో అత్యధికం, చిత్తూరు, తిరుపతిలలో అత్యల్పం
● అనుభవదారుల పేరిటే పట్టాలు పంపిణీ
● ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

చిత్తూరు కలెక్టరేట్: దశాబ్దాల తరబడి రైతులను పీడిస్తున్న చుక్కల(డాట్) భూముల సమస్య పరిష్కారానికి ఎట్టకేలకు ప్రభుత్వం చొరవ చూపింది. గ్రామాల్లో వాస్తవ అనుభవదారులు ఎవరో తెలియక వివాదాల కారణంగా అధికశాతం రెవిన్యూ రికార్డుల్లో చుక్కల భూములుగా నమోదయ్యాయి. వీటికి మోక్షం కల్పిస్తూ అనుభవదారులకే పట్టాలను జారీ చేయాలంటూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

రాష్ట్రంలోనే అధికంగా జిల్లాలో 1,69,046 ఎకరాల చుక్కల భూములున్నట్లు ప్రాథమికంగా రెవిన్యూ యంత్రాంగం గుర్తించింది. దాదాపు 41,838 సర్వే నెంబర్ల పరిధిలో ఇవి ఉన్నట్లు నిర్ధారించారు. డివిజన్ల వారీగా.... మదనపల్లెలోని 303 గ్రామాల్లో, చిత్తూరులో 36, తిరుపతిలో 24 గ్రామాల్లో డాట్ భూములున్నాయి. వీటి సమస్య పరిష్కారానికి ప్రభుత్వం ఏపీ డాటెడ్‌ల్యాండ్(అప్‌డేషన్ ఇన్ రీ-సెటిల్‌మెంట్ రిజిస్టర్) యాక్ట్-2017(యాక్ట్ నెం.10/2017)ను అమలులోకి తెచ్చింది. ఈ చట్టాన్ని జూన్ 14వతేదీ నుంచి అమల్లోకి తెస్తూ రెవిన్యూశాఖ ముఖ్య కార్యదర్శి కరికాల వలవన్ జీవో నెం.2010ని జారీ చేశారు. ఈ మేరకు గత 12 ఏళ్లుగా సాగుచేస్తున్న లేదా అనుభవంలో ఉన్న వారి పేరిట రైత్వారీ పట్టాలు జారీ చేయాలని చట్టంలో పొందుపరిచారు. ఈ పట్టా కోసం దరఖాస్తు చేసుకొనే రైతులు సంబంధిత భూమి తమ ఆధీనంలో ఉన్నట్లు రెవిన్యూ అధికారులకు ధ్రువీకరణపత్రాలను సమర్పించాల్సి ఉంటుంది. కలెక్టర్ అధ్యక్షతన జేసీ, సబ్‌కలెక్టర్లు, ఆర్డీవోలు, తహసీల్దార్లతో కూడిన కమిటీ వీటిని పరిశీలించి అర్హులకు పట్టాలు మంజూరు చేయనుంది. అనంతరం ఆయా పట్టాలకు సంబంధించి రీసెటిల్‌మెంట్ రిజిస్టర్‌లో సవరణ చేయాల్సి ఉంది. చుక్కల భూములపై టైటిల్ ఎవరిదన్న విషయమై వివాదాల కారణంగా దశాబ్దాల తరబడి ప్రభుత్వం ఈ భూముల రిజిస్ట్రేషన్లు నిలిపి వేసింది. రిజిస్ట్రేషన్ యాక్ట్ సెక్షన్ 22-ఎ(1) మేరకు నిషేధిత భూముల జాబితాలో వీటిని చేర్చారు. ప్రస్తుత చట్టంతో పట్టాలు పొందిన చుక్కల భూముల సర్వే నెంబర్లను నిషేధిత జాబితా నుంచి తొలగించాల్సి ఉంటుంది. ఇందుకు అనుగుణంగా పట్టాల మంజూరుకు అనుభవదారుల నుంచి దరఖాస్తుల స్వీకరణకు సంబంధించిన కసరత్తును రెవిన్యూ యంత్రాంగం చేపట్టింది.

ఆర్ఎస్ఆర్ ప్రామాణికం కాదు...

డాట్ ల్యాండ్స్‌కు సంబంధించి ఉమ్మడి రాష్ట్రంలోని పలు జిల్లాల రైతుల నుంచి వచ్చిన దావాలను జస్టిస్ నాగార్జునరెడ్డి కమిటీ పరిశీలించి 2014, మే 19వతేది 127 పేజీల తీర్పును వెల్లడించారు. రెవిన్యూ రికార్డుల్లో పట్టాదారు వివరాలు పొందుపరిచే కాలమ్‌ను ఖాళీగా వదిలేసినంత మాత్రాన లేదా అందులో చుక్కలు పట్టినందున అది ప్రభుత్వ భూమి కాదని ఆయన పేర్కొన్నారు. ఆర్‌ఎస్ఆర్ తయారు చేసే సిబ్బందికి ఆ భూమి ఎవరిదన్న సమాచారం అందుబాటులో లేకపోవడం, రీసర్వే సమయంలో అనుభవదారులు గ్రామాల్లో లేకపోవడం జరిగిందని చెప్పారు. ఈ కారణాలతో అసంపూర్తిగా వదిలేసిన ఆర్‌ఎస్ఆర్‌ను ఆధారం చేసుకుని ఆ భూమి ఫలానా రైతుది కాదని చెప్పడం సరికాదని స్పష్టం చేశారు. ఆర్ఎస్ఆర్ యాజమాన్య హక్కుల కోసం నిర్దేశించిన డాక్యుమెంట్ కాదన్నారు. ఈ వివరాలను పరిగణనలోకి తీసుకొని భూమి యాజమాన్య హక్కును నిర్ధారించేందుకు వీలులేదన్నారు. ఒక రైతు ఆధీనంలో 12 ఏళ్ల భూమి ఉంటే బోర్డు స్టాండింగ్ ఆర్డర్స్-31, పేరా-7 మేరకు ఆ రైతుకు యాజమాన్య హక్కు ఏర్పడినట్లే అన్నారు. ఈ తీర్పుపై తర్జనభర్జనలు జరిపిన ప్రభుత్వం గత అసెంబ్లీ సమావేశాల్లో కొత్త చట్టాన్ని రూపొందించింది. నూతన చట్టం అమల్లోకి రావడంపై జిల్లాలో చుక్కల భూములు కలిగిన రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

భూసేకరణ పునరావాస కార్యాలయం ప్రారంభం



భూసేకరణ పునరావాస కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ ప్రద్యుమ్న, ప్రిసైడింగ్ అధికారి కె.శివప్రసాద్



నూతన కార్యాలయంలో ప్రిసైడింగ్ అధికారి, ఐఏఎస్ అధికారులు

తిరుపతి (జీవకోన): తిరుపతిలో గురువారం భూసేకరణ పునరావాసం, పునఃపరిష్కరణ (ల్యాండ్ అండ్ అక్విజేషన్ అథారిటీ) కార్యాలయం ప్రారంభమైంది. స్థానిక ఎల్ఐసీ రోడ్డులో ఏర్పాటు చేసిన ఈ కార్యాలయాన్ని ప్రిసైడింగ్ అధికారి, రిటైర్డ్ జడ్జి కె.శివప్రసాద్, కలెక్టర్ ప్రద్యుమ్న ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిసైడింగ్ అధికారి మాట్లాడుతూ భూసేకరణ, పునరావాసానికి సంబంధించిన కేసులను ఈ కోర్టు ద్వారా పరిష్కరించుకోవచ్చునని అన్నారు. కలెక్టర్ ప్రద్యుమ్న మాట్లాడుతూ జూలై 10వ తేదిన తుడా కాంప్లెక్స్‌లో ఈ కార్యాలయాన్ని తాత్కాలికంగా ఏర్పాటు చేశామని, ప్రస్తుతం అన్ని హంగులతో నూతన భవనాన్ని ప్రారంభించామన్నారు. విశాఖ, విజయవాడ, తిరుపతిలలో ఈ కార్యాలయాలను ఏర్పాటు చేసి భూ సేకరణ అథారిటీ చైర్మన్లుగా ప్రభుత్వం రిటైర్డ్ జడ్జిలను నియమించిందన్నారు.

రాయలసీమ ప్రాంతానికి చెందిన సంబంధించిన కేసులను తిరుపతిలో పరిష్కరిస్తారని అన్నారు. హంద్రీ- నీవా కాలువ విస్తరణకు సంబంధించిన భూ సేకరణ పరిహార చెల్లింపులో పే అండ్ అకౌంట్స్ శాఖలో జాప్యం జరిగిందని, రైతులకు ఈకోర్టు ద్వారా నష్టపరిహారం ఇస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జేసీ గిరీషా, సబ్ కలెక్టర్ నిషాంత్‌కుమార్, ట్రైనీ కలెక్టర్ కీర్తి, డిప్యూటీ కలెక్టర్ సుబ్రహ్మణ్యం, అర్బన్ తహసీల్దార్ చంద్రమోహన్ పాల్గొన్నారు.

లై సినిమా కథ కొత్తగా ఉంటుంది


- సినీ హీరో నితిన్



ఆంధ్రజ్యోతి, తిరుమల: లై సినిమా కథ కొత్తగా ఉంటుందని ఆ సినిమా హీరో నితిన్ తెలిపారు. గు రువారం ఉదయం తిరుమలేశుడిని ఆ సినిమా హీరోయిన్‌తో కలిసి దర్శించుకున్నారు. అనంతరం ఆలయం ముందు ఆయన మీడియాతో మాట్లాడారు. లై సినిమా శుక్రవారం విడుదల కానుందన్నారు. తాను నటించిన ప్రతి సినిమా రిలీజ్‌ముందుగా శ్రీవారిని దర్శించుకోవడం ఆనవాయితీ అన్నారు.

2న ఖాకీ చిత్రం విడుదల

తమిళ సినీ హీరో కార్తి



ఆంధ్రజ్యోతి, తిరుమల: తాను నటించిన ఖాకీ చిత్రం సెప్టెంబరు రెండోతేదీన విడుదలవుతుందని ప్రముఖ తమిళ సినీ హీరో కార్తి వెల్లడించారు. గురువారం ఉదయం తిరుమలేశుడిని దర్శించుకున్న అనంతరం ఆలయం ముందు మీడియాతో మాట్లాడారు. రెండేళ్ల తర్వాత కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల వచ్చానన్నారు. ఖాకీ చిత్రంలో రకుల్‌ప్రీత్ సింగ్ హీరోయిన్‌గా నటిస్తున్నారన్నారు.

ఉద్యానసాగు లాభదాయకం

ఉద్యానవనశాఖ రాష్ట్ర కమిషనర్ చిరంజీవిచౌదరి

పీలేరు: ఉద్యానసాగు లాభదాయకమని ఉద్యానవనశాఖ రాష్ట్ర కమిషనర్ చిరంజీవిచౌదరి అన్నారు. గురువారం పీలేరు సీఎల్ఆర్‌సీ కార్యాలయంలో ఉద్యానవనశాఖ అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యానసాగుకు అనేక ప్రోత్సాహక పథకాలను ప్రవేశపెట్టిందని, ఇందులో భాగంగా డ్రిప్ ఇరిగేషన్, మైక్రో వ్యవసాయ పద్ధతులతో తక్కువ నీటితో ఎక్కువ సాగు అవకాశం ఉందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఉద్యానవనసాగులో ముందున్నదని, రాయలసీమ ప్రాంతంలో వర్షాభావం పరిస్థితులతో డ్రిప్ ఇరిగేషన్ రైతులకు ఎంతో మేలు చేస్తుందని అన్నారు. ప్రభుత్వం 2లక్షల 10వేల హెక్టార్లలో ఉద్యానసాగుకు రూ.10వేల కోట్లు కేటాయించిందని, ఇప్పటికీ రూ.300 కోట్లు ఖర్చు చేయడం జరిగిందన్నారు. 10ఎకరాల లోపు భూములు ఉండే రైతులకు 90శాతం సబ్సిడీతోనూ, 10ఎకరాల పైన ఉన్న రైతులకు 70శాతం రాయితీ, ఆపైబడిన రైతులకు 50శాతం సబ్సిడీతో వ్యవసాయ పనిముట్లను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అధికారులు, సిబ్బంది గ్రామాల్లో పర్యటించి ఉద్యానవనసాగుపై అవగాహన కల్పించాలని అన్నారు. అనంతరం మండలంలో ఉద్యానవనశాఖ ఆధ్వర్యంలో నిర్మించిన ఫారంపాండ్‌ను ఆయన పరిశీలించారు. పీలేరు డివిజన్‌లో ఉద్యానవనశాఖ అధికారులు, రైతులకు కల్పిస్తున్న అవగాహన కార్యక్రమాలు బాగున్నాయని సంతృప్తి చెందారు. కార్యక్రమంలో ఉద్యానవనశాఖ డీడీ సరస్వతి, ఏడీలు సుభాషిణి, సుహాని, పట్టుపరిశ్రమశాఖ అధికారి దేవకుమార్, ఉద్యానవనశాఖ అధికారిణి లక్ష్మీప్రసన్న, రైతులు పాల్గొన్నారు.



ఉద్యానవనశాఖ ఆధ్వర్యంలో నిర్మించిన ఫారంపాండ్‌ను పరిశీలిస్తున్న రాష్ట్ర కమిషనర్ చిరంజీవిచౌదరి

జిల్లావ్యాప్తంగా వర్షాలు

అత్యధికంగా చిత్తూరు మండలంలో 129 మి.మీ. వర్షం

చిత్తూరు కలెక్టరేట్: గడచిన 24 గంటల్లో నింద్ర, పాలసముద్రం మినహా మిగిలిన అన్ని మండలాల్లో తేలికపాటి నుంచి భారీవర్షాలు కురిసాయి. అత్యధికంగా చిత్తూరు మండలంలో 129 మి.మీ., పాకాల మండలంలో 105.4 మి.మీ., పుంగనూరు మండలంలో 101 మి.మీ. వర్షపాతం నమోదైంది. మండలాల వారీగా... పెద్దమండ్యంలో 68.6 మి.మీ., తంబళ్ళపల్లెలో 62.4, పీటీఎంలో 38.4, బి.కొత్తకోటలో 15.8, కురబలకోటలో 32.2, గుర్రంకొండలో 44.2, కలకడలో 16.2, కేవీపల్లెలో 12.8, ఎర్రావారిపాళెంలో 28.8, తిరుపతి అర్బన్‌లో 13.4, రేణిగుంటలో 9.6, ఏర్పేడులో 10.4, శ్రీకాళహస్తిలో 8.2, తొట్టంబేడులో 7.2, బి.ఎన్.కండ్రిగలో 54.8, వరదయ్యపాళెంలో 28, సత్యవేడులో 10.4, పిచ్చాటూరులో 6.6, కేవీబీపురంలో 22, నారాయణవనంలో 81.8, వడమాలపేటలో 71.4, తిరుపతి రూరల్‌లో 28.2, రామచంద్రాపురంలో 70.2, చంద్రగిరిలో 18.6, చిన్నగొట్టిగల్లులో 40.4, రొంపిచెర్లలో 21.4, పీలేరులో 30.6, కలికిరిలో 16.6, వాల్మీకిపురంలో 20.4, నిమ్మనపల్లెలో 37.4, మదనపల్లెలో 54, రామసముద్రంలో 7.6, పుంగనూరులో 15.2, చౌడేపల్లెలో 48.4, సోమలలో 54.2, సదుంలో 18.6, పులిచెర్లలో 33.2, పాకాలలో 105.4, వెదురుకుప్పంలో 28.4, నగరిలో 17.8, కార్వేటినగరంలో 62.4, శ్రీరంగరాజపురంలో 17.2, గంగాధరనెల్లూరులో 43.2, పెనుమూరులో 101, పూతలపట్టులో 83.4, ఐరాలలో 93.2, తవణంపల్లెలో 26.2, చిత్తూరులో 129, గుడిపాలలో 42.2, బంగారుపాళ్యంలో 10.2, పలమనేరులో 15.4, గంగవరంలో 21.8, పెద్దపంజాణిలో 24.4, బైరెడ్డిపల్లెలో 15.4, వి.కోటలో 25.4, రామకుప్పంలో 42.8, శాంతిపురంలో 45.6, గుడుపల్లెలో 36.6, కుప్పంలో 24.6 మి.మీ. వర్షపాతం నమోదైంది.

18న వరసిద్ధుడి ఆలయ స్వర్ణశిఖర ప్రతిష్ఠ

ఐరాల(కాణిపాకం): కాణిపాక వరసిద్ధి వినాయకస్వామి ఆలయ విమాన గోపురం, ప్రధాన గోపురం పై(రాజగోపురం, పశ్చిమ గోపురం, వీరాంజనేయస్వామి ఆలయ విమాన గోపురం) 14 స్వర్ణ కలశాల ప్రతిష్ఠ జరగనుంది. ఈ కార్యక్రమాన్ని ఈనెల 18న స్వర్ణశిఖర ప్రతిష్ఠ పేరిట నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో పూర్ణచంద్రరావు గురువారం తెలిపారు. ఆలయ గోపురాలపై స్వర్ణ కలశాలను ప్రతిష్ఠించడానికి రూ.25 లక్షల ఖర్చవుతోందన్నారు. నెల్లూరుకు చెందిన వీటీఆర్ కన్‌స్ట్రక్షన్ అధినేత వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, ప్రశాంతిరెడ్డి దంపతులు ఈ సొమ్మును విరాళంగా అందిస్తున్నట్లు వివరించారు. ఇందులో భాగంగా 15వతేది సాయంత్రం 5 గంటల నుంచి గణపతిపూజ, పుణ్యాహవచనం, అనుజ్ఞ, మహా సంకల్పం, దీక్షాధారణ, వాస్తుశాంతి, మృతఃసంగ్రహణం, అంకురార్పణ, మహా మంటపారాధన, కలశస్థాపన, అగ్నిప్రతిష్ఠ, ప్రథమకాల యాగశాల పూజ, కళాదపకర్షణ, మహానైవేద్యం, మంత్రపుష్పం, చతుర్వేద స్వస్తి నిర్వహించనున్నారు. 16వతేది ఉదయం 7 నుంచి 9 గంటల వరకు చతుర్వేద పారాయణం, 9 నుంచి 10 గంటల వరకు ద్వితీయ కాల యాగశాల పూజ, ప్రధాన హోమం, పూర్ణాహుతి నిర్వహిస్తారు. 10 నుంచి 10.30 గంటల వరకు మూలవర్లకు మహాకుంభాభిషేకం, 10.30 నుంచి 11.30 గంటల వరకు నూతన స్వర్ణశిఖర స్థాపన, 11.30 గంటల నుంచి మహానివేదన, మంగళహారతి, సాయంత్రం 6 గంటల నుంచి తృతీయకాల యాగశాలపూజ, ప్రధాన హోమం, విశేషద్రవ్యాహుతి, మహా మంగళహారతి జరగనుంది. 17వతేది ఉదయం 7.30 గంటలకు యాగశాల ఆరాధన, హోమం, మహా పూర్ణాహుతి, కుంభాభిషేకం, అభిషేకం, ఆరాధన తదితర పూజలు ఘనంగా నిర్వహించనున్నట్లు ఈవో వివరించారు. దీంతో ఈనెల 15 నుంచి 17వతేదీ వరకు ప్రధాన ఆలయంలో జరిగే అన్ని ఆర్జితసేవలను రద్దు చేస్తున్నట్లు ఆయన చెప్పారు.



హోమాల నిర్వహణ కోసం ఆలయ అలంకార మండపం వద్ద ఏర్పాట్లు

ఇండియన్ ఇన్నోవ్ సోర్స్‌లో ఉద్యోగాలకు పది మంది ఎంపిక

తిరుపతి (విశ్వవిద్యాలయాలు): ఇండియన్ ఇన్నోవ్ సోర్స్ సంస్థలో ఉద్యోగాలకు పది మంది ఎంపికయ్యారని రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు మేనేజర్ ఆర్.లోకనాథం తెలిపారు. ఎస్వీయూలో జాబ్‌మేళాను ఆ సంస్థ గురువారం నిర్వహించి ఉద్యోగాలకు ఎంపిక చేసిందని ఆయన తెలిపారు. కాగా నైపుణ్యాభివృద్ధి సంస్థ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 9 నుంచి ఫిన్ కేర్ ఫైనాన్స్ బ్యాంక్ జాబ్‌మేళా నిర్వహించనుందని ఆయన పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు ఫోన్ నెం.99668 43255ను సంప్రదించాలని సూచించారు.



థాయ్‌లాండ్‌లోని చియాంగ్ మాయ్ పట్టణానికి సమీపంలో ఉన్న అడవుల్లో ఓ ఏనుగుల సంరక్షణ కేంద్రం ఉంది. దాని పేరు 'మేసా ఎలిఫెంట్ క్యాంప్'. అక్కడ చూస్తే.. ఓ వైపు ఏనుగులు.. ఫుట్‌బాల్‌తో బిజీగా ఆడుకుంటుంటాయి. ఇంకో వైపు గొప్ప కళాకారులకి మల్లే.. కాన్వాస్‌పై అందంగా బొమ్మలేస్తుంటాయి. మరోవైపు సందర్శకులను అంబారీపై కూర్చొపెట్టుకుని అరణ్య సోయగాల్ని చూపిస్తుంటాయి. జలకాలాడుతూ ఆనందించేవి కొన్నయితే.. భారీ దుంగలు మోస్తూ శ్రమించేవి ఇంకొన్ని.

ఎలిఫెంటాస్టిక్ ఆర్ట్

థాయ్‌లాండ్‌కు, ఏనుగులకు మధ్య ఎన్నో ఏళ్ల అనుబంధం! అందుకే థాయ్‌లాండ్ వాసులకు ఏనుగులంటే అమితమైన ప్రేమ. థాయ్‌లాండ్‌లో ఏనుగుల సంఖ్య కూడా ఎక్కువే. వాటి సంరక్షణ కోసం చియాంగ్ మాయ్‌లో 'మేసా ఎలిఫెంట్ క్యాంప్' అనే ఓ సంరక్షణ కేంద్రం ఉంది. అందులో ఏనుగుల బాగోగులు చూడటంతో పాటు, వాటికి రకరకాల విద్యలు నేర్పిస్తారు. మేసా క్యాంప్‌లోని ఏనుగులు ఫుట్‌బాల్ ఆడతాయి, రన్నింగ్ రేసులో పాల్గొంటాయి. ముఖ్యంగా అందంగా బొమ్మలేస్తాయి. సందర్శకులను ప్రేమతో ఆశీర్వదిస్తాయి.



ఒకప్పటితో పోల్చితే థాయ్‌లాండ్‌లో ఏనుగులు సంఖ్య చాలా తగ్గిపోయింది. వాటి సంఖ్యను పెంచాలనే ఉద్దేశంతోనే 'మేసా ఎలిఫెంట్ క్యాంప్' ప్రారంభమైంది. అంతేకాదు వయసు అయిపోయిన, గాయపడిన ఏనుగులకు రక్షణ కల్పించాలన్నది కూడా ఈ క్యాంప్ ఉద్దేశం. ఎన్నో స్వచ్ఛంద సంస్థలు ఈ సంరక్షణ కేంద్రానికి తమ వంతు సాయాన్ని అందిస్తున్నాయి. 'చూచార్ట్ కల్మపిజిత్' అనే పర్యావరణవేత్త 'మేసా ఎలిఫెంట్ క్యాంప్'ను స్థాపించాడు.

- మేసా క్యాంప్‌లో ఉండే దాదాపు ఓ పది ఏనుగులు బొమ్మలు వేయడంలో మంచి పట్టు సాధించాయి. కాన్వాసులపై అవి చకచకా బొమ్మలు గీసేస్తుంటాయ్.
- కళాకారులు వాటికి బొమ్మలు వేయడంతో శిక్షణ ఇస్తారు. వారి సూచనల ఆధారంగా కాన్వాసులపై అందమైన బొమ్మలు వేస్తుంటాయి. కొన్ని ఏనుగులు రంగుల్ని తొండంలో నింపుకుని కాన్వాస్‌పై చిమ్మేస్తాయి. అంతే ఓ 'ఆర్ట్' రెడీ అయిపోతుంది.
- అవి వేసిన చిత్రాలు దాదాపు 17 వేలు మొదలుకొని లక్ష రూపాయల వరకు ధర పలుకుతున్నాయి.
- ఏనుగులు వేసిన చిత్రాలతో అక్కడ 'ద ఎలిఫెంట్ ఆర్ట్ గ్యాలరీ'ని ఏర్పాటు చేశారు. దేశ, విదేశీ సందర్శకులను ఇవి ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. సందర్శకులు వారికి నచ్చిన పెయింటింగ్‌లు వీటితో వేయించుకునే సదుపాయం కూడా ఉంది.
- పెయింటింగ్స్ అమ్మగా వచ్చిన డబ్బులను, ఏనుగుల సంరక్షణ కోసమే వినియోగిస్తారు.
- ప్రకృతి సిద్ధమైన రంగులను ఉపయోగిస్తారు.
- ఏనుగులకు సౌకర్యవంతంగా ఉండే బ్రష్‌లను ప్రత్యేకంగా తయారు చేశారు.
- తొమ్మిది సంవత్సరాల క్రితం చైనాకు చెందిన కళాకారుడు మొదటగా వీటికి శిక్షణ ఇచ్చారు.



'మావటి' కోర్సు

సింహాలను కూడా భయపెట్టే ఏనుగులను.. చిన్న చిన్న సైగలతోనే కంట్రోల్ చేయడమంటే మాటలా? అది 'మావటి'కి మాత్రమే సాధ్యం. ఏనుగులను ఎలా అదుపులో పెట్టుకోవాలి? ఏనుగులకు ఏ వేళల్లో ఆహారం తినిపించాలి? ఎంత వరకు తినిపించాలి? వాటితో ఎలా కమ్యూనికేట్ కావాలి? ఏనుగులను ఎలా చూసుకోవాలి? మొదలైన ఎన్నో అంశాలు తెలుసుకోవాలంటే 'మేసా క్యాంప్'లో నేర్పించే 'బేసిక్ మాహౌట్ కోర్సు'లో చేరాల్సిందే.

పదాలు గుర్తించండి



Peter Pan
Captain Hook
Never Land
Shadow
Fairy
Tinkerbell
Flying
Magic

L	Y	N	Y	L	G	H	R	T	V	Z
J	U	U	K	Q	N	Q	T	I	P	Z
C	W	V	O	W	I	H	D	N	J	R
K	A	O	F	A	Y	H	J	K	H	Z
X	W	P	D	Q	L	N	U	E	Y	O
W	A	W	T	A	F	J	Y	R	V	L
C	U	D	K	A	H	R	T	B	N	M
J	D	M	O	J	I	S	Q	E	R	D
S	T	E	M	A	G	N	V	L	M	D
H	V	W	F	V	X	E	H	L	I	W
M	A	G	I	C	R	T	U	O	X	M
A	Q	N	K	L	D	D	U	M	O	Q
O	U	N	A	P	R	E	T	E	P	K
V	N	N	E	O	B	K	C	M	P	G
L	D	A	M	H	O	X	F	E	T	E

చుక్కలు కలపండి



జంతర్‌మంతర్

1. శఆయం ▸ ....
2. రుబవు ▸ ....
3. రువుత ▸ ....

జంబ్లింగ్ వర్డ్స్

1.BWLO ▸ ....
2. HROE ▸ ....
3. SWET ▸ ....

రంగులు వేయండి



మీకు తెలుసా?

ప్రపంచవ్యాప్తంగా ఎవరి ఫేస్‌బుక్ అకౌంట్ అయినా బ్లాక్ చేయచ్చు... కానీ మార్క్ జుకర్ బర్గ్ ఖాతా మాత్రం ఎవరూ బ్లాక్ చేయలేరు. కావాలంటే ప్రయత్నించి చూడండి.




ఔనా!

మన కనురెప్పలు కంటిగుడ్డుపై సులువుగా కదలాడేందుకు రోజూ కనీసం 5 నుంచి 10 ఔన్సుల ప్రత్యేకమైన ద్రవం ఉత్పత్తి అవుతుంది.



దారి కనుక్కోండి



నవ్వుల్ నవ్వుల్

యాచకుడు : అమ్మా! కాస్త అన్నం ఉంటే పెట్టండి తల్లీ!
అక్షిత : వంట పూర్తి కాలేదు. తరువాత రా!
యాచకుడు : తల్లీ! నా మొబైల్ నెంబర్ నోట్ చేసుకో! వంట పూర్తి కాగానే ఒక్క మిస్డ్ కాల్ ఇవ్వమ్మా! క్షణాల్లో వచ్చేస్తాను.
అక్షిత : !!!!!!!!!!!!!!

జవాబులు

చెప్పగలరా? : పగలు జంతర్‌మంతర్ : 1. ఆశయం 2. బరువు 3. తరువు జంబ్లింగ్ వర్డ్స్ : 1. BLOW 2. HERO 3. WEST

పోరాట జాడలు

అనీబిసెంట్ బ్రిటన్‌లో పుట్టారు. విద్యావేత్త, తత్వవేత్త, సామాజిక కార్యకర్త, మహిళాఉద్యమకారిణి. దివ్యజ్ఞానసమాజం ఉపన్యాసకురాలిగా భారతదేశంలో అడుగుపెట్టారు. చదువు, జ్ఞానం కన్నా ముందుగా భారత ప్రజలకు దాస్య విముక్తి అవసరం అని ఆమె గ్రహించారు. తను పుట్టినదేశం సాగిస్తున్న దుర్మార్గ పాలనను వ్యతిరేకించారు. భారత ప్రజలపై పెత్తనాన్ని నిరసించారు. బ్రిటీషు ప్రభుత్వం మీదే తిరుగుబాటు జెండాగా మారారు. భారత స్వతంత్ర ఉద్యమంలో కీలక పాత్ర వహించారు. భారత ప్రజలతో మమేకమై అనీబిసెంట్ సాగించిన జాతీయోద్యమానికి చిత్తూరు జిల్లా మదనపల్లె కేంద్రం కావడం విశేషం. చిత్తూరు జిల్లా అదృష్టం.



స్వతంత్ర పోరాటంలో అక్షరాయుధం అనీబిసెంట్

భారతదేశం అంతా జాతీయోద్యమం జ్వాజ్వల్యమానంగా రగులుతూ ఉన్నా అనీబిసెంట్ రంగంలోకి దిగేదాకా చిత్తూరు జిల్లాలో కొంత స్తబ్దవాతావరణమే కొనసాగింది. నిజానికి 1884లో మద్రాస్ మహాజనసభ స్థాపనలో చిత్తూరు జిల్లాకు చెందిన పి రంగయ్యనాయుడు, పి ఆనందాచార్యులు కీలకపాత్ర వహించారు. జాతీయోద్యమ లక్ష్యంతో మహాసభ ముందుకు సాగింది. మద్రాసులో, అలహాబాదులో, బొంబాయిలో, కలకత్తాలో, నాగపూర్‌లో జరిగిన మహాజనసభ సమావేశాల్లో చిత్తూరు జిల్లావాసులు అనేక మంది ఉత్సాహంగా పాల్గొన్నారు. అదే సమయంలో కలకత్తాలో, బొంబాయిలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశాల్లో కూడా చిత్తూరు జిల్లా వాసులు పాల్గొన్నారు. అయితే సభల్లో ప్రసంగాలు, తీర్మానాలు వరకే ఈ కాలంలో పరిమితం అయ్యారు. 1905లో బెంగాల్ విభజన తర్వాతే దేశమంతా భగ్గుమన్నట్టే జిల్లాలోనూ ఉద్యమం ఊపందుకుంది. మహాజనసభ సమావేశాల స్ఫూర్తి ఉపయోగపడింది. ఎక్కడికక్కడ సంఘాలు ఏర్పడ్డాయి. విదేశీ వస్తు బహిష్కరణ, స్వదేశీ భావజాల వ్యాప్తి జిల్లాలో మొదలయ్యాయి. చిత్తూరు, తిరుపతిల్లో సభలు జరిగాయి. ఈ ప్రభావం కింది వరకూ వ్యాపించింది. తిరుపతి సమీపంలోని చిగురువాడలో ఒక బ్రాహ్మణుని గుడ్డలు ఉతకబోనని ఆ గ్రామ చాకలి తిరస్కరించాడు. కారణం అవి విదేశీ మిల్లు వస్త్రాలు కావడమే. విదేశీ వస్త్రాలు ఉతకడానికి వేస్తే వాటిని ఎల్లాయిపొయ్యిలో వేసి తగులబెడతానని కూడా అతను హెచ్చరించాడు. తిరుపతి ప్రాంతంలో స్వదేశీ ఉద్యమానికి ఈ సంఘటన దోహదపడింది. 1908లో వాయల్పాడులో కొందరు యువకులు 'ది వాయల్పాడు స్వదేశీ రీడింగ్ రూమ్' ప్రారంభించారు. ఆ తర్వాత జిల్లాలో ఈ ఉద్యమం కొంత నీరసపడింది. తత్వవేత్త, విద్యావేత్త అయిన అనీబిసెంట్ ప్రవేశంతో జిల్లాలో 1915 నుంచీ స్వతంత్ర కాంక్ష ప్రజల్లో రగలడం పెరిగింది. హోమ్‌రూల్ ఉద్యమం ఊరూవాడా పాకింది. అనీబిసెంట్ స్థాపించిన దివ్యజ్ఞాన సమాజం విద్యావ్యాప్తికి కృషి చేసేది. విద్యతో పాటూ స్వతంత్ర బీజాలూ జనంలో నాటుకున్నాయి. మదనపల్లెలోని బిటి కళాశాల, రిషివేలీ పాఠశాల దేశంలోనే ప్రముఖ విద్యాసంస్థలుగా పేరుబడ్డాయి. అనిబిసెంట్ ప్రారంభించిన న్యూ ఇండియా, కామన్‌వీల్ అనే పత్రికలు జాతీయోద్యమ ప్రచార పత్రాలుగా మారాయి. బీసెంట్ హోమ్‌రూల్ ఉద్యమం మీద సహజంగానే ఆంక్షలు మొదలయ్యాయి. విద్యార్థులు రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొనరాదని బ్రిటీష్ ప్రభుత్వం నిషేధం విధించింది. మదనపల్లె బీటీ కాలేజీ విద్యార్థులు నిషేధాన్ని వ్యతిరేకించారు. నిరసనలకు దిగారు. అనీబిసెంట్ ఉద్యమాన్ని బొంబాయికి తీసుకువెళ్ళింది. ప్రభుత్వ నిషేధ చట్టానికి వ్యతిరేకంగా మేధావి వర్గాన్ని సమీకరించింది. దీంతో అనీబిసెంట్‌నూ, అమె అనుచరులనూ 1917 జూన్ 16న అరెస్టు చేశారు. ఊటీలో 93 రోజులు నిర్బంధించారు. స్వదేశీయురాలి నిర్బంధానికి బ్రిటన్‌లో నిరసనలు వచ్చాయి. 1917 సెప్టెంబరు 17న ఆమెను విడుదల చేశారు. అరెస్టులు ఉద్యమాలను ఆపలేవని అనీబిసెంట్ నిరూపించారు. జాతీయోద్యమ కార్యకలాపాల్లో ఆమె మరింత ఉధృతంగా పాల్గొన్నారు. 1917 డిసెంబరులో భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఆమె ఎన్నికయ్యారు. అనీబిసెంట్ నేతృత్వంలో ఉద్యమం ఉవ్వెత్తున చిత్తూరు జిల్లాలో రగులుతున్న కాలంలోనే విశ్వకవి రవీంద్రనాథ్‌ఠాగోర్ మదనపల్లెలోని బిటి కాలేజీకి వచ్చారు. 1919ఫిబ్రవరి 25 నుంచీ మార్చి 2 దాకా ఆయన బిటి కాలేజీ ప్రాంగణంలోనే విడిది చేశారు. ఇక్కడ ఉన్న సమయంలోనే ఆయన తను బెంగాల్‌లో రాసిన జనగణమన జాతీయ గీతాన్ని ఇంగ్లీషులోకి అనువదించారు. దీనికి ఆయన 'ది మార్నింగ్ సాంగ్ ఆఫ్ ఇండియా' అని శీర్షిక పెట్టారు. ఇప్పటికీ బిటి కాలేజీ ప్రాంగణంలో రవీంద్రుడు విడిది చేసిన పెంకుటిల్లు పాత పరిమళాలతో అలాగే ఉంది. ఇంటిలోపల గోడ మీద రవీంద్రుని చేతి రాతతో ఇంగ్లీషు అనువాదం పటంగా మారి వేలాడుతూ ఉంటుంది. ఇక అనీబిసెంట్ ఉద్యమ వ్యాప్తికి బిటి కాలేజీది కీలక పాత్ర అని గ్రహించిన బ్రిటీషు ప్రభుత్వం, మద్రాసు విశ్వవిద్యాలయం అఫిలియేషన్‌ను రద్దు చేసింది. అయినా ఉద్యమకారులు జంకలేదు. బిటి కాలేజి పేరును నేషనల్ యూనివర్శిటీ కాలేజిగా మార్చి కొనసాగించారు. పైగా బెనారస్, మద్రాస్, హైదరాబాద్‌లలోనూ నేషనల్ యూనివర్శిటీ కాలేజీలు స్థాపించారు. వీటన్నింటికీ రీవీంద్రనాథ్‌ఠోగోర్ ను ఛాన్సలర్‌గా నియమించారు. 1920ల దాకా ఈ ఉద్యమం చిత్తూరు జిల్లాలో ఉజ్వలంగా సాగింది. దీని ప్రభావం దేశంలోని అనేక ప్రాంతాల్లోనూ ప్రతిఫలించింది.



బిటి కాలేజీలో ఠాగోర్ బస చేసిన ఇల్లు

విశ్వకవి రవీంద్రనాథ్‌ఠాగోర్ మదనపల్లెలోని బిటి కాలేజీలో 1919ఫిబ్రవరి 25 నుంచి మార్చి 2 దాకా విడిది చేశారు. ఇక్కడ ఉన్న సమయంలోనే ఆయన తను బెంగాల్‌లో రాసిన జనగణమన జాతీయ గీతాన్ని ఇంగ్లీషులోకి అనువదించారు.

-డా. దేవిరెడ్డి సుబ్రమణ్యంరెడ్డి

రచయిత చరిత్ర పరిశోధకుడు, పలు గ్రంధాలు వెలువరించారు.
ఎస్వీయూనివర్శిటీ చరిత్ర శాఖ విశ్రాంత అధ్యాపకుడు

విదేశీవనిత అనీబిసెంట్ భారతప్రజల విముక్తి కోసం చేసిన పోరాటం చిత్తూరు జిల్లా మహిళలకూ స్ఫూర్తిదాయకం అయింది. అనేక ఘట్టాల్లో వాళ్లు భర్తలతో పాటూ వీధుల్లోకి వచ్చారు. మగవాళ్లు పోరాటాలు చేస్తూ ఉంటే మహిళలు ఇంటిని చక్కదిద్దుకుంటూనే పిడికిలి బిగించారు. నిరసనల్లో గొంతెత్తారు. ప్రభుత్వ దమనకాండపై తిరుగుబాటు చేశారు. లాఠీ దెబ్బలు తిన్నారు. జైలు పాలై శిక్షలు అనుభవించారు. చిత్తూరు జిల్లా మహిళాపోరాటవీరులు చిరస్మరణీయులు.

మహిళా కెరటం

రామసుబ్బమ్మ: చిత్తూరు జిల్లా మదనపల్లె తాలూకా కోటిరెడ్డిగారిపల్లెకి చెందిన రామసుబ్బమ్మ భర్త కోటిరెడ్డితో కలిసి స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్నారు. 1928లో సైమన్ గోబ్యాక్ అంటూ నినదించారు. 1929 మేనెలలో గాంధీ జిల్లా పర్యటనలో ఆయన వెంట భర్తతో పాటు రామసుబ్బమ్మ ఉన్నారు. దువ్వూరి వెంకట సుబ్బమ్మ, ఉన్నవ లక్ష్మీభాయమ్మ వంటి మహిళా ఉద్యమకారుల వలె ఆమె ఉప్పు సత్యాగ్రహ ఉద్యమాన్ని నడిపారు. 1938లో కడప జిల్లా బోర్డు అధ్యక్ష పీఠాన్ని అలంకరించిన మహిళగా రామసుబ్బమ్మ పేరు తెచ్చుకున్నారు. సరోజినీనాయుడు అధ్యక్షతన గుంటూరులో జరిగిన స్త్రీల రాజకీయ మహాసభలో ఆమె చేసిన ప్రసంగం మహిళా శక్తిని జాగృతం చేసింది.

నల్లపరెడ్డి అనసూయాదేవి: 1924లో నెల్లూరులో జన్మించిన అనసూయాదేవి మదనపల్లె తాలూకా తంబళ్లపల్లె నివాసి. మద్రాస్‌లోని క్వీన్ మేరీస్ కళాశాలలో చదువుకునే రోజుల్లో ఆమెను ఉద్యమం ఆకర్షించింది. 1943లో ప్రభుత్వ కార్యాలయాల ముందు పికెటింగ్ చేశారు. ఇందుకుగాను మూడు నెలల జైలుశిక్ష వేశారు. శిక్షను నెల్లూరు జైలులో అనుభవించారు.

వి.జానకమ్మ: వరదాచారి కుమార్తె అయిన జానకమ్మ పుత్తూరు తాలూకా నగరి నివాసి. వ్యక్తి సత్యాగ్రహంలో పాల్గొని భారత రక్షణ నిబంధనల కింద ఐదు నెలలు వెల్లూరులో జైలుశిక్ష అనుభవించారు.



భర్తతో మార్గరెట్ కజిన్స్

మార్గరెట్ కజిన్స్: ఐర్లాండ్ నివాసిన అయిన మార్గరెట్ కజిన్స్ 1915 నవంబరులో ఇండియాకు వచ్చారు. చిత్తూరు జిల్లా మదనపల్లెలోని జాతీయ కళాశాలకు ప్రిన్సిపాల్‌గా ఉన్న జేమ్స్ కజిన్స్ ఈమె భర్త. 1930 మే 21న సభలు, సమావేశాలను నిషేధించడాన్ని ఆమె ఖండించారు. డాక్టర్ అనీబిసెంట్‌తో పాటు హోంరూల్ ఉద్యమంలో పనిచేశారు. స్వదేశీ ఉద్యమంలో పాల్గొన్నారు. భారత మహిళా సంఘాలను ఉత్సాహపరిచారు. 1932లో పౌరహక్కుల అణచివేతకు ప్రభుత్వం తెచ్చిన ఆర్డినెన్స్‌ను ఉల్లంఘించాల్సిందిగా ఆమె భారత ప్రజలను కోరారు. శాసనోల్లంఘన ఉద్యమాన్ని బలపర్చారు. 1933లో విదేశీ వస్త్రాలను విక్రయించే దుకాణాల ముందు పికెటింగ్ చేయించారు. పత్రికా స్వాతంత్ర్యాన్ని, భావ ప్రకటన స్వేచ్ఛను ప్రభుత్వం హరించి వేయడాన్ని నిరసిస్తూ సమావేశాలు ఏర్పాటు చేశారు. మార్గరెట్ కజిన్స్‌ను ప్రభుత్వం అరెస్టు చేసి ఏడాది జైలుశిక్ష వేసింది. మద్రాస్, వెల్లూరు జైళ్లలో శిక్ష అనుభవించారు.



నల్లపరెడ్డి శకుంతల: తంబళ్లపల్లి వాసి అయిన శకుంతల మద్రాస్‌లోని క్వీన్ మేరీస్ కళాశాలలో చదువుకునే రోజుల్లో ఉద్యమంలోకి వచ్చారు. మద్రాస్‌లోని అన్ని కళాశాలల్లో విద్యార్థులను సమీకరించి ఉద్యమాన్ని నడిపించారు. ఆరు నెలలు జైలుశిక్షను వెల్లూరు జైలులో అనుభవించారు.

హెచ్.నరసమ్మ: తిరుమల నివాసి అయిన నరసమ్మ 1941లో చంద్రగిరిలో యుద్ధ వ్యతిరేక నినాదాలు చేశారు. వ్యక్తి సత్యాగ్రహంలో పాల్గొన్నారు. కోర్టు విచారణ జరిగే వరకు శిక్ష విధించారు.



తిరుపతి సమీపంలోని చిగురువాడలో ఒక బ్రాహ్మణుని గుడ్డలు ఉతకబోనని ఆ గ్రామ చాకలి తిరస్కరించాడు. కారణం అవి విదేశీ మిల్లు వస్త్రాలు కావడమే. విదేశీ వస్త్రాలు ఉతకడానికి వేస్తే వాటిని ఎల్లాయిపొయ్యిలో వేసి తగులబెడతానని కూడా అతను హెచ్చరించాడు.

What is 'BHARAT 22' ?

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

1. **A 'PCR' can potentially help banks in credit assessment and pricing of credit as well as in making risk-based, dynamic and countercyclical provisioning. What is PCR?**
a) Computer
b) Public Credit Registry (PCR)
c) Video Game d) Public Telephone
e) None of these
2. **Consequent to the change in the Repo rate, the Marginal Standing Facility (MSF) rate stands adjusted to what per cent (August,2017) ?**
a) 6.25 b) 3 c) 4 d) 9 e) 10
3. **Consequent to the change in the Repo rate, the Reverse Repo rate under the LAF stands adjusted to _____ percent (August, 2017).**
a) 5.75 b) 12 c) 14 d) 18 e) None of these
4. **Repo rate under the Liquidity Adjustment Facility (LAF) is reduced by 25 basis points from 6.25 per cent to _____ per cent (August, 2017).**
a) 3.5 b) 6.0 c) 9 d) 12 e) None of these
5. **Cash Management Bills will have the generic character of which of the following ?**
a) Cheques b) Treasury Bills
c) DDs d) Cash Certificates
e) Gift Cheques
6. **The Reserve Bank of India, in consultation with the Government of India, has issued eight tranches of Sovereign Gold Bonds for a total value of how much till date?**
a) Rs. 5400 crore b) Rs.1000 Crores
c) Rs.500 Crores d) Rs.100 Crores
e) None of these
7. **It is recognised that declaration of a natural calamity is in the domain of the 'Sovereign'. Here 'sovereign' means what ?**
a) Central / State Governments b) NGOs
c) Family Trusts d) Private Companies
e) None of these
8. **Which banks names have been excluded from the Second Schedule to the Reserve Bank of India Act, 1934 recently?**
a) State Bank of Bikaner and Jaipur, State Bank of Hyderabad,
b) State Bank of Mysore, State Bank of Patiala,
c) State Bank of Travancore
d) BharatiyaMahila Bank
e) All the above six banks
9. **Bank Rate stands adjusted by 25 basis points from 6.50 percent to 6.25 percent with effect from which date ?**
a) August 02, 2017 b) 15.8.2017
c) 24.7.17 d) 1.7.2017
e) None of these
10. **Which categories come under 'priority sector' in banks?**
a) Agriculture ; Micro, Small and Medium Enterprises (MSMEs)
b) Export Credit ; Education
c) Housing ; Social Infrastructure
d) Renewable Energy e) All the above
11. **What is 'BHARAT 22' ? Give details ?**
a) It is a new Exchange Traded Fund (ETF)
b) Bharat 22 consists of 22 stocks of CPSE's, PSB's & strategic holding of SUUTI
c) Bharat 22 is a well diversified portfolio with 6 sectors (Basic Materials, Energy, Finance, FMCG, Industrials & Utilities).
d) All the above e) None of these
12. **What is the target under priority sector lending for Small and Marginal Farmers etc.?**
a) 8% b) 12% c) 4% d) 15%
e) None of these
13. **During the first financial year of operation, how much Export Credit will be sanctioned as loan per borrower to units having turnover of up to Rs. 100 crore for classification as priority sector?**
a) Subject to a limit of up to Rs. 25 crore
b) Rs.50 Crores c) Rs.75 Crores
d) Rs.40 Crores e) None of these
14. **Upto which amount, the Educational loans sanctioned to individualswill be eligible for priority sector lending?**
a) upto Rs.10 lakh irrespective of the sanctioned amount
b) Rs.50 Lakhs c) Rs.40 Lakhs
d) Rs.25 Lakhs e) None of these
15. **Government had decided to open six new DRTs at which places ?**
a) Ernakulam (Kerala),
b) Bengaluru (Karnataka),

BANK PO/ CLERKS EXAM SPECIAL

c) Hyderabad (Telangana),
d) Dehradun (Uttarakhand), Chandigarh (UT) and Siliguri (West Bengal).
e) All the above
16. **Bank loans up to a limit of Rs. 15 crore can be sanctioned to borrowers for which purposes?**
a) Solar based power generators,
b) Biomass based power generators
c) Wind mills, micro-hydel plants and
d) For nonconventional energy based public utilities viz. street lighting systems, and remote village electrification.
e) All the above
17. **Priority sector loans given to which of the following borrowers will be considered under Weaker Sections category?**
a) Small and Marginal Farmers
b) Artisans, village and cottage industries where individual credit limits do not exceed? 1 lakh
c) Scheduled Castes and Scheduled Tribes
d) Distressed farmers indebted to non-institutional lenders
e) All the above
18. **The term "all-inclusive interest" includes which of the following?**
a) Interest (effective annual interest)
b) Processing fees c) Service charges
d) All the above e) None of these
19. **What is currency of South African?**
a) Pound Sterling b) Yuan
c) Rand d) Shilling e) Yen
20. **Banks are allowed, at the time of sanction of project loans, to sanction a 'stand-by credit facility' to fund unforseen project cost overruns, if needed. Such 'stand by credit facilities' are sanctioned at the time of initial financial closure, but disbursed only when?**
a) When there is a cost overrun.
b) When there are floods
c) When there is cyclone
d) When there is earthquake
e) None of these
21. **At present in RBI, how many Dy. Governors are working?**
a) N.S.Vishwanathan
b) Dr. Viral V. Acharya
c) Shri B.P.Kanungo
d) All the above three e) None of these
22. **Hathkargha Samvardhan Sahayata Scheme under which Government of India assists whom?**
a) Textile mill owners
b) Weavers by bearing 90% of the cost of new looms
c) Steel factories d) Zinc miners
e) Coal mines
23. **Under MUDRA scheme, weavers can avail how much loan with no requirement for any security whatsoever?**
a) Rs.20 Lakhs
b) Ranging from Rs. 50,000/- to Rs. 10 lakh
c) Rs.30 Lakhs d) Rs.40 lakhs
e) None of these
24. **What is the prime objective of holding National Handloom Day (2017) in Guwahati?**
a) Environment protection
b) To empower women and girls
c) Girls marriage d) Road transport
e) None of these
25. **Weavers' Service Centres (WSCs) will henceforth serve as a one-stop centre for weavers, providing which services?**
a) Banking, passport,
b) Insurance, PAN card, c) Voter ID
d) AADHAAR e) All the above
26. **How many 28 WSCs are there under the Office of Development Commissioner (Handlooms), Ministry of Textiles, functioning in various parts of the country ?**
a) 50 b) 28 c) 100 d) 75
e) None of these
27. **Accepting the request of Dr. Arvind Panagaria to relieve him from the post of Vice-Chairperson, NITI Aayog w.e.f. 31.08.2017, who is appointed in that post?**
a) Rajiv Gauba b) Dr. Rajiv Kumar
c) DurgaShanker Mishra d) NK Sinha
e) Aruna Sundararajan
28. **What is the current grading pattern of NAAC for accreditation?**
a) A++, A+, A, grades
b) B++, B+, B, grades
c) C grade d) D grade e) All the above
29. **As per Reserve Bank of India (RBI), there were 11517 Non Banking Financial Companies (NBFCs) (as of March, 2017) registered with them. What are the different types of NBFCs?**
a) Deposit accepting NBFCs (NBFC-D)
b) Systemically Important Non Deposit accepting NBFCs (NBFC-ND-SI)
c) State run NBFCs d) All the above
e) None of these
30. **Under the 'Indradhanush Plan', the Government of India proposed to make available how much, out of budgetary allocations for four years (upto Financial Year 2018-19)?**
a) Rs.70,000 crores b) Rs.1 Lakh crores
c) Rs.2 Lakh crores d) Rs.3 Lakh cores
e) None of these
31. **1.71 crore assets of MGNREGS have been geo-tagged so far and are in the public domain. 5.5 crore workers are already on the ABPS and the Aadhaar numbers of 9.23 crore workers have been seeded so far in NREGA Soft MIS. What is ABPS?**
a) Income - Tax
b) Aadhaar-based Payment System
c) GST d) Passport e) None of these

Praturi Potayya Sarma

ANSWERS

1) b	5) b	9) a	15) e	21) d	27) b
2) a	6) a	10) e	16) e	22) b	28) e
3) a	7) a	11) d	17) e	23) b	29) d
4) b	8) e	12) a	18) d	24) b	30) a
		13) a	19) c	25) e	31) b
		14) a	20) a	26) b	

JOBS ఉద్యోగాలు

ఎన్ఐఏ

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద(ఎన్ఐఏ)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
పోస్టులు: లెక్చరర్స్(ద్రవ్యగుణ, ప్రసూతి తంత్ర & స్త్రీ రోగ, శరీర్ క్రియ& శరీర్ రచన, పంచకర్మ వైద్య), పాథాలజిస్ట్, మెడికల్ లేబొరేటరీ టెక్నాలజిస్ట్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్
వయసు: పోస్టును అనుసరించి 35 నుంచి 40 ఏళ్ల మధ్య ఉండాలి
అర్హత: పోస్టును అనుసరించి (పీజీ/ఎండి)(ఆయుర్వేద/పంచకర్మ/ పాథాలజీ)/ డిగ్రీ(మెడికల్ లేబొరేటరీ) పూర్తిచేసి ఉండాలి.
దరఖాస్తు పీజు: రూ.2000(ఎస్సీ/ ఎస్టీలకు రూ.1000)
దరఖాస్తు పంపాల్సిన చిరునామా: Director, National Institute of Ayurveda, Jorawar singh Gate, Amer Road, Jaipur- 302002
వెబ్‌సైట్: www.nia.nic.in

ఐఐఎం(కోజికోడ్)

కోజికోడ్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం) - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు: 13**
పోస్టులు: జూనియర్ ఇంజనీర్(సివిల్ 2, ఎలక్ట్రికల్ 1), అసిస్టెంట్ 5, అకౌంటెంట్ 2, చీఫ్ పర్చేజ్ మేనేజర్ 1, చీఫ్ మేనేజర్(హెచ్ ఆర్ 1), ఇఆర్‌పి అడ్వైజర్ 1
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 8
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 25
చిరునామా: Senior Administrative Officer(HR), Indian Institute of Management Kozhikode, IIM Kozhikode Campus PO, Kunnamangalam Kozhikode, Kerala - 673570
వెబ్‌సైట్: www.iimk.ac.in

ఎన్ సిడిసి

నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్(ఎన్ సిడిసి)- కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు: 13**
పోస్టులు: రీసెర్చ్ అసోసియేట్ 1, మెడికల్ సోషల్ వర్కర్ 6, ల్యాబ్ టెక్నీషియన్ 3, ఫీల్డ్ వర్కర్ 3
అర్హత: పోస్టును అనుసరించి పిహెచ్‌డి(లైఫ్ సైన్స్/ స్టాటిస్టిక్స్/ ఎపిడిమియాలజీ/ పబ్లిక్ హెల్త్)/ డిగ్రీ(సోషల్ వర్క్/ సోషియాలజీ/ ఆంత్రోపాలజీ/ బయోలాజికల్ సైన్స్)/ పీజీ(సోషల్ వర్క్/సోషియాలజీ/ ఆంత్రోపాలజీ/ బయోలాజికల్ సైన్స్)/ ఇంటర్ + డిప్లొమా(మెడికల్ లేబరేటరీ టెక్నీషియన్)/డిఎంఎల్‌టి పూర్తిచేసి ఉండాలి.
వయసు: 28 నుంచి 40 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: స్కిల్ టెస్ట్/ ఇంటర్వ్యూ ద్వారా
అభ్యర్థులు రిజిస్టర్ చేసుకొనే తేదీ: ఆగస్టు 23
చిరునామా: Central Seminar Hall, NCDC, 22- Sham Nath Marg, Civil Lines, Delhi - 54
వెబ్‌సైట్: www.ncdc.gov.in

ఓఎన్‌జిసి

ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఓఎన్‌జిసి), సదరన్ సెక్టర్‌లో పలు పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
భర్తీ చేసే పోస్టులు: టెక్నికల్ అసిస్టెంట్ గ్రేడ్-3 (కెమిస్ట్రీ), జూనియర్ అసిస్టెంట్ టెక్నీషియన్ (డీజిల్), జూనియర్ అసిస్టెంట్ (మెటీరియల్ మేనేజ్‌మెంట్), జూనియర్ మోటార్ వెహికిల్ డ్రైవర్, జూనియర్ ఫైర్‌మ్యాన్, అసిస్టెంట్ గ్రేడ్-3 (మెటీరియల్ మేనేజ్‌మెంట్), జూనియర్ అసిస్టెంట్ (మెటీరియల్ మేనేజ్‌మెంట్).
ఎంపిక: రాత పరీక్ష ఆధారంగా
రాత పరీక్ష తేదీ: సెప్టెంబర్ 17, 2017
దరఖాస్తు: ఆన్‌లైన్ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబర్ 1, 2017
వెబ్‌సైట్: http://www.ongcindia.com/

మిరపకాయల్లో ఘాటుకు కారణమయ్యే రసాయనం?



వేముల అశోక్
సీనియర్ ఫ్యాకల్టీ

రసాయన పదార్థాలు

1. ఏ రసాయన పానీయాన్ని సేవిస్తే అంధత్వం వస్తుంది?
ఎ) మిథైల్ ఆల్కహాల్ బి) ఇథైల్ ఆల్కహాల్
సి) క్లోరోఫామ్ డి) ఏదీకాదు
2. కాగితం మీది పాత వేలి ముద్రలను అభివృద్ధి పరచేది?
ఎ) బెXజ్డ్ ద్రావణం బి) నిX హైడ్రిX ద్రావణం
సి) టోలెXన్స ద్రావణం డి) అన్నీ
3. మానవ దేహం తట్టుకొనే గరిష్ఠ ఆల్కహాల్ గాఢత?
ఎ) 20% బి) 10% సి) 0.9% డి) 5%
4. రిసర్పిన్ ఔషధాన్ని దేనికి ఉపయోగిస్తారు?
ఎ) నిద్ర రావడానికి
బి) అధిక రక్తపోటును తగ్గించేందుకు
సి) శరీర ఉష్ణోగ్రతను తగ్గించేందుకు
డి) మత్తు కోసం
5. గాయాలు తగిలినపుడు రక్తస్రావాన్ని ఆపేందుకు దేనిని ఉపయోగిస్తారు?
ఎ) పొటాష్ ఆలం బి) వెనిగర్
సి) రిసర్పిX డి) నిX హైడ్రిX ద్రావణం
6. జిప్సం రసాయన నామం?
ఎ) కాల్షియం క్లోరైడ్ బి) కాల్షియం ఆక్సైడ్
సి) కాల్షియం కార్బొనేట్ డి) కాల్షియం సల్ఫేట్
7. హైపో రసాయన నామం?
ఎ) క్లోరోఫాం బి) సోడియం క్లోరైడ్
సి) సోడియం థయో సల్ఫేట్ డి) ఏదీకాదు
8. కోల్‌తారు, పెట్రోలియం శుద్ధిచేసేందుకు దేనిని వాడతారు?
ఎ) హైడ్రోక్లోరికామ్లం బి) నత్రికామ్లం
సి) ఎసిటికామ్లం డి) సల్ఫ్యూరికామ్లం
9. గ్యాస్ ఆయిల్, దేనికి సమానం?
ఎ) పెట్రోల్ బి) ఇంజనాయిల్
సి) డీజిల్ డి) వంటగ్యాస్
10. ఏ వస్త్రానికి ఎఫ్‌బిఏను అద్దకంగా ఉపయోగిస్తారు?
ఎ) ఉన్ని బి) నూలు సి) నైలాX డి) టెర్లిX
11. అంటు వ్యాధుల నివారిణిగా ఏ ఔషధాన్ని వాడతారు?
ఎ) ఆస్పిరిX బి) రిస్ర్పైX
సి) ఇన్సులిX డి) సల్ఫాథయాజోల్
12. మధుమేహ రోగుల మూత్రంలో ఏ పదార్థం ఉంటుంది?
ఎ) లాక్టోజ్ బి) మాల్టోజ్ సి) గ్లూకోజ్ డి) సుక్రోజ్
13. రసాయనికంగా తెల్ల స్పిరిట్ ఒక -----
ఎ) స్వచ్ఛమైన ఈథైల్ ఆల్కహాల్
బి) శుద్ధి చేసిన ఈథనోల్
సి) పెట్రోలియం హైడ్రో కార్బXల మిశ్రమం
డి) ఏదీకాదు
14. -273.2°C వద్ద పదార్థ రూపం?
ఎ) ద్రవ బి) ఘన సి) వాయు డి) పైవన్నీ
15. గన్ పౌడర్ తయారీలో ఉపయోగించని పదార్థం?
ఎ) చార్‌కోల్ బి) సల్ఫర్
సి) పొటాషియం నైట్రేట్ డి) టిఎXటి
16. ఆహార పదార్థాలను నిల్వ ఉంచేందుకు వాడే రసాయనం?
ఎ) బెంజోయికామ్లం బి) టార్టారికామ్లం
సి) సోడియం కార్బొనేట్
డి) సోడియం మెటా బై సల్ఫేట్
17. వెల్లుల్లి వాసనకు కారణం?
ఎ) ఎసిటికామ్లం బి) సల్ఫర్ సమ్మేళనం
సి) క్లోరో సమ్మేళనం డి) ఫ్లోరిX సమ్మేళనం
18. పెట్రోలియం దొరికే ప్రాంతం?
ఎ) బురద నేల బి) అవక్షేప శిలలు
సి) అగ్ని శిలలు డి) రూపాంతర శిలలు
19. గాసోలిన్ అంటే?
ఎ) పెట్రోల్ బి) ముడి చమురు
సి) సహజవాయువు డి) డీజిల్
20. చక్కెర ద్రావణం కిణ్వ ప్రక్రియలో వెలువడే వాయువు?
ఎ) మీథేX
బి) సల్ఫర్ డై ఆక్సైడ్
సి) కార్బX డై ఆక్సైడ్
డి) కార్బX మోనాక్సైడ్
21. మూత్రంలో చక్కెరను కనుగొనడానికి ఉపయోగించే ద్రావణం?
ఎ) ఫెహ్లింగ్ బి) టోలెXన్స
సి) బెXడిక్ట్ డి) ఏదీకాదు
22. నిద్ర మాత్రలుగా ఉపయోగించే రసాయన నామం?
ఎ) పొటాషియం సల్ఫేట్
బి) పొటాషియం బ్రోమైడ్
సి) సిల్వర్ బ్రోమైడ్ డి) సిల్వర్ అయొడైడ్
23. పెయింట్స్‌ను కరిగించే నూనె ఏది?
ఎ) పెట్రోల్ బి) కిరోసిX సి) టర్పెంటిX డి) డీజిల్
24. కాంతి పడినపుడు మెరిసే పెయింట్‌లో ఏ రసాయనాన్ని వాడతారు?
ఎ) బేరియం క్లోరైడ్ బి) కాల్షియం క్లోరైడ్
సి) బేరియం సల్ఫేట్ డి) కాల్షియం సల్ఫేట్
25. ఇత్తడి పాత్రలకు పట్టే చిలుము రసాయన నామం?
ఎ) బేరియం క్లోరైడ్ బి) ఫెర్రిక్ క్లోరైడ్
సి) కాపర్ సల్ఫేట్ డి) కాపర్ నైట్రేట్

జనరల్ స్టడీస్ - కెమిస్ట్రీ

26. ఏ రసాయనాన్ని వాడి వస్త్రాలపై సిరా, తుప్పు మరకలను తొలగిస్తారు?
ఎ) ఎసిటికామ్లం బి) బెంజోయికామ్లం
సి) బోరికామ్లం డి) ఆక్జాలికామ్లం
27. టెలిఫోన్ పెట్టెల తయారీలో వాడే రసాయనం?
ఎ) ఫినోల్X - ఫార్మాల్డిహైడ్ బి) ఎసిటాల్డిహైడ్
సి) కాప్రోలక్టమ్ డి) బెంజాల్డిహైడ్
28. హెయిర్ సాల్ట్ రసాయన నామం?
ఎ) బేరియం క్లోరైడ్ బి) అమ్మోనియం సల్ఫేట్
సి) అల్యూమినియం సల్ఫేట్
డి) అమ్మోనియం క్లోరైడ్
29. ఏ రసాయన పదార్థాన్ని వాడి పొలాల్లో ఆమ్లత్వాన్ని తగ్గిస్తారు?
ఎ) సున్నం బి) అల్యూమినియం
సి) మెగ్నీషియం డి) ఏదీ కాదు
30. ఎక్కువ వేగంతో తిరిగే యంత్ర భాగాలను తయారు చేసేందుకు వినియోగించే ఉక్కు?
ఎ) ఇనుము బి) స్టెయిX లెస్ స్టీలు
సి) టంగ్‌స్టX స్టీలు డి) డ్యూరాల్యుమినాX
31. మైలతుత్తం రసాయన నామం?
ఎ) కాపర్ నైట్రేట్ బి) కాపర్ సల్ఫేట్
సి) కాపర్ క్లోరైడ్ డి) కాపర్ ఆక్సైడ్
32. ముత్యపు చిప్పలు, గవ్వల్లో ఉండే రసాయన పదార్థం?
ఎ) కాల్షియం కార్బొనేట్ బి) కాల్షియం ఆక్సైడ్
సి) కాల్షియం క్లోరైడ్ డి) కాల్షియం నైట్రేట్
33. యూరియా రసాయన నామం?
ఎ) కార్బమైడ్ బి) సోడామైడ్
సి) బెంజమైడ్ డి) ఏదీకాదు
34. LSD అంటే?
ఎ) Lyrergic Acid di ethylamide
బి) Lithium - Sodium devices
సి) Lanthamide Series diatoms
డి) Low Starch drugs
35. Taxol అనే రసాయనం ఒక
ఎ) యాంటి వైరటిక్ బి) యాంటి బయాటిక్
సి) యాంటి కేన్సర్ ఏజెంట్ డి) ఎనాలజిక్
36. యాంటీఫ్రీజ్‌లో ఉపయోగించే రసాయన సమ్మేళనం
ఎ) నీరు బి) ఈథైల్ ఆల్కహాల్
సి) గ్లైకాల్ డి) మిథనాల్
37. సబ్బుల తయారీలో ఉపయోగించే ఆల్కహాల్ ఏది?
ఎ) మిథైల్ ఆల్కహాల్ బి) ఈథైల్ ఆల్కహాల్
సి) డేకనాల్ డి) ఎరైల్ ఆల్కహాల్
38. గ్యాసోల్ తయారీకి గ్యాసోలిన్, ------- మిశ్రమాన్ని వాడతారు
ఎ) మిథైల్ ఆల్కహాల్
బి) టెట్రా ఈథైల్ లెడ్
సి) ఈథైల్ ఆల్కహాల్ డి) బ్యుటేX
39. సిల్వర్ హాలైడ్‌లను ఫొటోగ్రఫిక్ ప్లేట్లలో ఉపయోగించడానికి కారణం?
ఎ) గాలిలో ఆక్సీకరణం చెందుతాయి
బి) వర్ణరహితం
సి) కాంతితో సులువుగా క్షయకరణం జరుగుతుంది
డి) హైపో ద్రావణంలో సులువుగా కరుగుతుంది
40. లెడ్ సంబంధిత విషపూరితానికి విరుగుడు?
ఎ) నికెల్ బి) సిస్ - ప్లాటిX
సి) గుడ్డులోని తెల్లసొన
డి) ఈథైల్ డైమైX టెట్రా ఎసిటేట్
41. కింది వాక్యాల్లో ఏది సరైనది?
ఎ) ద్రవ రూప సోడియాన్ని న్యూక్లియర్ రియాక్టర్‌లో మితకారిగా వాడతారు
బి) టూత్ పేస్టుల తయారీలో కాల్షియం కార్బొనేట్‌ను ఉపయోగిస్తారు
సి) బొరిడాక్స్ మిశ్రమంలో సోడియం సల్ఫేట్, లైX లు ఉంటాయి.
డి) జింక్ ఆమ్లాలను పళ్లలో ఏర్పడిన ఖాళీలను పూరించేందుకు వినియోస్తారు.
42. కింది మూలకాల్లో వేటి లవణాలు, టపాకాయలకు రంగునిస్తాయి?
ఎ) జింక్, సల్ఫర్
బి) పొటాషియం - పాదరసం
సి) స్ట్రాన్షియం - బేరియం డి) క్రోమియం - నికెల్
43. కింది రసాయనాలను పరిశీలించండి
1. బెంజిX 2. కార్బX టెట్రా క్లోరైడ్
3. సోడియం కార్బొనేట్ 4. ట్రై క్లోరో ఈథిలిX
పై వాటిలో డ్రై క్లీనింగ్ రసాయనాలుగా ఉపయోగపడేవి ఏవి?
ఎ) 1 మాత్రమే బి) 2 మాత్రమే
సి) 1, 2, 4 మాత్రమే డి) పైవన్నీ
44. ఆర్డీఎక్స్‌కు మరో పేరు?
ఎ) సయనోహైడ్రిX బి) డెక్స్ ట్రాఫ్
సి) సైక్లో హెక్సేX డి) సైక్లొనైట్
45. మానవ శరీరంలో, రక్తంలో కాల్షియం పాస్ఫేట్స్‌ను క్రమబద్ధం చేసే హార్మోన్?
ఎ) గ్లూకోజిX బి) వృద్ధి హార్మోX
సి) పారా థైరాయిడ్ హార్మోX డి) థైరాక్సిX
46. కింది వానిలో ఫార్మా రసాయన ఉత్పత్తుల పరిశ్రమ కానిది?
ఎ) చెర్వాX బి) నికోలస్ పిరమిడల్
సి) ఫైజర్ డి) జెడూస్ కాడిలా
47. కింది వానిలో పేలుడు పదార్థంగా ఉపయోగించేది
ఎ) పాస్పరస్ ట్రై క్లోరైడ్ బి) మెర్క్యురిక్ ఆక్సైడ్
సి) గ్రాఫైట్ డి) నైట్రో గ్లిసరిX
48. మిరపకాయల్లో ఘాటుకు కారణమయ్యే రసాయన పదార్థం?
ఎ) అమైడ్‌లు బి) కాప్సిసిX
సి) సల్ఫర్ డి) ఏదీకాదు
49. అయోడిన్‌లను ఎందుకు ఉపయోగిస్తారు?
ఎ) యాంటి డాండ్రఫ్ బి) బ్లీచింగ్ ఏజెంట్
సి) యాంటి సెప్టిక్ డి) నొప్పిని తగ్గించడానికి
50. ఇథనాల్‌ను వేటి తయారీలో ఉపయోగిస్తారు?
ఎ) తేమకారిణి బి) సువాసనలు
సి) షాంపూ డి) డిటర్జెంట్స్

సమాధానాలు					
		15) డి	24) ఎ	33) ఎ	42) సి
		16) ఎ	25) సి	34) ఎ	43) డి
1) ఎ	8) డి	17) సి	26) డి	35) సి	44) డి
2) బి	9) సి	18) సి	27) ఎ	36) సి	45) సి
3) సి	10) బి	19) డి	28) సి	37) డి	46) ఎ
4) బి	11) సి	20) సి	29) ఎ	38) సి	47) డి
5) ఎ	12) సి	21) ఎ	30) సి	39) ఎ	48) సి
6) డి	13) సి	22) బి	31) బి	40) డి	49) సి
7) సి	14) బి	23) సి	32) ఎ	41) ఎ	50) సి

JOBS ఉద్యోగాలు

ఎస్‌జిఎంహెచ్

సంజయ్‌గాంధీ మెమోరియల్ హాస్పిటల్ (ఎస్‌జిఎంహెచ్)- సీనియర్ రెసిడెంట్ పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 79
విభాగాలవారీ ఖాళీలు: సర్జరీ 7, స్కిX 1, ఆర్థోపెడిక్స్ 8, పాథాలజీ 2, ఐ 3, అనెస్థీషియా 14, ఫోరెన్సిక్ మెడిసిX 1, రేడియాలజీ 4, మెడిసిX 7, పీడియాట్రిక్స్ 13, అబ్‌స్టెట్రిక్స్ & గైనకాలజీ 19
అర్హత: ఎంబీబీఎస్ ఉత్తీర్ణతతోపాటు పీజీ డిగ్రీ / డిప్లొమా/ డిఎXబి గానీ రెండేళ్ల అనుభవం కానీ ఉండాలి.
వయసు: ఆగస్టు 21 నాటికి పీజీ డిగ్రీ , డిప్లొమా హోల్డర్స్‌కు 33 ఏళ్లు, పోస్ట్ డాక్టోరల్ డిగ్రీ హోల్డర్స్‌కు 35 ఏళ్లు ఉండాలి.
వేతనం: నెలకు రూ.67,700
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్లో ఇచ్చిన దరఖాస్తు ఫారాన్ని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.
విభాగాలవారీ ఇంటర్వ్యూలు: ఆర్థోపెడిక్, పాథాలజీ, ఐ విభాగాలకు ఆగస్టు 29న; మెడిసిX , సర్జరీ, స్కిX విభాగాలకు ఆగస్టు 30న; పీడియాట్రిక్, అబ్‌స్టెట్రిక్స్ & గైనకాలజీ విభాగాలకు ఆగస్టు 31న; అనెస్థీషియా, ఫోరెన్సిక్ మెడిసిX , రేడియాలజీ విభాగాలకు సెప్టెంబరు 1న
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 21
చిరునామా: Medical Superintendent, Sanjay Gandhi Memorial Hospital, MangolPuri, Delhi - 110083
వెబ్‌సైట్: www.health.delhigovt.nic.in

ఐఎస్‌ఐ

ఇండియX స్టాటిస్టికల్ ఇXస్టిట్యూట్ (ఐఎస్‌ఐ)- ఫుల్‌టైమ్ పర్మినెంట్ ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
పోస్టులు: అసిస్టెంట్ / అసోసియేట్ ప్రొఫెసర్స్
క్యాంపస్: ఆర్.సి. బోస్ సెంటర్ ఫర్ క్రిప్టాలజీ అండ్ సెక్యూరిటీ ఆఫ్ ద ఇXస్టిట్యూట్, కోల్‌కతా
అర్హత: క్రిప్టాలజీ & సెక్యూరిటీ విభాగంలో నైపుణ్యం ఉండాలి. పిహెచ్‌డి(కంప్యూటర్ సైXన్స) పూర్తిచేసి ఉండాలి. అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు మూడేళ్లు, అసోసియేట్ ప్రొఫెసర్‌కు ఆరేళ్ల అనుభవం ఉండాలి.
వయసు: 35 ఏళ్లు మించరాదు
ఆసక్తిగలవారు తమ దరఖాస్తును "Head, R.C.Bose Centre for Cryptology and Security, Indian Statistical Institute" at rcbose@isical.ac.in కు పిడిఎఫ్ ఫైల్ రూపంలో పంపుకోవాలి.
వెబ్‌సైట్: www.isical.ac.in/jobs.php

ఎన్‌హెచ్‌డిసి

ఎన్‌హెచ్‌డిసి లిమిటెడ్- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 12
పోస్టులు: మెడికల్ ఆఫీసర్ 2, ట్రైనీ ఆఫీసర్(లా 2, కంపెనీ సెక్రటరీ 1, హెచ్ ఆర్ 3, ఫైనాXన్స 3), సూపర్‌వైజర్ (సేఫ్టీ) 1
అర్హత: పోస్టును అనుసరించి ఎంబిబిఎస్/ డిగ్రీ(లా)/(గ్రాడ్యుయేషX ఇX కంపెనీ సెక్రటరీ/ (పీజీ/ పీజీ డిప్లొమా)(మేనేజ్‌మెంట్) / ఎంబిఏ/ పీజీ(సోషల్ వర్క్ - పర్సనల్ మేనేజ్‌మెంట్ & ఇండస్ట్రియల్ రిలేషXన్స / హ్యూమX రిసోర్స్ & ఆర్గనైజేషనల్ డెవలప్‌మెంట్)/ సీఏ/ డిప్లొమా(సివిల్/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ పవర్ సిస్టమ్స్ & హై ఓల్టేజ్/ పవర్ ఇంజనీరింగ్/ మెకానికల్/ ఇండస్ట్రియల్ సేఫ్టీ) పూర్తిచేసి ఉండాలి.
వయసు: జూలై 31 నాటికి 30 నుంచి 33 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
రాత పరీక్ష కేంద్రాలు: భోపాల్, ఢిల్లీ
రిజిస్ట్రేషన్ ఫీజు: రూ.500
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 22
వెబ్‌సైట్: www.nhdcindia.com

బస్సుల ఢీ : నలుగురికి గాయాలు



పలమనేరు : మొగిలి ఘాట్ రోడ్డులో దొరచెరువు వద్ద గురువారం ఉదయం రెండు బస్సులు ఢీకొనడంతో నలుగురు ప్రయాణీకులు గాయపడ్డారు. చిక్‌బళ్లాపురం నుంచి తిరుపతి వెళ్తున్న కేఎస్‌ఆర్టీసీ బస్సు, పలమనేరు వస్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. గాయపడిన నలుగురిని 108 వాహనంలో పలమనేరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

ఘనంగా యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం



పలమనేరు : యూటీఎఫ్ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం పట్టణంలోని డివిజనX కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయం వద్ద యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సోమచంద్రారెడ్డి పతాకావిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యా రంగంలో తీసుకొస్తున్న మార్పులు విద్యారంగానికే ప్రమాదంగా సంక్రమిస్తున్నాయని, దీన్ని ఎదుర్కోవడానికి అన్ని వర్గాలు సంఘటితం కావాలన్నారు. ప్రభుత్వ విద్యా రంగాన్ని పరిరక్షించడానికి యూటీఎఫ్ కార్యకర్తలు పునరంకితం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శులు ప్రకాష్, సుధాకర్ రెడ్డి, జీవీ రమణ, గురుమూర్తి శెట్టి, కృష్ణమూర్తి, వేమచంద్రారెడ్డి, విజయ్‌కుమార్, దయానంద, ప్రసన్నకుమార్, ఆంజప్ప, నాగభూషణం పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శంకరంబాడి అమరజీవి

పలమనేరు : ఆంధ్రప్రదేశX రాష్ట్ర గీతం మా తెలుగు తల్లికి మల్లెపూదండ గేయ రచయిత శంకరంబాడి సుందరాచారి అమరజీవి అని పలమనేరు తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షుడు తులసినాథం నాయుడు పేర్కొన్నారు. గురువారం శంకరంబాడి సుందరాచారి జయంతిని పురస్కరించుకొని స్థానిక శాఖా గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ శంకరంబాడి చిత్తూరు జిల్లాకు చెందిన వ్యక్తి కావడం మనందరికీ గర్వకారణమన్నారు. రాష్ట్రంలోని నదులు, పుణ్య స్థలాలు, ప్రముఖ వ్యక్తులు, చారిత్రక విశేషాలన్నింటిని కలిపి మా తెలుగుతల్లికి గేయాన్ని రచించారన్నారు. ఎన్నో రచనలు చేసి తెలుగు భాషను సుసంపన్నం చేశారన్నారు. కార్యక్రమంలో మొహిద్దీనX , వేణుగోపాల్, నందగోపాల్, బాలసుబ్రహ్మణ్యం, సుదర్శనాచారి, గ్రంథాలయాధికారి హేమంతX కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ షాపుల తనిఖీ



పలమనేరు : పట్టణంలోని మెడికల్ షాపులను గురువారం డ్రగ్ ఇనX స్పెక్టర్ రీతు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా దుకాణంలో దుకాణ దారుడి లైసెన్సు, మందులను పరిశీలించారు. డీఐ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు సమాచారం తెలుసుకొని కొన్ని మెడికల్ షాపులు మూసి వేశారు. ప్రభుత్వ నిబంధనలు పాటించకపోయినా, నిబంధనలు ఉల్లఘించినా మెడికల్ షాపులపై చర్యలు తీసుకుంటామని దుకాణ దారులను హెచ్చరించారు.

విద్యార్థుల ప్రదర్శన



పలమనేరు : ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏఐఎస్‌ఎఫ్, రాయలసీమ విద్యార్థి సంఘం విద్యార్థులు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాల మూసి వేతలను నిలిపి వేయాలని, పెరిగిన నిత్యావసర సరుకులకు అనుగుణంగా మెస్ ఛార్జీలు, స్కాలర్ షిప్‌లు పెంచాలని, జీవో 14 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘ నాయకులు నగరం బాలాజీ, పార్థసారథి, మధు, నటరాజ్, గిరి, మోహనX తదితరులు పాల్గొన్నారు.

మహిళలను లక్షాధికారులను చేయడమే లక్ష్యం

సప్తగిరి గ్రామీణ బ్యాంకు జనరల్ మేనేజర్ మాణిక్యంశెట్టి

పలమనేరు : డ్వాక్రా మహిళలందరినీ లక్షాధికారులను చేయడమే సప్తగిరి గ్రామీణ బ్యాంకు లక్ష్యంగా పెట్టుకుందని రీజనల్ మేనేజర్ మాణిక్యంశెట్టి పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని మున్సిపల్ సమావేశ మందిరంలో సప్తగిరి గ్రామీణ బ్యాంకు మెగా రుణమేళాను నిర్వహించింది. కొలమాసనపల్లె, పత్తికొండ, పలమనేరు కొత్తపేట, పాతపేట సప్తగిరి గ్రామీణ బ్యాంకు పరిధిలోని స్వయం సహాయక మహిళా సంఘాలకు రూ.5 కోట్ల రుణాన్ని మాణిక్యంశెట్టి అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మహిళా సంఘాలనుద్దేశించి ఆయన మాట్లాడుతూ గతంలో ఒక్కొక్క స్వయం సహాయక సంఘానికి రూ.50 వేలు రుణ సౌకర్యం అందిస్తుండగా నేడు రూ.10 లక్షల మేరకు రుణ సౌకర్యం అందిస్తున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా 40 వేల స్వయం సహాయక సంఘాలుండగా అందులో 27 వేల స్వయం సహాయక సంఘాలకు సప్తగిరి గ్రామీణ బ్యాంకు రుణ సౌకర్యం కల్పిస్తోందన్నారు. తీసుకున్న రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని, సకాలంలో తీసుకున్న రుణాన్ని తిరిగి చెల్లించినప్పుడే మళ్లీ రుణాన్ని పొందే అవకాశం ఉంటుందన్నారు. మహిళా సంఘాలు తీసుకున్న రుణం తిరిగి చెల్లించడంతో పాటు ప్రతి మహిళా పొదుపుపై కూడా దృష్టి ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పై నాలుగు బ్యాంకుల మేనేజర్లు విజయ్‌కుమార్, యోగి, సంపూర్ణరావు, మెప్మా టీఎంసీ మధుసూదనX రెడ్డి పాల్గొన్నారు.



మహిళా సంఘాలకు రూ.5 కోట్ల చెక్కు అందజేస్తున్న సప్తగిరి గ్రామీణ బ్యాంకు జనరల్ మేనేజర్

రైతు సమస్యలకు తక్షణ పరిష్కారం

పలమనేరు రూరల్ : రైతుల కోసం రెవెన్యూ శాఖ గ్రామ సభలో అధికారులు రైతుల సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. పలమనేరు మండలం జగమర్లలో గ్రామసభను గురువారం ప్రారంభించారు. ఈ సభలో రైతుల సమస్యలను తహసీల్దార్ శ్రీనివాసులు బృందం అక్కడికక్కడే పరిష్కరించారు. ఐదుగురి ఏనుగుల బాధిత రైతులకు రూ.20 వేలు పంట నష్టపరిహారానికి మంజూరు చేశారు. ఇద్దరు రైతులకు పాసు పుస్తకాలను మంజూరు చేశారు. ముగ్గురు రైతులకు డీకేటీ పట్టాలు మంజూరు చేయడానికి జిల్లా అధికారులకు నివేదికలు పంపినట్లు తహసీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జగమర్ల సర్పంచు, పంచాయితీ సెక్రటరీ, వెలుగు, డ్వామా, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

గంగవరం : రెతులెదుర్కొంటున్న భూ సమస్యల పరిష్కారానికి రైతు సేవలో రెవెన్యూ శాఖ అనే కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, రైతుల భూ సమస్యల పరిష్కారినికి ఇది మంచి అవకాశమని తహసీల్దార్ నాగయ్య పేర్కొన్నారు. గురువారం మండలంలోని కొత్తపల్లెలో గ్రామసభ జరిగింది. తహసీల్దార్ మాట్లాడుతూ రైతులు తమ భూములకు సంబంధించి పట్టాదారు పాసు పుస్తకాలు పొందాలన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ తాసీనా, వీఆర్వో కృష్ణమనాయుడు, సర్వేయర్లు, వీఆర్ఏలు, రైతులు పాల్గొన్నారు.



పలమనేరు మండలం జగమర్లలో గ్రామసభ నిర్వహిస్తున్న అధికారులు

పెద్దపంజాణి : మండలంలోని శివాడిలో రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం రైతు సేవలో రెవెన్యూ అనే కార్యక్రమాన్ని తహసీల్దార్ సురేంద్ర గురువారం ప్రారంభించారు. చిన్నచిన్న సమస్యల పరిష్కారం కోసం మారుమూల గ్రామాల నుండి రావడం బాధాకరంగా ఉండడంతో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టామన్నారు. ప్రతి పంచాయతీ కేంద్రంలో రెవెన్యూ సమస్యల పరిష్కార వేదికలు ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ఆయనతోపాటు ఎంపీపీ మురళీకృష్ణ, ఎంపీడీవో వెంకటరత్నం పాల్గొన్నారు.

గౌడ, ఈడిగ సమస్యలపై చైర్మనX కు వినతి



బంగారుపాళ్యం : రాష్ట్ర గౌడ సంఘం అధ్యక్షుడు బుస్సా నాగరాజుగౌడ్ ఆధ్వర్యంలో సంఘ నాయకులు రాజధాని అమరావతిలో గురువారం గౌడ ఈడిగ కార్పొరేషనX అధ్యక్షుడు తాతా జయప్రకాష్‌ను కలసి వినతిపత్రం ఇచ్చారు. కార్పొరేషనX కార్యాలయంలో గురువారం సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. రాజధానిలో గౌడ, ఈడిగ కులాల విద్యార్థులకు వసతి గృహం ఏర్పాటు, ఆధునిక పద్ధతుల్లో కల్లు దుకాణాలు, విక్రయాలు జరిపే విధంగా చర్యలు తీసుకోనున్నట్లు, తాటి బెల్లంను తయారు చేసి ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోనున్నట్లు, ప్రతి జిల్లా కేంద్రంలో వసతి గృహాన్ని ఏర్పాటు చేయాలని సభ్యులు తీర్మానించి ఆమోదించినట్లు నాగరాజు గౌడ్ తెలిపారు. జిల్లా నాయకులు మురళీగౌడ్, రెడ్డెప్పగౌడ్ చైర్మనX ను కలిశారు.

చంద్రన్న రైతు క్షేత్రాల సందర్శన

గంగవరం : మండలంలో పలు గ్రామాల్లో ఉన్న చంద్రన్న రైతు క్షేత్రాలను గురువారం వ్యవసాయ శాఖ డీడీఏ భగవతX స్వరూప్ పరిశీలించారు. వేరుశనగ పంట ప్రదర్శనా క్షేత్రాలను సందర్శించి రైతుల స్పందన అడిగి తెలుసుకున్నారు. రైతులు చంద్రన్న రైతు క్షేత్రాల ద్వారా తమకు అందుతున్న సాంకేతిక సలహాలు, రాయితీలు ప్రభుత్వ పథకాలను వివరించారు. చంద్రన్న రైతు క్షేత్రాలు తమకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని రైతులు డీడీఏ వద్ద సంతృప్తి వ్యక్తం చేశారు. డీడీఏ మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు అందిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకొని వ్యవసాయంలో ఖర్చులు తగ్గించుకొని అధిక దిగుబడి సాధించుకునేందుకు వ్యవసాయాధికారుల సలహాలు, సూచనలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పుంగనూరు ఏడీఏ శివకుమార్, ఏవో గీతకుమారి, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీడీఏ భగవతX స్వరూప్

గురుకుల విద్యార్థినులకు ఎమ్మార్ వ్యాక్సినX

పలమనేరు : పట్టణ సమీపంలోని గురుకుల పాఠశాలలో గురువారం 474 మంది విద్యార్థినులకు తట్టు, రూబెల్లా టీకాలు వేశారు. కొలమాసనపల్లె వైద్యాధికారి డాక్టర్ మల్లికార్జున రెడ్డి ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేసి టీకా వేయించారు. కార్యక్రమంలో ఇనX చార్జి ప్రిన్సిపాల్ మాధవీలత, సూపర్‌వైజర్ లక్ష్మీపతి, ఆరోగ్య కార్యకర్తలు కామాక్షి, సజాత, శ్రీదేవి, సంధ్య, అంగనX వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పంటలపై ఏనుగుల దాడి



గంగవరం : మండలంలోని గాంధీనగర్‌లో బుధవారం రాత్రి ఏనుగులు దాడి చేసి పలు పంటలను నష్టం పర్చాయి. గ్రామానికి చెందిన సుశీలమ్మ, మరో ఇద్దరు రైతులకు చెందిన చెరకు, వరి, టమోటా, బీనXస్, టెంకాయ చెట్లపై దాడి చేసి తీవ్రంగా నష్టపరిచాయి. రెండు రోజుల క్రితం ఇదే గ్రామంలో ఏనుగులదాడిలో గ్రామానికి చెందిన నలుగురు రైతుల పంటలను ధ్వంసం చేశాయి. తీవ్రంగా నష్టపోయిన తమకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని రైతులు కోరుతున్నారు.

కంటి అద్దాల పంపిణీ

రామకుప్పం : గతంలో చెన్నై శంకర్ నేత్రాలయ, ఎన్టీఆర్ ట్రస్ట్, రామకుప్పం సుబ్రమణ్యాలయం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన కంటి వైద్య శిబిరంలో ఆపరేషన్లు చేయించుకున్న 115 మందికి గురువారం ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టీడీపీ మండలాధ్యక్షుడు ఆంజినేయరెడ్డి, జడ్పీటీసీ మునస్వామి మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామాల్లో 104 వాహనం ద్వారా వైద్య సేవలు అందిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సీతాపతి, చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేఈసీలో ముగిసిన సదస్సు



కుప్పం: కుప్పం ఇంజినీరింగు కళాశాలలో రెండు రోజులపాటు నిర్వహించిన జాతీయ సదస్సు బుధవారం ముగిసింది. ఈసీఈ విభాగంలో మెటలాబ్ అనే సాఫ్ట్‌వేర్‌పై ఈ సదస్సు జరిగింది. హైదరాబాదుకు చెందిన క్రాప్రికట్ టెక్నాలజీస్ సంస్థ సాంకేతిక నిపుణుడు ప్రేమ్‌కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మెటలాబ్ సాఫ్ట్‌వేర్ వినియోగం, లాభాల గురించి విద్యార్థులకు వివరించారు. ఈసీఈ విభాగాధిపతి కోదండరామయ్య మాట్లాడుతూ ఇటువంటి సదస్సుల వల్ల విద్యార్థుల విజ్ఞానం విస్తరించుకునేందుకు అవకాశం కలుగుతుందని చెప్పారు.

వినాయక చవితి ఉత్సవాలకు
అనుమతి తప్పనిసరి

- సీఐ రాజశేఖర్

కుప్పం: వినాయక చవితి ఉత్సవాలకు ఉత్సవ కమిటీలు ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సీఐ రాజశేఖర్ అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలకు ఇంకా పదిహేను రోజులదాకా సమయమున్నా, పట్టణంలో సాగుతున్న రోడ్ల విస్తరణ పనులను దృష్టిలో ఉంచుకుని ముందుగానే హెచ్చరికలు చేయాల్సి వస్తోందన్నారు. ప్రధాన రోడ్లు రెండూ దాదాపు మూసివేతలో ఉన్నాయని చెప్పారు. ట్రాఫిక్‌ను మళ్లించామని, అయినా తరచూ ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. ఉత్సవ కమిటీలు ముందుగా తమ పేర్లను స్థానిక పోలీసు స్టేషన్లలో నమోదు చేసుకోవాలని సూచించారు. పోలీసులు అనుమతించిన చోటనే విగ్రహాలు ఏర్పాటు చేయాలన్నారు.

ఆదివాసీల అభివృద్ధికి కృషి చేయండి



మానవహారంగా ఏర్పడిన ఆదివాసీ నేతలు, విద్యార్థులు

రామకుప్పం : ఆదివాసీల అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేయాలని పలువురు గిరిజన నేతలు పేర్కొన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం రామకుప్పంలో గిరిజన హక్కుల సాధన సమితి నేతలు, విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం పోలీస్‌స్టేషన్ సర్కిల్‌లో మానవహారంగా ఏర్పడ్డారు. ఈ సందర్భంగా గిరిజన నేతలు మాట్లాడుతూ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఆదివాసీల అభివృద్ధి పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నాయన్నారు. ఇప్పటికైనా పాలకులు స్పందించి ఆదివాసీలను కేవలం ఓటు బ్యాంకుగానే పరిగణించకుండా, ఆదివాసీల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి గిరిజన నేతలను ఎమ్మెల్సీగా ఎంపిక చేసి గిరిజన శాఖా మంత్రిగా అవకాశం కల్పించాలని, గిరిజన కార్పొరేషన్ చైర్మన్, సభ్యుల నియామకాన్ని వెంటనే చేపట్టాలని డిమాండు చేశారు. కార్యక్రమంలో గిరిజనుల హక్కు సాధన వేదిక, రాష్ట్ర అధ్యక్షప్రధాన కార్యదర్శులు భాస్కర్ నాయక్, మోహన్ నాయక్, యువజన నేత సూర్యనాయక్, బాస్ నేతలు సతీష్, గణేష్, వెంకటేష్ నాయక్, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ విద్యార్థి సంఘాల నేత చంద్రబాబునాయక్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

సబ్ కలెక్టర్ వెట్రిశెల్వి

కుప్పం రూరల్: కుప్పం నియోజకవర్గంలో అభివృద్ధి పనులు శరవేగంగా పూర్తి చేయాలని మదనపల్లె సబ్ కలెక్టర్ వెట్రిశెల్వి అన్నారు. గురువారం కుప్పం మండలం వడ్డిపల్లె వద్ద మినీ స్టేడియం పనులను ఆమె పరిశీలించారు. నాణ్యతగా నిర్మించాలని కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ సారి సీఎం కుప్పం పర్యటనకు వచ్చేలోగా మినీ స్టేడియం పనులు పూర్తి అయి ఉండాలని చెప్పారు. అక్కడ నుంచి సబ్ కలెక్టర్ వెట్రి శెల్వి బంగానత్తం వద్ద రూ. 5 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న హార్టికల్చర్ హబ్‌ను పరిశీలించారు. హబ్ నిర్మాణ పనులు ఆలస్యం కాకుండా కాంట్రాక్టర్లు, టెక్నికల్ ఇంజనీర్లు, సంబంధిత అధికారులు పూర్తయ్యే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. గ్రామసభలు నిర్వహించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆమె తహసీల్దార్ మునినారాయణకు సూచించారు. కార్యక్రమంలో హార్టికల్చర్ హబ్ ఇంజనీర్లు, సర్పంచ్ లు, కుప్పం ఉద్యానశాఖాధికారి హరేంద్ర పాల్గొన్నారు.

లంచం అడిగితే ఫిర్యాదు చేయండి

మదనపల్లె సబ్ కలెక్టర్ వెట్రిశెల్వి



అంగనావాల కొత్తూరుతో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ వెట్రిశెల్వి

కుప్పం రూరల్ : ఏ అధికారి అయినా లంచం అడిగితే తనకు ఫిర్యాదు చేయాలని సబ్ కలెక్టర్ వెట్రిశెల్వి అన్నారు. కుప్పం మండలం కమతమూరులో పల్లె నిద్రలో భాగంగా ఆమె రాత్రి 9 గంటలకు ఇక్కడికి వచ్చారు. ఏమైనా సమస్యలుంటే చెప్పండని గ్రామస్థులను అడిగారు. చెరువులోని కుప్పం పట్టణం చెత్తచెదారాలు వేస్తున్నారని చెప్పగా సర్పంచ్, సెక్రటరీ వద్ద తాను మాట్లాడతానని ఆమె పేర్కొన్నారు. డంపింగ్ యార్డు నిర్మించి చెత్తాచెదారాలను శుభ్రపరచి రైతులు ఎరువులు తయారు చేసి పంటలకు వాడుకునే విధంగా ఏర్పాటు చేస్తానన్నారు. ప్రతి ఇంటా మరుగుదొడ్లు నిర్మించుకోవాలని సూచించారు. మరుగుదొడ్లు కొందరు నిర్మించుకున్నా ఇంత వరకు బిల్లులు చెల్లించలేదని ప్రజలు ఆమెకు చెప్పారు. త్వరలో అందరికీ బిల్లులు మంజూరు చేసే విధంగా చర్యలు చేపడతామన్నారు. కార్యక్రమంలో తహసీల్దారు మునినారాయణ, ఎంపీడీవో రామచంద్ర, ఆర్ఐ ప్రకాష్, రమేష్, పంచాయతీ సెక్రటరీలు, గ్రామ పెద్దలు, అన్నీ శాఖాధికారుల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

రెండు గ్రామాల సందర్శన

గుడుపల్లె : మండల పరిధిలోని పోగురుపల్లె, దాసిమానిపల్లె గ్రామాల్లో మదనపల్లె సబ్ కలెక్టర్ వెట్రిశెల్వి గురువారం పర్యటించారు. దాసిమానిపల్లె ఆరోగ్య ఉపకేంద్రానికి వెళ్లి వైద్య సేవల గురించి ఏఎన్ఎంలను అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. తర్వాత అంగనావాల కొత్తూరులో రైతు సేవలో రెవెన్యూ శాఖ గ్రామసభలో పాల్గొన్నారు. గ్రామంలో ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. పాసుపుస్తకం కోసం దరఖాస్తు చేసుకున్నా ఇవ్వలేదని పలువురు ఫిర్యాదు చేశారు. ఆన్‌లైన్‌లో భూ తప్పిదాలు ఉన్నాయని, అధికారులు స్పందించడం లేదని ఫిర్యాదు చేశారు. అధికారులు త్వరలోనే పరిష్కరిస్తారని రైతులకు సబ్‌కలెక్టర్ చెప్పారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఆనంద్‌కుమార్, డీటీ మోహన్ రాజ్, ఆర్ఐలు, వీఆర్వోలు పాల్గొన్నారు.

విద్యారంగం ప్రైవేటీకరణను ఆపాలి



కుప్పం: ప్రభుత్వాలు విద్యారంగం ప్రైవేటీకరణ ప్రయత్నాలను ఆపాలని ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షుడు పి.అనిల్‌కుమార్ డిమాండు చేశారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్రవ్యాప్త పిలుపుమేరకు గురువారం కుప్పం పట్టణంలోని ప్రభుత్వ ఎంఎఫ్‌సీ జూనియర్, డిగ్రీ కళాశాలలు, పాలిటెక్నిక్ కళాశాల, కొన్ని ప్రభుత్వ పాఠశాలల బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా అనిల్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాల మూసివేతను ఆపాలన్నారు. ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు ఇవ్వాలని, మాతృభాషలో విద్యాబోధన కనసాగించాలని, పెండింగు స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలని, కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి హరి, రాజేంద్ర, రాజేంద్ర, శివప్ప, బాలాజీ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

శాంతిపురం : శాంతిపురం ఆరోగ్య కేంద్రంలో గురువారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. జిల్లా అంధత్వ నివారణ సంస్థ సహకారంతో విజలాపురం ధార్మిక సేవ సమితి ఆధ్వర్యంలో కుప్పం పీఈఎస్ ఆసుపత్రి వారు కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరానికి 60 మంది కంటి రోగులు హాజరై చికిత్సలు చేసుకున్నారు. రోగులను పరిశీలించిన వైద్యులు 11 మందికి కంటి శస్త్ర చికిత్సలు అవసరమని తెలిపారు. వారందరికీ పీఈఎస్ ఆసుపత్రిలో ఉచితంగా ఆపరేషన్ చేయనున్నట్లు పీఈఎస్ యాజమాన్యం తెలిపింది. రోగులకు ఉచిత భోజన సదుపాయాన్ని విజలాపురం ధార్మిక సేవా సమితి అధ్యక్షుడు మహేష్ రెడ్డి ఏర్పాటు చేశారు.

భూ సమస్యల పరిష్కారానికే
'రైతు సేవలో రెవెన్యూ' కార్యక్రమం

శాంతిపురం : రైతుల భూసమస్యల పరిష్కారానికే రైతు సేవలో రెవెన్యూ శాఖ అనే కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని తహసీల్దార్ శ్రీనివాసులు అన్నారు. గురువారం నల్లరాళ్లపల్లెలో గ్రామసభ నిర్వహించారు. రైతులు భారీ స్థాయిలో వచ్చి భూములకు సంబంధించిన పట్టాదారు పాసు పుస్తకాలు చేయించుకున్నారు. అలాగే డీకేటీ భూములకు పాసుపుస్తకాలు అందించాలని తహసీల్దార్ శ్రీనివాసులుకు వినతులు ఇచ్చారు. వినతులు స్వీకరించిన ఆయన ప్రభుత్వంతో మాట్లాడి పట్టాదారు పాసుపుస్తకాలు అందించేందుకు తగు చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామానికి సంబంధించిన చెరువు ఆక్రమణకు గురైందని రైతులు విన్నవించుకోవడంతో అప్పటికప్పుడే చెరువును సర్వే చేయించి సరిహద్దును గుర్తించారు. రైతులు విన్నవించుకున్న సమస్యల్లో 90 శాతం సమస్యలు పరిష్కరించినట్లు తహసీల్దార్ తెలిపారు.

ముగిసిన రాఘవేంద్రస్వామి ఆరాధనోత్సవాలు

బైరెడ్డిపల్లె : తీర్థం గ్రామంలో రాఘవేంద్రస్వామి ఆలయంలో జరుగుతున్న ఆరాధనోత్సవాలు గురువారం ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా రాఘవేంద్రస్వామి బృందావనానికి విశేషాలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భక్తులు భజనలు చేశారు. గురురాజా సేవా సమితి అధ్యక్షులు మురళీధర్ రావు, గురురాజారావు, శ్రీనివాసమూర్తి, గోపాల్ రావు, సుందరేష్, రమేష్, లక్ష్మీనారాయణ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

సమన్వయంతో ముందుకెళ్లండి

రామకుప్పం : మండలంలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఎంపీపీ హేమలతరెడ్డి కోరారు. గురువారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణం, ఎన్టీఆర్ గృహ నిర్మాణాల పనులు ఆశించిన స్థాయిలో జరగడం లేదన్నారు. అనంతరం జడ్పీటీసీ మునస్వామి, టీడీపీ మండలాధ్యక్షుడు ఆంజినేయరెడ్డి మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ప్రజాభివృద్ధి పనుల్ని వేగవంతం చేసి, సకాలంలో పూర్తయ్యేలా చూడాలన్నారు. జనావాసాలు, రోడ్ల పక్కన కల్లు దుకాణాలు ఉండడం పట్ల ఎంపీటీసీ నాగభూషణం, ఏఎంసీ డైరెక్టర్ కృష్ణానాయక్‌లు ఆవేదన వ్యక్తం చేశారు. పంద్యాలమడుగులో చెరువుల అభివృద్ధి పనులు మంజూరు కాకపోవడం పట్ల ఎంపీటీసీ శ్రీనివాసులుగౌడు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎంపీడీవో శివప్రసాద్, డిప్యూటీ తహసీల్దార్ కృష్ణప్ప, సీడీపీఎంఎస్ చైర్మన్ వరలక్ష్మమ్మ, రెస్కో డైరెక్టర్లు సీతాపతి, రామమూర్తి, ఏఎంసీ డైరెక్టర్లు కృష్ణానాయక్, రామకృష్ణప్ప పాల్గొన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 2, 6



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): పిల్లల విద్యా విషయాల్లో శుభపరిణామాలు సంభవం. విదేశీ ప్రయాణాల కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రియతముల నుంచి ముఖ్యమైన సమాచారం అందుకుంటారు.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): గృహరుణాలు మంజూరవుతాయి. సమావేశాలు, శుభకార్యాలకు ఏర్పాట్లు చేస్తారు. బంధుమిత్రుల కలయికతో ఇల్లు సందడిగా వుంటుంది. ఆర్థిక విషయాల్లో కుటుంబ సభ్యుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.



మిథునరాశి: (మే21-జూన్21): ప్రభుత్వ ఉద్యోగులు, రాజకీయ రంగానికి చెందిన వారికి ముఖ్య సమాచారం అందుతుంది. ప్రముఖుల సహకారంతో విద్యా సంస్థల్లో ప్రవేశం అందుకుంటారు. ఇంటర్వ్యూలలో నిరాశ తప్పకపోవచ్చు.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ప్రణాళిక లోపించడం వల్ల ఆర్థిక విషయాల్లో అంచనాలు తప్పుతాయి. విద్య, కళలు, న్యాయ, బోధన, రక్షణ రంగాల వారికి కొంత వరకు ఆర్థికంగా ప్రోత్సాహకరం. చర్చలు, ప్రయాణాలకు అనుకూలం.



సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): ఆస్పత్రి ఖర్చులు అంచనాలు మించుతాయి. బీమా, గ్రాట్యుటీ, పింఛన్ , మ్యూచువల్ ఫండ్ వ్యవహారాలపై దృష్టి సారిస్తారు. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. గతం నెమరవేసుకుంటారు.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సమావేశాలు, వేడుకల్లో ప్రముఖులను కలుసుకుంటారు. శ్రీవారు, శ్రీమతితో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. ప్రత్యర్థులపై ఒక కన్నేసి ఉంచాలి. భాగస్వామి వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఆస్పత్రులు, హోటల్, కేటరింగ్ రంగాలకు చెందిన వారు ఆర్థిక విషయల్లో నిదానం పాటించాలి. సహోద్యోగులో ఆర్థిక విషయాలో చర్చకు వస్తాయి. వృత్తిపరమైన సమావేశాలు, శిక్షణా కార్యక్రమాల్లో పాల్గొంటారు.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి విద్యా కోర్సుల్లో చేరేందుకు పెద్దల సహకారం అందుకుంటారు. ఆర్థిక విషయాల్లో లక్ష్యాలు సాధిస్తారు. సృజనాత్మక ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. చిన్నారులు, ప్రియతముల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): కుటుంబ వ్యవహారాల్లో అంచనాలు తప్పే అవకాశం వుంది. బదిలీలు, మార్పుల కోసం చేసే ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతాయి. కుటుంబ సభ్యుల వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. సమావేశాలు ఫలిస్తాయి.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): విలువైన పత్రాలు అందుకుంటారు. నిధుల సర్దుబాటుకు సంబంధించిన చర్చలు, ప్రయాణాలు ఫలిస్తాయి.ఆర్థిక విషయాల్లో సోదరీసోదరుల సహకారం అందుకుంటారు. సన్నిహితుల ఆరోగ్యం కలవరపెడుతుంది.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పందాలు, పోటీలు, స్పెక్యులేషన్లలో ఆచితూచి వ్యవహరించాలి. శ్రీవారు, శ్రీమతి కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. బంధుమిత్రుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఆస్పత్రులు, పరిశ్రమలు, వ్యవసాయ రంగాల వారు లక్ష్య సాధన కోసం అధికంగా శ్రమించాలి. ఆహార నియమాలు పాటిస్తారు. వృత్తి, వ్యాపారాల్లో లక్ష్య సాధనపై దృష్టి కేంద్రీకరిస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ఫీల్డ్ రిలేషన్‌షిప్ ఆఫీసర్ ఉద్యోగాలకు నేడు ఇంటర్వ్యూలు

తిరుపతి (టీటీడీ): ఫైనాన్స్ స్కాన్ ఫైనాన్స్ బ్యాంక్‌లో ఫీల్డ్ రిలేషన్ షిప్ ఆఫీసర్ ఉద్యోగాల భర్తీకి శుక్రవారం ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్‌డీసీ) ప్రాజెక్టు మేనేజర్ ఆర్.లోకనాథం ఓ ప్రకటనలో తెలిపారు. చిత్తూరు, తిరుపతి, మదనపల్లె, నెల్లూరులో 25 పోస్టుల భర్తీకి ఇంటర్, డిగ్రీ చదివిన పురుష అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరు కావాలని పేర్కొన్నారు. ఎంపికైన వారికి రూ.10వేల నుంచి రూ.15వేలు వరకు వేతనం ఉంటుందని, మరిన్ని వివరాలకు ఏపీఎస్ఎస్‌డీసీ సెల్ ఫోన్ నెం.9966343255, 7997008877లను సంప్రదించాలని లోకనాథం సూచించారు.

శ్రీవారి హుండీ ఆదాయం రూ.3.67 కోట్లు

ఆంధ్రజ్యోతి, తిరుమల : శ్రీవారికి హుండీ ద్వారా రూ.3.67కోట్లు ఆదాయం లభించింది. బుధవారం వచ్చిన కానుకలను గురువారం లెక్కించగా ఈ మేరకు ఆదాయం సమకూరిందని అధికారులు ప్రకటించారు. అలాగే టీటీడీ ఆధ్వర్యంలో నడుస్తున్న వివిధ పథకాలకు గురువారం పలువురు దాతలు రూ.22 లక్షలు వితరణ చేశారు. నిత్యాన్న ప్రసాదానికి రూ.10 లక్షలు, గో సంరక్షణకు రూ.లక్ష, వేదపరిరక్షణకు రూ.లక్ష, విద్యాదానానికి రూ.10 లక్షలు అందజేశారు.

ప్రశాంతంగా పద్మావతి వర్సిటీ రీసెట్

తిరుపతి (విశ్వవిద్యాలయాలు): పద్మావతి వర్సిటీలో పీహెచ్ డీ ప్రవేశ పరీక్షలు గురువారం ప్రశాంతంగా జరిగాయి. ఉదయం 10.30 నుంచి ఒంటిగంట వరకూ, మధ్యాహ్నం 2 నుంచి 4 వరకూ రెండు దశలుగా పరీక్షలు నిర్వహించారు. పరీక్షలకు 400 మంది హాజరయ్యారని వర్సిటీ డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స (డీవోఏ) డైరెక్టర్ ప్రొఫెసర్ కళారాణి తెలిపారు.

మార్కెట్ ధరలు

తిరుపతి బులియన్

24 క్యారెట్ల అపరంజి	**బంగారు**
10గ్రాముల ధర	రూ.29,900
22 క్యారెట్ల ఆర్నమెంటు	**బంగారు**
గ్రాము ధర	రూ.2,756
రిటైల్ వెండి గ్రాము ధర	రూ.41.90


మదనపల్లెలో

పట్టుగూళ్ల ధరలు

కనిష్ఠం	330.25
గరిష్ఠం	419.10
సగటు	381.63

టమోటా ధరలు

మొదటి రకం	
కనిష్ఠం	32.00
గరిష్ఠం	44.00
రెండో రకం	
కనిష్ఠం	18.00
గరిష్ఠం	30.00



కోడిగుడ్లు (నెక్)

రైతు గేటు ధర-చిత్తూరు (వందగుడ్లు)	375.00
చెన్నై	: 382.00

ఓటర్ల జాబితాలో యువరక్తం

- జిల్లాలో కొత్తగా 44,119 మందికి అవకాశం
- 17089 ఓటర్లు 19 ఏళ్ళలోపున్న వారే
- పలు కారణాలతో 78,138 ఓట్ల తొలగింపు
- సెప్టెంబర్ 1న తుది జాబితా ప్రకటన

చిత్తూరు కలెక్టరేట్: జిల్లాలో 44,119 మంది కొత్త ఓటర్లుగా నమోదు చేయించుకున్నారు. ఓటర్ల జాబితా ప్రక్షాళన లక్ష్యంగా ఈ ఏడాది జూలై 1 నుంచి ఎన్నికల సంఘం ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ మేరకు వచ్చే ఏడాదికి తుది ఓటర్ల జాబితాను సిద్ధం చేయాల్సి ఉంది. ఇందులో భాగంగానే ముందస్తుగా బోగస్ ఓటర్ల ఏరివేత, తప్పొప్పులు సరిదిద్దడంపై దృష్టి సారించింది. ఈ మేరు గత నెల 1 నుంచి 3613 పోలింగ్ కేంద్రాల పరిధిలో ఇంటింటి పరిశీలన కార్యక్రమం నిర్వహించి అదేనెల 31తో పూర్తి చేశారు. బూత్‌స్థాయి అధికారులు పర్యటించి ఓటరు జాబితాలో పేర్లున్న ఓటర్లు ఆ ఇళ్లలో ఉన్నారా? లేదా? మృతిచెందారా? వలస వెళ్ళారా? అన్న విషయమై నమోదు చేశారు. 2017 జాబితా మేరకు జిల్లాలో 18 ఏళ్లు నిండిన యువత 1,65,864 మంది ఉన్నారు. వీరందరినీ ఓటర్ల జాబితాలో చేర్చేందుకు అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేయగా, కొత్తగా 44,119 మంది చేరారు. గతంలో ఉన్న వాటిలో పలు కారణాలతో తొలగించిన ఓట్లు పోను 78138 మంది మిగిలారు. మొత్తం మీద ఓటర్ల జాబితాలో 18-19 ఏళ్లున్న వారు 17,089 మంది ఉన్నారు. వీరిలో 9281 మంది యువకులు, 7808 మంది యువతులు ఉన్నారు. ఆన్‌లైన్ ద్వారా 3618 మంది, తహసీల్దార్ కార్యాలయాల్లో నేరుగా దరఖాస్తులు అందజేసి 13,471 మంది పేర్లు నమోదు చేసుకున్నారు. 18-19 ఏళ్ళకు పైబడిన వారు 27,030 మంది ఓటర్లుగా నమోదయ్యారు. 22,234 మృతుల పేర్లు తొలగించగా, వలస వెళ్ళిన వారు 45,323 మందిగా ఉన్నారు. రెండు చోట్ల పేర్లున్న 10,581 మంది పేర్లనూ తొలగించారు. ఫారం-8 కింద 7727 మంది పేర్ల మార్పులు చేయించుకోగా, 8(ఎ) ఫారం ద్వారా 2108 మంది ఓట్ల బదిలీ జరిగింది. మార్పు చేర్పులు, తొలగించిన ఓట్లు పోను ఈనెల ఒకటోతేదీ నాటికి జిల్లాలో ఓటర్ల సంఖ్య 29,88, 619కి చేరింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు 19,02,750 మంది తమ మొబైల్ నెంబర్లను అనుసంధానం చేసుకోగా, ఇంకా 10 లక్షల మంది దూరంగా ఉన్నారు. ఈనెల 1 నుంచి 31వరకు ఓటర్ల జాబితా పరిశీలన జరగనుంది. వచ్చేనెల ఒకటోతేదీ నాటికి తుది ఓటర్ల జాబితాను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రద్యుమ్న అధికారపూర్వకంగా ప్రకటిస్తారు.

సనాతన విజ్ఞాన పరీక్ష ప్రతిభావంతులకు రేపు బహుమతి ప్రదానం

తిరుపతి (టీటీడీ): ఉభయ తెలుగు రాష్ట్రాల్లో నిర్వహించిన 34వ సనాతన విజ్ఞాన పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ సాధించిన విద్యార్థులకు ఈనెల 12న బహుమతులు ప్రదానం చేస్తామని హిందూ ధర్మ ప్రచార పరిషత్ (డీపీపీ)కార్యదర్శి రామకృష్ణారెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. తిరుపతి అన్నమాచార్య కళామందిరం నిర్వహించే కార్యక్ర మంలో చిత్తూరు జిల్లాలకు చెందిన 12 మందికి, మిగిలిన వారికి ఆయా జిల్లాల్లో డీపీపీ కేంద్రాల ద్వారా బహుమతులందజేస్తామని తెలిపారు. బహుమతి ప్రదానోత్సవంలో టీటీడీ ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, డిప్యూటీ ఈవో పోలా భాస్కర్, దేవస్థానం వివిధ సాంస్కృతిక, ఆధ్యాత్మిక, సాహితీ సంస్థల ప్రత్యేకాధికారి నందివెలుగు ముక్తేశ్వరరావు పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు.

ఇసుక రవాణా ఛార్జీల పెంపు

జిల్లా ఇసుక కమిటీ తీర్మానం

చిత్తూరు కలెక్టరేట్: జిల్లావ్యాప్తంగా ఇసుక రవాణా ఛార్జీలను పెంచేందుకు జిల్లా ఇసుక కమిటీ తీర్మానించింది. కలెక్టరేట్‌లో గురువారం రాత్రి కలెక్టర్ ప్రద్యుమ్న అధ్యక్షతన జిల్లా ఇసుక కమిటీ సమావేశం జరిగింది. క్యూబిక్ మీటర్ ఇసుక రవాణాకు రూ.350వసూలు చేయాలని కమిటీ నిర్ణయించినట్లు కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పది కిలో మీటర్లకు రూ.600, 30 కిలో మీటర్లకు రూ.900, ఆపై ప్రతి కిలో మీటరుకు రూ.30 వసూలు చేయాలని నిర్ణయించామన్నారు. కమిటీ తీర్మానం మేరకు పెరిగిన ఇసుక ఛార్జీలను తహసీల్దార్లు, మైనింగ్ అధికారులు వసూలు చేస్తారని కలెక్టర్ తెలిపారు. ఎక్కడైనా అధిక ఛార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవనీ, ఈ విషయమై నెం.91006 88456కు ఫిర్యాదు చేయాలని సూచించారు.

డ్రగ్స్ విషయాన్ని పెద్దది చేసిన మీడియా

సినీ నిర్మాత సురేష్‌బాబు



ఆంధ్రజ్యోతి, తిరుమల: డ్రగ్స్ విషయాన్ని మీడియా పెద్దది చేసిందని ప్రముఖ సినీ నిర్మాత సురేష్‌బాబు అన్నారు. గురువారం ఉదయం ఆయన తిరుమలేశుడిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడారు. డ్రగ్స్ రాష్ట్రంలోకి ప్రవేశించకుండా ప్రభుత్వం దృష్టి సారించుంటే ఈ పరిస్థితి వచ్చుండేది కాదని అభిప్రాయపడ్డారు. చిత్ర పరిశ్రమలో పొరపాటు జరిగి ఉంటే తప్పకుండా సరిదిద్దుకుంటామన్నారు. ఈ సమస్య పిల్లలకు వరకు రాకుండా చూడాల్సిన బాధ్యత అందరిదన్నారు. తమ బ్యానర్‌పై వచ్చే ప్రతి సినిమా విడుదలకు ముందు శ్రీవారి ఆశీస్సులు తీసుకునే ఆనవాయితీ తన తండ్రి నుంచే మొదలైందన్నారు. దానిని తానూ కొనసా గిస్తున్నానన్నారు. ఈ క్రమంలో శుక్రవారం విడుదల కానున్న తన కుమారుడు రానా హీరోగా నటించిన 'నేనే రాజు నేనే మంత్రి' చిత్రం ప్రేక్షకాదరణ పొందాలని ఆ భగవంతుడిని కోరుకున్నట్లు తెలిపారు.

'ఉపాధిహామీ' పై పరిశోధనకు మల్లేశ్వరమ్మకు డాక్టరేట్

తిరుపతి (టీటీడీ): జిల్లాలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం అమలుపై పరిశోధన పత్రం సమర్పించిన సి. మల్లేశ్వరమ్మకు శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం డాక్టరేట్ అందజేసింది. విశ్వవిద్యాలయం వాణిజ్య విభాగంలో పరిశోధన విద్యార్థి మల్లేశ్వరమ్మ, ప్రొఫెసర్ ఎం.చంద్రయ్య పర్యవేక్షణలో 'యాన్ ఎవల్యూషన్ ఆఫ్ ఇరాక్ట్ ఆఫ్ మహాత్మాగాంధీ నేషనల్ రూరల్ ఎంప్లాయ్‌మెంట్ గ్యారెంటీ స్కీమ్ ఆన్ రూరల్ పూర్ ఇన్ చిత్తూరు డిస్ట్రిక్ట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్' అనేఅంశంపై పరిశోధన చేశారు.

తప్పని ధరల బాదుడు

- జాడలేని ఆహార సలహా సంఘ సమావేశాల నిర్వహణ
- ధరల నియంత్రణపై కొరవడిన పర్యవేక్షణ

చిత్తూరు కలెక్టరేట్: ధరల నియంత్రణ, నిత్యావసర సరకుల పంపిణీలో జవాబుదారీతనం ఉండేలా చూడడమే ఆహార సలహా సంఘం ఏర్పాటు లక్ష్యం. అయితే టీడీపీ అధికారంలోకి వచ్చి మూడేళ్లయినా ఈ సంఘాల నిర్వహణ జాడ లేదు. అన్ని పార్టీలకు చెందిన వారిని కమిటీ సభ్యులుగా నియమించాల్సినా పట్టించుకునే వారు లేరు. అన్నీవెరసి బహిరంగ మార్కెట్‌లో ధరల బాదుడుతో సామాన్య జనం ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.

కమిటీల ఏర్పాటు ఇలా...

కాంగ్రెస్ హయాంలో మండలాల వారీగా ఆహార సలహా సంఘాలు ఏర్పాటయ్యాయి. ఈ కమిటీ ఛైర్మన్‌గా తహసీల్దారు ఉండగా, ఎంపీపీ, జడ్పీటీసీలతోపాటు వివిధ రాజకీయ పార్టీలు, వినియోగదారుల సంఘం, స్వచ్ఛందసంస్థల ప్రతినిధులు సభ్యులుగా ఉంటారు. సంఘ సమావేశం ప్రతి మూడునెలలకోసారి నిర్వహించాల్సి ఉంది. ఈ మేరకు బహిరంగ మార్కెట్ ధరలపై సమీక్షించి, తదుపరి చర్యలకు సూచనలు, సలహాలు అందించాల్సి ఉంది. అయితే ఇవి సక్రమంగా జరగక పోవడంతో వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టిస్తున్నారు. ఇష్టారాజ్యంగా విక్రయిస్తూ సొమ్ము చేసుకుని ప్రజలను ఇబ్బంది పెడుతున్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సరఫరా అవుతున్న సరకుల్లో తరుగు ఉన్నా పట్టించుకునే వారు లేరు. ధరల బాదుడుతో కొనుగోళ్లకు వెనుకంజ వేస్తూ ఉన్న నిత్యావసరాలతో సర్దుకుంటున్నారు. ఇకనైనా జిల్లా అధికార యంత్రాంగం స్పందించి కమిటీ నియామకానికి చొరవ చూపాలి. సామాన్య, మధ్య తరగతి జనంపై ధరల బాదుడు పడకుండా చర్యలు చేపట్టాలి.

ఇక సెలవుల్లేవు !

జిల్లాస్థాయి అధికారులంతా తిరుపతిలోనే మకాం పెట్టండి

స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి - కలెక్టర్ ప్రద్యుమ్న



అధికారులకు సూచనలిస్తున్న ప్రద్యుమ్న

తిరుపతి (నేరవిభాగం): 'ఇక ఎవరికీ సెలవులు ఇచ్చేది లేదు. 15వ తేదీ వరకు ఆ ఊసే ఎత్తొత్తు. జిల్లాస్థాయి అధికారులంతా తిరుపతిలోనే మకాం పెట్టండి. ప్రతి అంశంపైనా సమావేశం ఉంటుంది. నిత్యం అందుబాటులో ఉండాలి. ఎవరు ఏయే అంశాలకు సంబంధించిన బాధ్యతలు చూస్తున్నారో.. ఆ సమాచారం వారి వద్ద సిద్ధంగా ఉండాలి' అని కలెక్టర్ ప్రద్యుమ్న ఆదేశించారు. స్వాతంత్ర్య దిన వేడుకలపై గురువారం మధ్యాహ్నం తిరుపతి తారకరామా స్టేడియంలో జిల్లా అధికారులతో సమీక్షించారు. పేరుపేరునా ఆయా శాఖల అధికారులను పిలుస్తూ.. ఏర్పాట్లు ఎంతవరకూ వచ్చాయని ఆరా తీశారు. మిగిలిన ఏర్పాట్లు తక్షణం పూర్తి చేసి, చేస్తున్న పనిలో నిపుణులకు భాగస్వామ్యం కల్పించాలని సూచించారు. వేడుకలు జిల్లాలో జరగడం మనందరి అదృష్టమన్నారు. వసతి సౌకర్యం చాలా ఇబ్బందితో కూడుకున్నదని.. సంబంధిత శాఖల హెచ్‌వోడీలను సంప్రదించి, కచ్చితంగా హాజరయ్యే వారి జాబితాను తిరుపతి సబ్‌కలెక్టర్ నిషాంత్‌కుమార్‌కు అందించాల న్నారు. విమానాశ్రయం, రైల్వేస్టేషన్, బస్టాండుల్లో హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేయాలన్నారు. స్టేడియంలో ఆరువేల మందికి మాత్రమే నేరుగా వీక్షించే అవకాశం ఉందన్నారు. అందువలన తిరుపతివాసుల కోసం నగరంలోని ప్రముఖ కూడళ్లలోనూ రైల్వేస్టేషన్, బస్టాండుల్లో ఎల్ ఈడీ స్క్రీన్లు పెట్టాలన్నారు. శుక్రవారం నుంచే మైదా నంలో నిర్వహించే రిహార్సల్స్‌ను ప్రజలు ఎల్‌ఈడీ స్క్రీన్ల లో చూసే అవకాశాన్ని కల్పించాలన్నారు. విధులు నిర్వహిస్తున్న అధికారులు డ్యూటీ పాస్‌లను తిరుపతి సబ్ కలెక్టరేట్ నుంచి పొందాలన్నారు. భద్రత కార ణాల రీత్యా అందరూ తప్పనిసరిగా డ్యూటీ పాస్, ఐడీ కార్డు కల్గి ఉండాలన్నారు. తిరుపతిలోని వివిధ కళాశాలల నుంచి హాజరుకానున్న విద్యా ర్థుల్లో ప్రతి 50 మందికి ఒకరు లైజన్ అధికారిగా ఉండాలన్నారు. గ్యాలరీల్లో తాగునీటికి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. మున్సిపల్ అధికారులు నగర సుందరీకరణ, స్టేడియం వద్ద టాయిలెట్ల ఏర్పాట్ల పర్యవేక్షించాలన్నారు. టీటీడీ రోడ్లను దేవస్థానం సుందరీకరిస్తుందన్నారు. వీఐపీలు ప్రయాణించే రహదారులు అందంగా రూపొందించాలని, ఈ ఏర్పాట్లు శాశ్వ తంగా ఉండేలా డీపీవో పర్యవేక్షించాలన్నారు. వేడుకల య్యాక ప్రభుత్వ శకటాలను తిరునగరి వీధుల్లోనూ ప్రదర్శిస్తామన్నారు. ఇందుకోసం రూట్ మ్యాప్‌ను కార్పొరేషన్ కమిషనర్ రూపొందించాలన్నారు. ప్రతి గ్యాలరీలోనూ డాక్టర్, ఏఎన్ఎంలను నియమించాలన్నారు. స్టేడియంలో మూడు చోట్ల, ఈద్గా మైదానంలో ఓ చోట మెడికల్ క్యాంపులు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. వీఐపీల వెంట ఆయుధాలతో వచ్చే రక్షణ సిబ్బందికి మైదా నంలోకి అనుమతి లేదన్నారు. వారు ప్రత్యేకంగా ఈద్గా మైదానంలో కూర్చొనేలా ఏర్పాట్లు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కమిషనర్ హరికిరణ్, సబ్‌కలెక్టర్ నిషాంత్‌కుమార్, జేసీ గిరీషా, జేసీ-2 వీఆర్ చంద్రమౌళి, బీఆర్‌వో రజియాబేగం, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సిద్ధమవుతున్న శకటాలు





శుభ్రంగా లేకుంటే ఎలా?

పారిశుధ్యం అధ్వానంగా ఉందని కలెక్టర్ మండిపడ్డారు. 'ఏం డబ్బులు తక్కువ ఇస్తున్నామా? .. ఎక్కడ కాంట్రాక్టర్.. శుభ్రంగా లేకుంటే ఎలా?' అంటూ ఆగ్రహించారు. నగరంతోపాటు మైదానం వద్ద పారిశుధ్య లోపం లేకుండా చూసుకోవాలని కాంట్రాక్టర్‌తోపాటు సంబంధిత అధికారులను ఆదేశించారు. తిరుచానూరు రోడ్డు, పద్మావతిపురం వద్ద, కరకంబాడి మార్గం తదితర ప్రదేశాల్లో పారిశుధ్యం లోపం రానీయొద్దన్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటు

రక్షణ చర్యల్లో భాగంగా.. తారకరామా మైదానంలో సీసీ కెమెరాలను మరిన్ని ఏర్పాటు చేశారు. అంతపురం రేంజ్ డీఐజీ ప్రభాకర్‌రావు, తిరుపతి అర్బన్ ఎస్పీ మహంతి గురువారం మైదానాన్ని సందర్శించారు. రక్షణ చర్యలకు సంబంధించిన అంశాలను పర్యవేక్షించారు. అలాగే ఈద్గా మైదానాన్ని కూడా పరిశీలించారు. పార్కింగ్, ప్రవేశ మార్గాలను మరోసారి తనిఖీ చేశారు. బాంబ్ స్క్వాడ్ తనిఖీలు కూడా జరిగాయి.

విద్యార్థుల రిహార్సల్స్

వేడుకల్లో పాల్గొననున్న వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు తొలిసారిగా గురువారం మైదానంలో సాధన చేశారు. శ్రీచైతన్య విద్యార్థులు, తిరుపతి సంగీత నృత్య కళాశాల విద్యార్థులు ఉత్సవాల్లో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నారు. అలాగే విద్యార్థులు యోగా విన్యాసాలను కూడా ప్రదర్శించనున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు.. సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు యోగా సాధన చేశారు.



కవాతు సాధన

పోలీసులు కవాతు సాధన నిర్వహించారు. పోలీసులతోపాటు ఎన్‌సీసీ విద్యార్థులు, ఎక్సైజ్ మహిళా విభాగం కానిస్టేబుళ్లు, స్కౌట్స్ అండ్ గైడ్స్ కవాతు నిర్వహించారు. ఆర్పీఎఫ్ అధికారులు వీరికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.





వర్షం వస్తే పట్టలు కప్పుతాం

మంగళవారం కురిసిన వర్షానికి మైదానం తడిచి ముద్దవడంతో కొద్దిపాటి ఇబ్బందులు తలెత్తాయి. గురువారం కూడా వర్షం కురవడంతో మైదానంలో కొంత భాగం బురదమయమైంది. ఈ విషయాన్ని జేసీ-2 చంద్రమౌళితో 'ఆంధ్రజ్యోతి' ప్రస్తావించగా.. వర్షం కాస్త ఆందోళన కల్గిస్తోందన్నారు. అయినా తగిన జాగ్రత్త చర్యలు చేపట్టనున్నట్లు చెప్పారు. వర్షం వస్తే మైదానాన్ని పట్టలతో కప్పుతామన్నారు. వేడుకలకు ఇబ్బంది లేకుండా చూస్తామన్నారు.

నేడు రానున్న సీఎం సెక్యూరిటీ

ముఖ్యమంత్రి ప్రధాన రక్షక సిబ్బంది శుక్రవారం తిరుపతికి రానున్నారని జేసీ-2 చంద్రమౌళి తెలిపారు. సీఎం రాక కంటే ముందుగా ఆయన ప్రత్యేక భద్రతా దళం అక్కడి పరిస్థితులు అంచనా వేయడం, స్థానిక భద్రతా సిబ్బందికి తగిన విధంగా సూచనలు చేయడం పరిపాటి. డీఐజీ, ఎస్పీ కూడా ప్రత్యేక భద్రతా సిబ్బంది రాకకోసమే ఎదురు చూస్తున్నట్లు సమాచారం. సీఎం ప్రత్యేక భద్రతా దళాధికారులే కాకుండా అన్ని శాఖలను సమన్వయం చేసుకుని వేడుకల నిర్వహణకు లోలోన కసరత్తు చేస్తున్న జనరల్ అడ్మినిస్ట్రేటివ్ డిపార్ట్‌మెంట్ అధికారులుకూడా తిరుపతి రానున్నారు ఈ నేపథ్యంలో శుక్రవారం తర్వాత మైదానంలో భద్రతాపరంగా మరిన్ని మార్పులు నెలకొనే అవకాశం ఉంది.

టెక్విప్-3కు ఎస్వీయూ ఇంజినీరింగ్ కాలేజీ ఎంపిక

● జీవో జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం ● రూ.7 కోట్ల ప్రపంచ బ్యాంకు నిధుల మంజూరు

తిరుపతి(విశ్వవిద్యాలయాలు): టెక్నికల్ ఎడ్యుకేషన్ క్వాలిటీ ఇంప్రూవ్‌మెంట్ ప్రోగ్రాం-3 (టెక్విప్)కు ఎస్వీయూనివర్సిటీ ఇంజినీరింగ్ కాలేజీ ఎంపికైంది. టెక్విప్ ద్వారా కాలేజీలో బోధన, పరిశోధన, విస్తరణ కార్యక్రమాల్లో ప్రమాణాలను పెంపొందించనున్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం జీవో ఆర్‌టి నెంబర్-133 జారీ చేసింది. ఇందుకు సంబంధించిన సమాచారాన్ని ఈ కాలేజీకి రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ఆదిత్యనాథ్ దాస్ గురువారం పంపారు. దీని ద్వారా రూ.7 కోట్ల నిధులు ప్రపంచ బ్యాంకు నుంచి కాలేజీకి మంజూరుకానున్నాయి. మూడేళ్ల కాలపరిమితిలో ఈ నిధులను ఖర్చు చేయాల్సి ఉంటుంది. టెక్విప్-3లో భాగంగా మధ్యప్రదేశ్‌లోని సాగర్ అనే ప్రాంతంలో ఉన్న ఇందిరాగాంధీ ఇంజినీరింగ్ కాలేజీని ఎస్వీయూ ఇంజినీరింగ్ కాలేజీ స్థాయికి తీసుకురావాల్సి ఉంటుంది. ఈ క్రమంలో అక్కడ పలు ఫ్యాకల్టీ, స్టూడెంట్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలను ఎస్వీయూ ఇంజినీరింగ్ కాలేజీ నిర్వహించాల్సి ఉంటుంది. ఈ మేరకు కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ వర్సిటీ ఇంజినీరింగ్ కాలేజీకి మార్గదర్శకాలను రూపొందించి ఇచ్చింది. గతంలో టెక్విప్-1 కింద రూ.14 కోట్లు, టెక్విప్-2 కింద రూ.12 కోట్లు, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కింద మరో రూ.5 కోట్ల నిధులను కూడా వర్సిటీ ఇంజినీరింగ్ కాలేజీ పొందడం గమనార్హం. ఇప్పటికే ఎస్వీయూ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ నాలుగు ప్రధాన కోర్సుల్లో బోధన, పరిశోధన, విస్తరణ కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టింది. దీనికి గాను నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడిటేషన్ (ఎన్ బీఏ), యూజీసీ నాక్ వంటి ఉన్నత గుర్తింపులు పొందింది. ఈ సందర్భంగా ఎస్వీయూ ఇంజినీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లికార్జున హర్షం వ్యక్తం చేశారు. టెక్విప్ ద్వారా దేశస్థాయిలో ఎస్వీయూ ఇంజినీరింగ్ కాలేజీ ఖ్యాతి మరింతగా ఇనుమడించనుందని ఆయన పేర్కొన్నారు.



వలసపల్లె నవోదయ విద్యాలయలో మాక్‌పార్లమెంట్ పోటీలు

జవహర్ నవోదయ విద్యాలయంలో

మాక్ పార్లమెంట్





న్యాయనిర్ణేత దేశాయ్‌తిప్పారెడ్డి - స్పీకర్ స్థానంలో విద్యార్థిని

మదనపల్లె రూరల్: వలసపల్లె సమీపంలోని జవహర్ నవోదయ విద్యాలయంలో గురువారం 21వ రీజియన్ స్థాయిలో విద్యార్థులకు మాక్‌పార్లమెంట్ పోటీలు నిర్వహించారు. మాక్ పార్లమెంట్‌లో స్పీకర్, పార్లమెంట్ వ్యవహారాల సిబ్బంది, ప్రతిపక్ష ఎంపీల ప్రశ్నలు, కేంద్రమంత్రుల జవాబులు తదితర అంశాలతో విద్యార్థులు పార్లమెంట్‌ను తలపించారు. పోటీల్లో విశాఖపట్నం, ప్రకాశం-2, చిత్తూరు జిల్లా జేఎన్‌వీ విద్యార్థులు పాల్గొన్నారు. ఒక్కో విద్యాలయ నుంచి 52 మంది విద్యార్థులు చొప్పున పాల్గొంటున్నారు. ఇక్కడ గెలుపొందిన విద్యార్థులను ఎనిమిది బృందాలుగా విభజించి , జాతీయస్థాయిలో వారికి తుది పోటీ నిర్వహిస్తారు. అక్కడ గెలుపొందిన వారికి పార్లమెంట్ హాల్లో రాష్ట్రపతి, ప్రధానమంత్రి, మంత్రులు సమక్షంలో మాక్‌పార్లమెంట్ నిర్వహించే అవకాశం వుంటుంది. అంతేకాక కేంద్ర పార్లమెంట్ వ్యవహారాల శాఖ నుంచి సర్టిఫికేట్ కూడా విద్యార్థులకు అందజేస్తారు. గురువారం నిర్వహించిన పోటీలకు న్యాయనిర్ణేతగా ఎమ్మెల్యే దేశాయ్ తిప్పారెడ్డి వ్యవహరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి పోటీలు విద్యార్థులకు చట్టసభలపై అవగాహన కలిగిస్తాయన్నారు. విద్యార్థులు భావిభారత పౌరులుగా , మంచి నాయకులుగా ఎదిగే అవకాశాలు ఉంటాయన్నారు. నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ కాశయ్య మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 600 నవోదయ విద్యాలయాల్లో మాక్ పార్లమెంట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పద్మావతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆడికృత్తిక ఉత్సవాలకు ఆగమోక్తంగా అంకురారోపణ



పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా పట్టణంలోని విజ్ఞానగిరిపై కొలువైన శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి ఆడికృత్తిక వార్షికోత్సవాలకు గురువారం ఆలయంవద్ద ఆగమోక్తంగా అంకురార్పణ జరిగింది. ముక్కంటి ఆలయ ఆవరణంలోని అద్దాల మండపం సమీపంలో దేవతామూర్తులకు ప్రత్యేకంగా అలంకరణల చేశారు. పుట్టమట్టితో వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య అంకురార్పణ నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకలను భక్తులు తిలకించి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షుడు గురవయ్య నాయుడు, ఈవో భ్రమరాంబ, మండలి సభ్యులు గుర్రప్పశెట్టి, నారాయణ యాదవ్, లోకనాథం నాయుడు, పీఎం చంద్ర, కె.ఉమ, తదితరులు పాల్గొన్నారు.

తిరుమలలో మోస్తరు వర్షం

తిరుమలలో గురువారం వేకువజాము నుంచి ఉదయం వరకు మోస్తరు వర్షం కురిసింది. జల్లులే అయినా ఎడతెరిపి లేకుండా కురవడంతో 18మి.మీ వర్షపాతం నమోదైంది. చిరుజల్లులు పడుతూనే ఉండడంతో భక్తులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆ తరువాత వర్షం ఆగిపోయినా పూర్తిగా పొగమంచు కమ్ముకోవడంతో చలివాతావరణం ఏర్పడింది. దీంతో బ్రహ్మోత్సవాలకు సంబంధించిన ఇంజినీరింగ్ పనులకు ఆటంకం ఏర్పడింది.

- ఆంధ్రజ్యోతి, తిరుమల



ఆలయం ముందు చిరుజల్లుల్లో తడుస్తూ వెళుతున్న భక్తులు

ఐరాలలో గార్గేయి పరవళ్ళు

రెండు గంటల పాటు ఆగిన రాకపోకలు





ఐరాలలో వేరుశనగ పంటపైకి దూసుకెళ్లిన వాగు నీరు - పీటీఎం మండలం అనంతాపురం వద్ద నీటమునిగిన పత్తిపంట

ఐరాల/పూతలపట్టు/పెద్దతిప్పసముద్రం: జిల్లావ్యాప్తంగా కురిసిన వర్షం జనానికి ఊరటనిచ్చింది.వాన కురవక ఎండుముఖం పట్టిన వేరుశనగపంటకు ఊపిరిపోసింది. గురువారం వేకువజామున ఐరాలలో భారీ వర్షం కురిసింది. అటవీప్రాంతంలో వర్షం భారీగా కురవడంతో గార్గేయినదికి భారీగా నీరు చేరడంతో ఉదయం 5గంటల నుంచి 7గంటల వరకు వంతెనలపై వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది.కాణిపాకం, చిత్తూరుకు వెళ్లే ప్రయాణికులు ఇబ్బందిపడ్డారు.వాగు సాగడంతో పరిసర ప్రాంతాల్లో బావులు, బోరుబావుల్లో నీటిమట్టం పెరిగింది.వర్షాభావంతో ఈ ఏడాది వేరుశనగ పంట నష్టపోతామనుకున్న రైతుల్లో వర్షంతో ఆనందం కన్పించింది. వాగు పోటు ఎక్కువై చిన్నవెంకటంపల్లె వద్ద వేరుశనగ పంటపైకి నీళ్లు మళ్లడంతో 10 ఎకరాల పంటను రైతులు నష్టపోయారు. ఈ ప్రాంతంలో గార్గేయి నది పొంగిన ప్రతి సారీ ఇలా జరుగుతుండడం గమనార్హం. వాగు పొంగిన ప్రతి సారీ రెడ్డివారిపల్లె, తహసీల్దార్ కార్యాలయ సమీపంలో వాగును దాటలేక తీవ్ర ఇబ్బందిపడుతున్నారు. ఈ మార్గం ద్వారా చిత్తూరు,కాణిపాకం, పీలేరు వైపు వెళ్లే ప్రజలకు తీవ్ర ఇబ్బంది కలుగుతోంది. నీరుచెట్టు పనుల ద్వారా ఏర్పాటు చేసిన కాలువల ద్వారా రైతులు గార్గేయి నదిలో వస్తున్న నీటిని చెరువులకు మళ్లించారు.పూతలపట్టు మండలంలో బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షంతో వేరుశనగ రైతులు ఊపిరి పీల్చుకున్నారు. పోలవరం ఉన్నత పాఠశాలలోకి వర్షపు నీరు చేరింది. చెక్‌డ్యాములకు, చెరువులు, పంటసంజీవని కుంటలకు జలకళ వచ్చింది. దీంతో రైతులు పంటల సాగుకు సిద్ధమౌతున్నారు.





పోలవరంలో ఉన్నత పాఠశాలలో వర్షపునీరు - పూతలపట్టు మండలం కొత్తూరు చెరువులో వర్షపునీరు

పీటీఎంలో పంటల మునక

పెద్దతిప్పసముద్రం మండలంలో రెండు రోజులుగా కురిసిన భారీ వర్షంతో రైతులకు ఊరట కలిగింది.వర్షాభావంతో అవసాన దశకు చేరుకున్న వేరుశనగ పంటకు వర్షంతో ఊపిరి వచ్చినట్లయింది. గురువారం తెల్లవారుజామున కురిసిన భారీ వర్షంతో టి.సదుం, తుమ్మరకుంట, పట్టెంవాండ్లపల్లె తదితర గ్రామాల్లో కుంటలు, చెక్‌డ్యాంలలోకి నీరు చేరింది. లోతట్టు ప్రాంతంలో టమోటా, పత్తి పంటలు నీటిలో మునిగిపోయాయి.



చిన్నపాటి వర్షానికే బడి ఆవరణ జలమయం

పుత్తూరు: బుధవారం రాత్రి కురిసిన చిన్నపాటి వర్షానికి పట్టణంలోని ప్రధాన ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణ జలమయం కావడంతో గురువారం విద్యార్థులు తీవ్ర అవస్థలకు గురయ్యారు. తరగతి గదుల్లోకి వెళ్ళడానికి కూడా పిల్లలు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తామన్న ప్రకటనలు ప్రచారానికే పరిమితమైందే తప్ప విద్యార్థుల సమస్యలు ఏమాత్రం పరిష్కారం కావడం లేదని పిల్లల తల్లితండ్రులు అంటున్నారు.

ఉపాధి కూలీలకు పనిముట్ల పంపిణీ



ఉపాధి కూలీలకు గడ్డపారలను పంపిణీ చేస్తున్న ఎంపీపీ జనార్దన్ రాజు

కార్వేటినగరం: ఉపాధి కూలీలకు గడ్డపారలు, షెడ్ల ఏర్పాటు కోసం పట్ట, ప్రథమ చికిత్స బాక్సులను ఎంపీపీ జనార్దనరాజు గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి కూలీలందరూ పంట సంజీవని నిర్మాణాలపై శ్రద్ధ పెట్టాలన్నారు. కృష్ణాపురం పంచాయతీ పరిధిలోని 35 మంది ఉపాధి కూలీలకు పరికరాల పంపిణీ జరిగింది. ఇంకా మండలానికి 2000 గడ్డపారలు వస్తాయని తెలిపారు. ఉపాధి ఏపీవో దేవరి మాట్లాడుతూ ఉపాధి కూలీలకు 150 రోజులు పనులు కల్పిస్తున్నట్టు తెలిపారు. కూలీలందరూ కష్టపడి పని చేయాలన్నారు. ప్రభుత్వం ఉపాధి కూలీలకు పనులు కల్పిస్తుందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ వసంతమ్మ, టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్లు, కూలీలు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే ప్రజల ముంగిటకు రెవెన్యూ శాఖ



రైతుల సమస్యలు అడిగి తెలుసుకుంటున్న తహసీల్దార్ రంగస్వామి, రెవెన్యూ సిబ్బంది

పుత్తూరు: గ్రామాల్లో రైతులు ఎదుర్కొంటున్న రెవెన్యూ సమస్యలను సత్వరం పరిష్కరించడం కోసమే ప్రజల వద్దకు రెవెన్యూశాఖ వస్తోందని పుత్తూరు తహసీల్దార్ రంగస్వామి తెలిపారు. గురువారం పుత్తూరు మండలం ఉత్తరపు కండ్రిగ గ్రామంలో జరిగిన గ్రామసభలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న రెవెన్యూ సమస్యలు తెలుసుకుని అప్పటికప్పుడే పరిష్కరిస్తామని తెలిపారు. పట్టాదారు పాసుపుస్తకాలు, వన్ బీ అడంగళ్ళు, గ్రామాల్లో ఉన్న పోరంబోకు స్థలాలు సర్వే, గ్రామనత్తం భూముల సర్వే, శ్మశానాలకు స్థలం ఏర్పాటు, శ్మశానాలకు రోడ్డు సౌకర్యం వంటి సమస్యలే కాక రేషన్ కార్డుల్లో పేర్ల నమోదు, కొత్త ఆధార్ కార్డుల మంజూరు వంటివి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ మేఘవర్ణం, వీఆర్వో అరుణ, సర్పంచ్ బాబునాయుడు, మీసేవ నిర్వాహకుడు అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

పోస్టాఫీసులో దొరకని శ్రీవారి దర్శన టిక్కెట్లు

పుత్తూరు: శ్రీవారి భక్తులకు అత్యంత సౌకర్యవంతంగా లభిస్తున్న రూ.300 దర్శన టికెట్లకు ఇక్కట్లు ఎదురయ్యాయి. టిక్కెట్ల కోసం ఆశగా వెళ్లిన భక్తులకు పోస్టల్ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ఇబ్బందులు తప్పడంలేదు. గత మూడు నెలలుగా పుత్తూరు పోస్టాఫీసులో కంప్యూటర్లు మొరాయించడంతో భక్తులు దర్శన టికెట్ల కోసం వచ్చి నిరాశతో వెనుతిరుగుతున్నారు. కంప్యూటర్లు పనిచేయకపోవడం వలనే టికెట్లు అందించలేకపోతున్నామని కంప్యూటర్లు సిద్ధం చేసి ఆన్ లైన్ లో టికెట్లు అందిస్తామని పోస్టల్ ఇన్‌స్పెక్టర్ మణికంఠన్ తెలిపారు.

భక్తిశ్రద్ధలతో ముళ్లు గుచ్చు కార్యక్రమం

నారాయణవనం: ద్రౌపదీదేవి సమేత ధర్మరాజుల స్వామివారి వార్షిక ఉత్సవాల్లో భాగంగా గురువారం ముళ్లు గుచ్చు కార్యక్రమం నిర్వహించారు. ఉదయం ఉత్సవమూర్తులకు విశేష పూజలు చేశారు. సాయంత్రం మొక్కుబడి కలిగిన భక్తులు ముళ్లు గుచ్చుకుని ట్రాక్టర్లు, లారీలు, కేన్‌లపై నుంచి వేలాడుతూ గ్రామవీధుల్లో ఊరేగారు. రాత్రి ఉత్సవమూర్తులను ప్రత్యేక అలంకరణ చేసి సర్వభూపాల వాహనంపై అధిష్టింపచేసి మేళతాళాలతో గ్రామవీధుల్లో ఊరేగించారు. ఈ ఉత్సవాల్లో ఆలయ ధర్మకర్త సొరకాయలు రెడ్డి, ఆర్.డి.గోపాల్ పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యలపై విద్యాసంస్థల బంద్



బంద్ పాటిస్తున్న విద్యార్థులు

పుత్తూరు: విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అఖిలభారత్ విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో గురువారం బంద్ విజయవంతం అయింది. ప్రైవేటు విద్యాసంస్థలు మూసివేశారు. ఏఐఎస్ఎఫ్ నాయకులు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, బాలికల జూనియర్ కళాశాలలకు వెళ్లి బంద్‌కు పిలుపునివ్వడంతో విద్యార్థులు తరగతులు బహిష్కరించి బంద్ పాటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నా విద్యార్థులకు పూర్తి స్థాయిలో పాఠ్యపుస్తకాలు, యూనిఫాం అందజేయలేదన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో ఫీజులు నియంత్రించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు మహేష్, విజయ్, మనోజ్, అనిల్, సుధాకర్, దినేష్, వసంత పాల్గొన్నారు.

సమిష్టి కృషితో గ్రామాలు చెత్త రహితం



సాలిడ్‌వేస్ట్ మేనేజ్‌మెంట్ పనులను పరిశీలిస్తున్న గంజి మాధవయ్య

పుత్తూరురూరల్: ప్రజల సహకారంతో గ్రామాలను చెత్త రహితం చేయడం సాధ్యమని ఎంపీపీ గంజి మాధవయ్య పేర్కొన్నారు. గురువారం మండలం గోపాలకృష్ణాపురంలో జరుగుతున్న సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ పనులను ఆయన పరిశీలించారు. పరిశుభ్ర గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధిక ప్రాధాన్యతతో నిధులు విడుదల చేస్తున్నాయని, ఈ నిధులతో గ్రామాలను అభివృద్ధి చేసుకునేందుకు ముందుకురావాలని కోరారు. మండలంలోని 14 పంచాయతీల్లో కేవీబీఆర్‌పురం, గోపాలకృష్ణాపురం, పంచాయతీలు మినహా మిగిలిన పంచాయతీల్లో చేపట్టేందుకు రెవెన్యూ అధికారులు స్థలాలను కేటాయించాలని కోరారు. అక్టోబర్ 2 లోపు చెత్త రహిత గ్రామాలుగా చేసేందుకు అధికారులు సమిష్టి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ హైమావతి, ఉపసర్పంచ్ రామయ్య, ఎంపీటీసీ చిన్నక్క, పాండురంగయ్య, కరుణ పాల్గొన్నారు.

వానొస్తే ఊరు చెరువే !



వీధిలో నిలిచిన వాన నీరు

వెదురుకుప్పం: ఈ చిత్రం చూసి చెరువు అనుకుంటే పొరబాటే. ఇది వెదురుకుప్పం మండలం తిప్పినాయుడుపల్లె దళితవాడలో వీధి దుస్థితి. వానొస్తే ఆ వీధిలో నీరు నిల్వ ఉండి..దోమలతో జనం సతమతమవ్వాల్సిందే. వాన నీళ్లు పోవడం లేదని చెబుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. తిప్పినాయుడుపల్లె దళితవాడ వెదురుకుప్పం ఎంపీపీ పురుషోత్తం ప్రాతినిధ్యం వహిస్తున్న బొమ్మయ్యపల్లె ఎంపీటీసీ సెగ్మెంట్ పరిధిలో ఉంది. ఈ సమస్యను పరిష్కరించాలని ఎంపీపీ దృష్టికి తీసుకెళ్ళినా ప్రయోజనం కనిపించడం లేదని ప్రజలు అన్నారు. వాన వచ్చిన ప్రతిసారి తమకు ఇబ్బందులు కలుగుతున్నాయని ఆవేదన వ్యక్తపరిచారు.

బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా నరసింహులు



శ్రీరంగరాజపురం: భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఏఎం పురం పంచాయతీ డీఆర్ పురంకు చెందిన నరసింహులు ఎంపికైనట్టు ఆ పార్టీ రాష్ట్ర ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడు రాజేంద్రన్ గురువారం తెలిపారు. ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు తులసిముని నుంచి నియామక పత్రం వచ్చినట్టు తెలిపారు. బీజేపీ అభివృద్ధి సేవలను గుర్తించి ఈ బాధ్యత నాపై అప్పగించిన జిల్లా అధ్యక్షుడు చంద్రారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు వేణుగోపాల ఆచారిలకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్థాయి నుంచి బీజేపీ అభివృద్ధికి కృషి చేస్తానని నరసింహులు అన్నారు.

సుబ్రహ్మణ్యస్వామి ఆలయానికి రూ.1.37 లక్షల రాబడి

కార్వేటినగరం: స్కంధపుష్కరిణి సమీపంలో వెలసిన వళ్లీదేవసేన ఆలయం తలనీలాల వేలం పాట ద్వారా రూ.1.37 లక్షల ఆదాయం వచ్చినట్టు ఆలయ కమిటీ అధ్యక్షుడు రవియాదవ్ తెలిపారు. గురువారం తలనీలాలు సేకరణ హక్కు పొందడానికి బహిరంగ వేలం పాట నిర్వహించామన్నారు. ఆ పాటలో రాజేంద్రరెడ్డి తలనీలాల సేకరణ హక్కును దక్కించుకున్నారన్నారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ ఎండోమెంట్ ఆలయ ఈవో మునికృష్ణ, ఆలయ కమిటీ సభ్యులు చంద్రమౌళి రెడ్డి, మురళీకృష్ణారెడ్డి, జగన్నాథం, సరోజమ్మ, విజయ పాల్గొన్నారు.

సోదర భావంతో కలసి ఉండాలి



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి

నారాయణవనం: సీనియర్లు, జూనియర్లు కలసి మెలసి ఉండాలని పుత్తూరు సీనియర్ సివిల్ జడ్జి లక్ష్మీశారద అన్నారు. సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల ఆడిటోరియంలో గురువారం ర్యాగింగ్ నిరోధంపై అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాలలో ఉన్న వసతులన్నీ సద్వినియోగం చేసుకుని భవిష్యత్‌లో మంచి ఇంజనీర్లుగా, గొప్ప పారిశ్రామికవేత్తలుగా, సైంటిస్టులుగా స్థిరపడాలని కోరారు. ర్యాగింగ్‌ను తీవ్రంగా తీసుకున్న కొంతమంది విద్యార్థులు సూసైడ్ చేసుకునే స్థితికి వచ్చేస్తారన్నారు. అలాంటి ప్రాణాలు తీసే ర్యాగింగ్ ఎందుకని ప్రశ్నించారు. పుత్తూరు సీఐ సాయినాథ్ మాట్లాడుతూ ర్యాగింగ్ పాల్పడిన వారిపై తక్షణమే చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులు భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని మెలగాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ అశోకరాజు, జూనియర్ సివిల్ జడ్జి వెంకటశేషాద్రి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జయపాలన్, న్యాయవాది చలపతి, ఎస్ఐ బాబు, కళాశాల ప్రిన్సిపాల్స్ చంద్రశేఖర్‌రెడ్డి, సంగమేశ్వరరాజు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేటి నుంచి అంకాళమ్మ బ్రహ్మోత్సవాలు

వడమాలపేట: అంకాళమ్మ తల్లి వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం నుంచి మూడు రోజులపాటు నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. ఉదయం అమ్మవారికి అభిషేకం, గణపతి హోమం, నవగ్రహ ఆరాధన, అమ్మవారికి పొంగళ్లు, సాయంత్రం కుంకుమ పూజ నిర్వహిస్తామన్నారు. 12న శనివారం అంకాళమ్మకు అర్చన, గెరిగె ఊరేగింపు, రాత్రి ఊంజల్‌సేవ, ఆదివారం అగ్ని హోమం, పూర్ణాహుతి, అంకాళమ్మకు పొంగళ్లు, రాత్రి 6.30 గంటలకు కంకణ దారులకు అగ్నిగుండ ప్రవేశం, అనంతరం విశేష అలంకరణలతో అమ్మవారి ఊరేగింపు నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు.

రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం



వడమాలపేట: గ్రామాల్లో నెలకొన్న రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం పంచాయతీల వారీగా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని తహసీల్దార్ కులశేఖర్ తెలిపారు. గురువారం కదిరిమంగళంలో రైతు సేవలో రెవెన్యూశాఖ కార్యక్రమంలో భాగంగా ఐదు అర్జీలను పరిశీలించి పరిష్కరించామని తెలిపారు. 20 సర్వే నంబర్లకు సంబంధించి భూములను పరిశీలించి భూమి హక్కుదారులను గుర్తించామన్నారు. ప్రభుత్వ భూములను కూడా పరిశీలించామని తెలిపారు. పంచాయతీ పరిధిలో శుక్రవారం కూడా అందుబాటులో ఉంటామన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ లావణ్య, వీఆర్వో జ్యోత్స్న, సర్పంచ్ రాధ, డీసీసీబీ ఉపాధ్యక్షుడు కరుణాకర చౌదరి, టీడీపీ నాయకులు జనార్దననాయుడు తదితరులు పాల్గొన్నారు.

మాకు భూములు చూపండి

విజయపురం: ప్రభుత్వ డీకేటీ భూములు పంపిణీ జరిగి నాలుగు సంవత్సరాలు అవుతున్నా తమకు ఇంతవరకు భూములు చూపలేదని నారపరాజుకండ్రిగ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా ఫలితం లేదని ముందు తమకు భూములు చూపాలని డిప్యూటీ తహసీల్దార్ వెంకటరమణకు పిర్యాదు చేశారు.

ఇళ్ళత్తూరులో రెవెన్యూ గ్రామసభ



విజయపురం: మండలంలోని ఇళ్ళత్తూరులో గురువారం రెవెన్యూ అధికారులు గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ధర్మయ్య మాట్లాడుతూ గ్రామంలో భూసమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని సూచించారు. గ్రామంలో దీర్ఘకాలికంగా ఉన్న భూసమస్యలను అంచెలవారీగా పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ హరికృష్ణ, వీర్వోలు, రైతులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

పుత్తూరు

శాంతి	నక్షత్రం
విష్ణుమహల్	ఫిదా
శ్రీనివాస	గౌతమ్‌నంద

సద్దుమణిగిన శ్మశాన ఆక్రమణ వివాదం

గుర్రంకొండ: శ్మశాన ఆక్రమణ వివాదాన్ని గురువారం రెవెన్యూ, పోలీసుల శాఖల అధికారులు పరిష్కరించారు. తరిగొండలో హజారత్X మురాషావల్లి దర్గా ఎదుట ఉన్నముస్లిం శ్మశాన స్థలంపై ఇరువర్గాల మధ్య సమస్య మొదలైంది. తహసీల్దార్ రవిచంద్రX , వాల్మీకిపురం సీఐ శ్రీధర్‌నాయుడు ఇరువర్గాల వారిని పిలిపించి నచ్చజెప్పారు. సర్వే నెంబర్ 943/2 పూర్తిగా ప్రభుత్వ స్థలమని ఈ స్థలంలో ఎటువంటి నిర్మాణాలను చేపట్టరాదని ఇరువర్గాలకు సూచించారు.

భూసమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు


పెద్దతిప్పసముద్రం, ములకలచెరువు, పెద్దమండ్యం మండలాల్లో ఫిర్యాదులు స్వీకరిస్తున్న తహసీల్దార్లు

పెద్దతిప్పసముద్రం/ములకలచెరువు/పెద్దమండ్యం/కురబలకోట : మండలంలో రైతులకున్న రెవెన్యూ పరమైన సమస్యలను పరిష్కరించేందుకే రైతు కోసం రెవెన్యూ శాఖ పేరుతో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ హనుమంతు పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా గురువారం మద్దయ్యగారిపల్లెలో గ్రామసభ నిర్వహించారు. రైతులతో సమావేశమై సదస్సుల ప్రాధాన్యతను వివరించారు. పలు సమస్యలపై రైతుల నుంచి అర్జీలను స్వీకరించారు. భూములు ఆX లైX లో లేవని, ఈ పాస్‌పుస్తకాలకు దరఖాస్తు చేసినా కొత్త పుస్తకాలు రాలేదని రైతులు తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ నాగభూషణ్‌రావు, వీఆర్వోలు ఖాదర్‌బాషా, రాజన్న, అమరనారాయణ, షంషాద్, తదితరులు పాల్గొన్నారు.

❖ ములకలచెరువు మండలం నాయునిచెరువుపల్లె గ్రామాన్ని సమస్యలు లేని గ్రామంగా తీర్చిదిద్దుతామని తహసీల్దార్ అమరేంద్రబాబు పేర్కొన్నారు. మండలంలోని నాయునిచెరువుపల్లెలో గురువారం ప్రజల ముంగిటకు రెవెన్యూ శాఖ గ్రామసభ జరిగింది. పలువురు సమస్యలపై ఫిర్యాదులు చేశారు. రెవెన్యూ శాఖకు సంబంధించి 28 అర్జీలు, పౌరసరఫరాకు సంబంధించి 4 అర్జీలు వచ్చాయి. శుక్రవారం కూడా గ్రామసభ జరగనుంది. ఈ గ్రామసభలో సర్పంచX అరుణకుమారి, ఆర్‌ఐ శ్రీనివాసులు, వీఆర్వో వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

❖ రెవెన్యూ సేవలను రైతన్నలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ పెద్దమండ్యం మహేశ్వరిబాయి పేర్కొన్నారు. శివపురంలో రైతుల సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమాలు జరిగాయి. పలువురు రైతులు భూసంబంధిత సమస్యలపై అధికారులకు ఫిర్యాదులు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ విద్యాసాగర్, హరిబాబు, సర్వేయర్ సులోచనమ్మ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

❖ భూసమస్యలు పరిష్కారమే రెవెన్యూ గ్రామసభల ధ్యేయమని కురబలకోట తహసీల్దార్ మునిప్రతాప్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని అంగళ్లు పంచాయతీ ముతకనవారిపల్లె రెవెన్యూ గ్రామంలో సదస్సులు నిర్వహించారు. ఆరుగురు రైతులు అధికారులకు అర్జీలు అందజేశారు. ఆర్‌ఐ గోపేష్కర్‌రెడ్డి, వీఆర్వో సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

విషజ్వరంతో బాలిక మృతి


మృతి చెందిన బాలిక ముసీన

ములకలచెరువు: విషజ్వరంతో ఓ బాలిక మృతి చెందింది. మండలంలోని చౌడసముద్రంకు చెందిన మౌలాలి కుమార్తె ముసీన నాలుగో తరగతి చదువుతోంది. ఈక్రమంలో ముసీన(9) వారం రోజులుగా జ్వరం వస్తుండడంతో స్థానిక ప్రవైట్ ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించారు. జ్వరం అధికం కావడంతో చికిత్సల నిమిత్తం రెండు రోజుల క్రితం మదనపల్లెలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. జ్వరం అధికం కావడంతో వైద్యుల సూచనల మేరకు తిరుపతి రుయాకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందింది. దీంతో బాలిక మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించారు. గురువారం అంత్యక్రియలు నిర్వహించారు.

పింఛన్ల పంపిణీ

వాల్మీకిపురం: పట్టణంలోని కోనేరు వీధిలో గురువారం ప్రత్యేక ప్రతిభావంతులకు సర్పంచX రాజేంద్రాచారి చేతుల మీదుగా పింఛన్లు పంపిణీ చేశారు. బుద్ధిమాంధ్యంతో బాధపడుతున్న అక్మల్‌కు రెండునెలల పింఛX రూ.3వేలు నగదు రూపంలో తండ్రి ఖాదర్‌వల్లికి అందజేశారు. ఈకార్యక్రమంలో మాజీ సింగిల్‌విండో అధ్యక్షుడు కోసూరి రమేష్, జేఎస్పీ నాయకులు పీవీ నారాయణ, అష్రఫ్, హర్షద్‌హుస్సేX , తదితరులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ సీఐగా ధీరజ్‌రెడ్డి


బాధ్యతలు చేపట్టిన ధీరజ్‌రెడ్డి

వాల్మీకిపురం: వాల్మీకిపురం ఎక్సైజ్ సీఐగా ధీరజ్‌రెడ్డి గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న సీఐ రాందాస్‌నాయక్ పదవీ విరమణ పొందడంతో ఆయన స్థానంలో మదనపల్లె మొబైల్ పార్టీ సీఐగా ఉన్న ధీరజ్‌రెడ్డికి ఉన్నతాధికారులు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈసందర్భంగా ధీరజ్‌రెడ్డి మాట్లాడుతూ నాటుసారా, బెల్టుషాపులు ప్రజల సహకారంతో పూర్తిస్థాయిలో అరికడతామన్నారు.

బీసీ సంక్షేమ సంఘ నియోజకవర్గ
కార్యదర్శిగా మొటుకు శివ



బి.కొత్తకోట: బీసీ సంక్షేమ సంఘ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా మొటుకు శివను నియమిస్తూ ఆ సంఘం జిల్లా అధ్యక్షులు రెడ్డెప్ప, మదనపల్లె డివిజనల్ అధ్యక్షుడు మనిగే భాస్కర్‌నాయుడులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. తనను నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్న బీసీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఇసుక ట్రాక్టర్‌కు రూ.25వేల జరిమానా

వాల్మీకిపురం: ఇసుక అక్రమంగా తరలిస్తున్న ఓ ట్రాక్టర్‌కు రెవెన్యూ అధికారులు రూ.25వేలు జరిమానా విధించారు. మండలంలోని బోయపల్లె గ్రామానికి చెందిన తిమ్మయ్య నెంబర్ లేని ట్రాక్టర్ ట్రాలీలో ఇసుకను తరలిస్తుండగా ఆర్‌ఐ ఫిరోజ్‌ఖాX పట్టుకుని తహసీల్దార్‌కు అప్పగించారు. అనంతరం తహసీల్దార్ ప్రమీల రూ.25వేలు జరిమానా విధించారు.

పచ్చదనాన్ని పెంపొందించాలి

వాల్మీకిపురం: ప్రతి ఒక్కరూ ఓ మొక్క నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని ఎమ్మెల్యే రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. మండల పరిషత్X కార్యాలయంలో గురువారం 250 మొక్కలను నాటారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మొక్కలు నాటడంతోనే సరిపెట్టకుండా వాటిని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది సంయుక్తంగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఏపీవో సుబ్రహ్మణ్యం, సూపరింటెండెంట్ షబ్బీర్‌అహ్మద్, ఈవోఆర్డీ అబ్దుల్ కలాం ఆజాద్‌లు పాల్గొన్నారు.

ఆదర్శ బాలికల వసతి గృహం ప్రారంభం


విద్యార్థినులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఎంపీడీవో ధనలక్ష్మీ

బి.కొత్తకోట: పట్టణంలోని బీరంగి రోడ్డులో ఉన్న ఆదర్శ బాలికల వసతిగృహాన్ని గురువారం ఎంపీడీవో ధనలక్ష్మీ ప్రారంభించారు. ఈసందర్భంగా విలేకరుల సమావేశంలో ఎంపీడీవో ధనలక్ష్మీ, మాజీ సర్పంచX నాగరాజులు మాట్లాడుతూ పాఠశాలలో 9వ తరగతి నుంచి ఇంటర్ వరకు చదువుతున్న వందమంది విద్యార్థినులకు వసతి సౌకర్యం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేస్తోందన్నారు. వసతి గృహంలో విద్యార్థినులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించినట్లు వారు తెలిపారు. విద్యార్థినులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ అషీఫ్‌అలి, హాస్టల్ ఇXఛార్జి శ్రీనివాసులునాయక్, కుప్పుస్వామి, హాస్టల్ వార్డెX లక్ష్మీదేవి, ఉపాధ్యాయులు భారతి, ఇంద్రావతమ్మ, జయచంద్రుడు, జ్యోతి, విద్యార్థినుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కుట్టు శిక్షణా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి

ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి


కుట్టు శిక్షణా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

వాల్మీకిపురం: ఐకేపీ కార్యాలయంలో ప్రారంభించిన కుట్టు శిక్షణా కేంద్రాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యేచింతల రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక ఐకేపీ కార్యాలయంలో కుట్టు శిక్షణా కేంద్రాన్ని ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈసందర్భంగా ఏపీఎం నరసింహులు మాట్లాడుతూ మొదటి విడత 40మంది మహిళలకు ఉచితంగా శిక్షణ ఇస్తామన్నారు. శిక్షణ ముగిసిన వెంటనే ప్రభుత్వం ధ్రువీకరణ పత్రం ఇస్తుందని తద్వారా పెద్దపెద్ద గార్మెంట్స్ కంపెనీల్లో అవకాశాలు ఉంటాయన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ శ్రీవల్లి, వైసీపీ నాయకులు నీళ్ల భాస్కర్, శ్రీధర్‌రాయల్, చింతల ఆనందరెడ్డి, రవి, రఘు, కేశవరెడ్డి, మధX మోహX రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమల స్థాపనతోనే నిరుద్యోగ నిర్మూలన

రిసోర్సుపర్సన్ డాక్టర్ పవన్‌సోని



ప్రసంగిస్తున్న రిసోర్సుపర్సX డాక్టర్ పవX సోని

కురబలకోట: పరిశ్రమల స్థాపనతోనే నిరుద్యోగ సమస్య నిర్మూలన సాధ్యమవుతుందని రిసోర్సుపర్సX డాక్టర్ పవX సోని పేర్కొన్నారు. మండలంలోని అంగళ్లు సమీపంలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇంటర్‌ప్రినిషియల్ డెవలప్‌మెంటు సెల్ ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ విద్యార్థులకు ఫర్స్ షాప్ ఆX ఇన్నోవేషX ఇX ఇంటర్‌ప్రినిషియల్ అనే అంశంపై ఇంజనీరింగ్ విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం కంప్యూటరీకరణ వలన ఉద్యోగాలు తగ్గుముఖం పడుతున్నాయన్నారు. 2020నాటికి 2.50లక్షల ఉద్యోగావకాశాలు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. విద్యార్థులు ఉద్యోగాల కోసం కాకుండా పరిశ్రమల స్థాపనకు మొగ్గు చూపాలన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి నైపుణ్యాలు, నిర్మాణ సామర్థ్యాలు, నాయకత్వ లక్షణాలు పెంపొందించుకుని పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలన్నారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్, కోఆర్డినేటర్ డాక్టర్ వరప్రసాద్ తదితరుల పాల్గొన్నారు.

అర్హులకే పక్కాగృహాల మంజూరు

తంబళ్లపల్లె: ప్రభుత్వం నిరుపేదల కోసం పంపిణీ చేస్తున్న పక్కా గృహాలు అర్హులైన నిరుపేదలకు అందేలా చర్యలు చేపడుతున్నామని ఎంపీడీవో రామకృష్ణ పేర్కొన్నారు. గురువారం తంబళ్లపల్లెలో నిర్వహించిన గ్రామసభలో ఆయన మాట్లాడుతూ ప్రజలందరి సమక్షంలోనే గ్రామసభలు ఏర్పాటు చేసి అర్హులైన నిరుపేదలను ఎంపిక చేస్తామన్నారు. తహసీల్దార్ సురేష్‌బాబు ఆధ్వర్యంలో కోటకొంట, రేణుమాకులపల్లెల్లో, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ భాగ్యమ్మ ఆధ్వర్యంలో కోసువారిపల్లె, బాలిరెడ్డిగారిపల్లె పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో వర్క్‌ఇX స్పెక్టర్లు శైలజ, పవX , ఏఈ శివన్న, సర్పంచX లు, తదితరులు పాల్గొన్నారు.

సంపద సృష్టి కేంద్రం పనుల ప్రారంభం

ఏర్పేడు: మండలంలోని చిందేపల్లె పంచాయతీలో ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రమైన సంపద సృష్టి కేంద్ర నిర్మాణ పనులను సర్పంచ్ మంజుల గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో వెలువడే వ్యర్థ పదార్థాలను ఈ నిర్వహణ కేంద్రం ద్వారా ఎరువులుగా మారుస్తారన్నారు. వాటి నుంచి వచ్చే ఆదాయాన్ని పంచాయతీ అభివృద్ధికి వినియోగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షుడు మోహన్ రెడ్డి, టీడీపీ నాయకులు పార్థసారథి రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.



పనులు పర్యవేక్షిస్తున్న సుబ్రహ్మణ్యం

రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి





తొట్టంబేడు, తలారివెట్టు గ్రామాల్లో ఫిర్యాదులు స్వీకరిస్తున్న రెవెన్యూ అధికారులు

తొట్టంబేడు: రైతు సమస్యలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం చేపట్టిన రైతు సేవలో రెవెన్యూశాఖ కార్యక్రమాన్ని మండలంలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దారు యుగంధర్ కోరారు. గురువారం ఆయన గొట్టిపూడి గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఉదయం వర్షం కారణంగా సదస్సు అరగంట ఆలస్యంగా ప్రారంభమైంది. రైతులు పట్టాదారు పాసుపుస్తకాలు, అడంగల్ సవరణ, 1-బిలో మార్పులు వంటి సమస్యలను అధికారుల దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా తహసీల్దారు మాట్లాడుతూ రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను నిర్భయంగా తమ దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ బాల సుబ్రహ్మణ్యం, వీఆర్వోలు, మీ-సేవా కేంద్ర నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

భూసమస్యల పరిష్కారమే ధ్యేయం

బుచ్చినాయుడుకండ్రిగ : భూ సమస్యలు పరిష్కరించేందుకే ప్రజల ముంగిటకు రెవెన్యూ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని తహసీల్దార్ జయచంద్ర తెలిపారు.మండలంలోని తలారివెట్టు గ్రామంలో ప్రజల ముంగిటకు రెవెన్యూ, పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన గ్రామ సభలో తహసీల్దార్ మాట్లాడుతూ గ్రామంలోని పట్టాదారు, ప్రభుత్వ భూముల వివరాలతో పాటు మిగులు భూములను కూడా గుర్తించామన్నారు. ఈ రాత్రికి కూడా గ్రామంలోనే నిద్ర చేసి రైతుల సమస్యలను తెలుసుకుని పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ అశోక్, సర్వేయరు సుబ్రమణ్యంరెడ్డి, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

బత్తినయ్య బాధ పట్టించుకునేవారేరీ?

తొట్టంబేడు: మండలంలోని బోనుపల్లె గ్రామానికి చెందిన దివ్యాంగుడు బత్తినయ్య కర్ర సాయంతో నడుస్తుంటాడు. గ్రామంలో అతడు నివాసం ఉంటున్న వీధిలో సిమెంటు రోడ్డు వేయడానికి సంవత్సరం క్రితం స్థానిక ప్రజాప్రతినిధులు మట్టిని తవ్వేశారు. దీంతో ఈ వీధి చిన్నపాటి కాలువలా తయారైంది. ఈ వీధిలో కనీసం మురుగునీటి కాలువలు కూడా లేకపోవడంతో ఇళ్ల నుంచి వచ్చే వ్యర్థపునీరు, వర్షపునీరు వీధిలోనే నిలిచిపోతున్నాయి. దీనివల్ల ఈ వీధిలో నడవడానికి కూడా వీలు లేని పరిస్థితి ఏర్పడింది. ఇటీవల బత్తినయ్య కర్ర సాయంతో వీధిలో నడిచి వెళుతుండగా కర్ర జారి మురుగునీటిలో పడిపోయినట్లు తెలిపాడు. వీధి సమస్యను స్థానిక ప్రజా ప్రతినిధులకు చెప్పినా ఎవ్వరూ స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ఈ గుంట రోడ్డుతో తానే కాక వీధిలోని ప్రజలందరూ ఇబ్బందులు పడుతున్నారని తెలిపాడు. అధికారులు తక్షణం స్పందించి సమస్యను పరిష్కరించాలని ఆయన కోరుతున్నాడు.



మురుగునీటిలో బత్తినయ్య

అంబేడ్కర్ జీవిత చరిత్రను తెలపడమే లక్ష్యం

బుచ్చినాయుడుకండ్రిగ: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జీవిత చరిత్రను ప్రజలకు తెలియజేడమే లక్ష్యమని రాష్ట్ర పీసీసీ కార్య దర్శి పెనుబాల చంద్రశేఖర్ అన్నారు. బీఎన్ కండ్రిగలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... అంబేడ్కర్ 125వ జయంతోత్సవాల కళయాత్ర ద్వారా శనివారం సాయంత్రం పెనుబాల చంద్రశేఖర్ గీతాదేవి డిగ్రీ కళాశాల మరియు అభ్యుదయ ఆర్ట్ అకాడమి ఆధ్వర్యంలో అంబేడ్కర్ జీవిత చరిత్రపై కళారూపకం నిర్వహించనున్నట్లు తెలిపారు. మొదటగా ఈ కళారూపాన్ని నాగలాపురంలో ప్రదర్శించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో భారతీయ దళిత సాహిత్య అకాడమీ రాష్ట్ర అధ్యక్షుడు ధనశేఖర్, ఎస్ఎస్‌టీ అభివృద్ధి సంఘం నేత గురునాథం, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న చంద్రశేఖర్ తదితరులు

అంబేడ్కర్ ఆశయాలను నెరవేరుద్దాం

కేవీబీపురం: అంబేడ్కర్ ఆశయాలను నెరవేరుద్దామని సత్యవేడు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పెనుబాల చంద్రశేఖర్ అన్నారు. అంబేడ్కర్ జీవిత చరిత్రపై నాటక ప్రదర్శనను నాగలాపురం డిగ్రీ కళాశాలలో శుక్రవారం ప్రారంభించ నున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ధనంజయరెడ్డి, చంద్రశేఖర్, అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పదోతరగతి జవాబుపత్రం

మూల్యాంకనంలో తప్పుపై ఫిర్యాదు

వరదయ్యపాళెం: ఇటీవల జరిగిన పదో తరగతి పబ్లిక్ పరీక్షల జవాబుపత్రాల మూల్యాంకనలో సరైన సమాధానానికి మార్కులు వేయకపోవడంతో వరదయ్యపాళెం మండలంలోని కారిపాకం జడ్పీ హైస్కూల్ విద్యార్థి వెంకటేశ్వర్లు తీవ్రంగా నష్టపోయాడు. బాధితుడి కథనం మేరకు.... మార్చిలో జరిగిన పదోతరగతి పబ్లిక్ పరీక్షల్లో గణితంలో ఫెయిలైన వెంకటేశ్వర్లు అనంతరం సప్లిమెంటరీ పరీక్షల్లో గణితం పరీక్ష రాశాడు. సప్లిమెంటరీ పరీక్షా ఫలితాల్లో మళ్లీ వెంకటేశ్వర్లు ఫెయిలయ్యాడు. దీంతో తన జవాబు పత్రం రీవాల్యుయేషన్ కు అభ్యర్థన చేసుకున్నాడు. జవాబు పత్రంలోని సెక్షన్-3లో 10-బి (నాలుగు మార్కులు) ప్రశ్నకు సరైన సమాధానం వున్నా మూల్యాంకనం చేసిన ఉపాధ్యాయుడు నిర్లక్ష్యంగా మార్కులు వేయలేదు. దీంతో 28 మార్కులతో పాస్ కావాల్సిన వెంకటేశ్వర్లుకు 25 మార్కులే వచ్చాయి. మూల్యాంకన ఉపాధ్యాయుడి కారణంగా తన భవిష్యత్తు నాశనమైందని, విద్యాశాఖాధికారులు తనకు న్యాయం చేయాలని వెంకటేశ్వర్లు కోరుతున్నాడు. దీనిపై వెంకటేశ్వర్లు గురువారం కారిపాకం హెచ్ఎం మనోహరుడుకు ఫిర్యాదు చేశాడు.



రీవాల్యుయేషన్ జవాబు పత్రాన్ని చూపుతున్న వెంకటేశ్వర్లు

భూమి కొనుగోలు పథకానికి

దరఖాస్తుల ఆహ్వానం

ఏర్పేడు:మండలంలోని దళితులు భూమి కొనుగోలు పథకానికి దరఖాస్తులు చేసుకోవాలని తహసీల్దారు శేషగిరిరావు తెలిపారు. గురువారం ఆయన రెవెన్యూ కార్యాలయంలో మండలంలోని దళిత సంఘాల నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దారు మాట్లాడుతూ ఈ పథకం కింద భూమి లేని దళితులకు ప్రభుత్వం యజమాని నుంచి భూమి కొనుగోలు చేసి ఇస్తుందన్నారు. మాగాణి భూమి ఎకరా రూ.6 లక్షలకు, మెట్ట ఎకరా రూ.3 లక్షలకు కొనుగోలు చేసి ఇస్తామన్నారు. అర్హులైన వారు భూయజమానుల నుంచి అంగీకార పత్రం తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు రంగయ్య, రామ్మూర్తి, బత్తెయ్య, గాలి రవి, కుప్పమ్మ, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

ఫీజుల నియంత్రణకు చట్టం తేవాలి : విద్యార్థి సంఘాల డిమాండ్

వరదయ్యపాళెం: కార్పొరేట్, ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టేందుకు ప్రభుత్వం ఫీజుల నియంత్రణ చట్టం తేవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు తరుణ్‌కుమార్ డిమాండ్ చేశారు. వరదయ్యపాళెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ పిలుపు మేరకు విద్యార్థి సంఘాల నాయకులు విద్యా సంస్థల బంద్ నిర్వహించారు.కార్యక్రమంలో దయాకర్,సురేష్, జూనియర్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

రైతు శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యం





ఏర్పేడు, సూర్యనారాయణపురం సభల్లో పాల్గొన్న రెవెన్యూ అధికారులు

ఏర్పేడు: రైతుల శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యమని ఏర్పేడు మండల తహసీల్దారు శేషగిరిరావు పేర్కొన్నారు. గురువారం ఆయన రైతుల శ్రేయస్సు దృష్ట్యా ప్రభుత్వం తలపెట్టిన రైతుల సేవలో రెవెన్యూశాఖ కార్యక్రమాన్ని మండలంలోని సీతారామపేట, వెంకటాపురం, అంజిమేడు గ్రామాల్లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో రెవెన్యూ అధికారులు పర్యటిస్తారన్నారు. వారి వద్ద రైతులు తమ రెవెన్యూ సమస్యలను పరిష్కరించుకో వచ్చని సూచించారు. ప్రభుత్వ భూములను ఆక్రమించేవారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. అనంతరం రైతుల అడంగల్, పట్టా మార్పులు, భూమి సర్వే సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. ఆర్ఐ జానీబాషా, వీఆర్వో నాగరాజు,ప్రసాద్, సర్వేయర్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

కేవీబీపురం: రైతులు భూసమస్యలను తమ గ్రామాల్లోనే పరిష్కరించుకోవచ్చని తహసీల్దారు ప్రకాష్‌బాబు తెలిపారు. మండలంలోని సూర్యనారాయణపురంలో ఆయన రైతు సేవలో రెవెన్యూశాఖ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ సమస్యలైన సరిహద్దు గొడవలు, సర్వే, పట్టాదారు పాసుపుస్తకాలు, పంట కాలువ వంటి సమస్యలను గ్రామాల్లో నిర్వహించే సమావేశాల్లోనే పరిష్కరించుకోవచ్చన్నారు. అనంతరం రైతులు తమ సమస్యలను అధికారుల దృష్టికి తేగా, కొన్నింటిని అక్కడికక్కడే పరిష్కరించారు. మిగిలిన వాటిని త్వరలో పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దీనదయాల్, ఆర్ఐ పునీత కుమారి, సర్వేయర్ రవి, వీఆర్వో మస్తాన్ , తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ భారత జాతి నేత

వరదయ్యపాళెం: రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ భారతజాతి నాయకుడని, కొందరు ఆయనను కేవలం ఒక కులానికి చెందిన నాయకుడిగా భావించడం సరికాదని సత్యవేడు నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, తిరుపతి గీతాదేవి డిగ్రీ కళాశాల చైర్మన్ చంద్రశేఖర్ అన్నారు. నాగలాపురంలో 11వ తేదీ శుక్రవారం అంబేడ్కర్ రచించిన సంఘం చరణం గచ్ఛామి రచనలను నాటక రూపంలో ప్రదర్శించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా గురువారం వరదయ్యపాళెంలో అంబేడ్కర్ సంఘం నాయకులు, అఖిల పక్షం నేతలు కరపత్రాలను విడుదల చేసి, నాటకాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో దళితబహుజన ఫ్రంట్ కన్వీనర్ డేవిడ్, కాంగ్రెస్ నేత రమణయ్య, లోకనాథంశెట్టి, వైసీపీ నేత విక్రమార్కరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న అఖిలపక్షం నేతలు

పాముకాటుకు వివాహిత మృతి

కురబలకోట: పాముకాటుకు గురై వివాహిత మృతి చెందింది. మండలంలోని మట్లివారిపల్లె పంచాయతీ ఎర్ర మద్దివారిపల్లె ఎస్సీ కాలనీకి చెందిన లక్ష్మీదేవి ఓ రైతు పొలంలో టమోటాలను కోసేందుకు కూలికి వెళ్లింది. పొలంలో టమోటాలు కోస్తుండగా పాముకాటు వేసింది. పాముకాటుకు గురైన మహిళను 108లో వాల్మీకిపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ ఆమెను వైద్యులు పరీక్షించి మృతి చెందినట్లుగా కుటుంబీకులకు తెలిపారు. ఈ మేరకు ముదివేడు ఎస్ఐ వెంకటేశ్వర్లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా మృతదేహానికి సర్పంచ్ రుద్ర సరస్వతి, టీడీపీ మండలాధ్యక్షుడు పి.సురేంద్రయాదవ్, టీడీపీ నాయకులు రుద్ర బాలకృష్ణ, సిద్ధారెడ్డిలు నివాళులర్పించారు.

జగన్ వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు

టీడీపీ నేతలు



మాట్లాడుతున్న టీడీపీ నేతలు రాందాస్ చౌదరి, బొమ్మనచెరువు శ్రీరాములు

మదనపల్లె: వైసీపీ నేత జగన్ , సీఎంపై చేసిన వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు లాంటివని టీడీపీ నేతలు గంగారపు రాందాస్ చౌదరి,బోడిపాటి శ్రీనివాస్,కె.మల్లికార్జుననాయుడులు పేర్కొన్నారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ విభజన తరువాత రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో సీఎం చంద్రబాబునాయుడు నడిపిస్తున్నారన్నారు. వైసీపీ నేత జగన్ వ్యాఖ్యలు ఫ్యాక్షన్ రాజకీయలను తలపిస్తున్నాయన్నారు. వైసీపీకి సిద్ధాంతం, అజెండా, సైద్ధాంతికం లేవని విమర్శించారు. ఈసీ నోటీసు ఇచ్చినా..జగన్ తీరులో ఏమాత్రం మార్పు లేదన్నారు. నంద్యాల ఉప ఎన్నిక నేపథ్యంలో వైసీపీ, ఆపార్టీ అధినేత అవలంబిస్తున్న వైఖరి చాలా దారుణమన్నారు. జగన్ వారి తాత, నాన్న బాటలోనే పయనిస్తూ విషసంస్కృతి, సంప్రదాయలను అవలంబిస్తున్నారని, దీన్ని ప్రజలు స్వీకరించరని తెల్పిచెప్పారు.స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి..విద్యావంతుడు, అంతకు మించి డాక్టర్‌గా ఉంటూ జగన్ వ్యాఖ్యలను సమర్థించడాన్ని ఖండించారు. నియోజకవర్గంలో బడి, రోడ్డు, చెరువు, తదితరాలన్నీ మేమే చేశామని, ఎమ్మెల్యే మూడున్నర ఏళ్లలో ఏం సాధించారో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

ఠాగూర్ స్ఫూర్తితో స్వాతంత్ర్య సంబరాలు



సమావేశంలో మాట్లాడుతున్న ప్రైవేటు విద్యాసంస్థల యజమానులు

మదనపల్లె రూరల్: విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ నడయాడిన బీటీ కళాశాలలో స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలను ఆగస్టు 14 అర్ధరాత్రి నిర్వహిస్తామని మదనపల్లె ప్రైవేటు విద్యాసంస్థల యజమానులు పేర్కొన్నారు. స్థానిక జ్ఞానోదయ హైస్కూల్లో గురువారం ప్రైవేటు విద్యాసంస్థల యజమాన్యం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదేళ్లుగా మదనపల్లెలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. అదే విధంగా ఈ సారి కూడా ఆగస్టు 14వ తేదీ సాయంత్రం నుంచి అర్ధరాత్రి వరకు సాంస్కృతిక కార్యక్రమాలు, అతిథుల ప్రసంగాలు నిర్వహిస్తామన్నారు. కుల, మతాలు, రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రజలందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. సమావేశంలో లక్ష్మీనారాయణ, శ్రీనివాసులు, ప్రసాదరావు, కృష్ణారెడ్డి, వెంకటరెడ్డి, బీజేవైఎం ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

అందరు కలసి పనిచేద్దాం

నష్టాల నుంచి గట్టెక్కుదాం...

వన్‌డిపో డీఎం రాజా గజలక్ష్మి



మదనపల్లెటౌన్: అందరు కలసికట్టుగా పనిచేద్దాం...డిపో నష్టాల బారీ నుంచి గట్టెక్కుద్దామని యూనియన్ నాయకులకు వన్ డిపో డీఎం రాజా గజలక్ష్మి పిలుపునిచ్చారు. వన్‌డిపో డీఎంగా రాజా గజలక్ష్మి గురువారం ఉదయం బాధ్యతలు చేపట్టారు. డీఎంగా బాధ్యతలు చేపట్టిన రాజాగజలక్ష్మికి ఎంప్లాయిస్, ఎన్ఎంయూ, ఇతర యూనియన్ నాయకులు పుష్పగుచ్ఛాలు అందజేసి సాదరస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిత్తూరు టుడిపో డీఎంగా పనిచేస్తూ బదిలీ మదనపల్లె వన్‌డిపోకు వచ్చినట్లు చెప్పారు. ఇటీవల మదనపల్లె వన్‌డిపో ప్రమాదాల్లో మొదటిస్థానం, ఆదాయంలో చివరిస్థానంలో ఉందని, అయితే డ్రైవర్లు, కండక్టర్లు, మెకానిక్‌లు, గ్యారేజ్ సిబ్బంది, అంతా కలసి కట్టుగా పనిచేస్తూ డిపోను ప్రమాదరహిత డిపోగా మార్చేందుకు కృషి చేద్దామన్నారు. అలాగే నష్టాలను తగ్గించుకుని డిపోను అన్ని విధాల మంచి స్థానంలో నిలిపేందుకు అందరి సహకారంతో కృషి చేస్తానన్నారు.

సినిమా గైడ్

మదనపల్లె

ఏఎస్ఆర్	: లై
ఎంఎస్ఆర్	: జయ జానకి నాయక
సిద్ధార్థ	: నక్షత్రం
మినీసిద్ధార్థ	: వశం
శ్రీకృష్ణ	: నిన్ను కోరి
సాయిచిత్ర	: దర్శకుడు
రవి	: జయ జానకి నాయక
సునీల్	: పిదా

రైల్వే అండర్ బ్రిడ్జిలో నిలిచిన వర్షపునీరు..

రైతులకు తప్పని ఇబ్బందులు





రైల్వేబ్రిడ్జి కింద నడుములోతులో నిలిచిన వర్షపునీరు.. ప్రమాదమని తెలిసినా టమోటా క్రేట్లను సైకిల్‌పై దాటిస్తున్న రైతు

మదనపల్లె రూరల్: మదనపల్లె మండలంలో సీటీఎం గ్రామం వద్ద ఇటీవల నిర్మించిన రైల్వే అండర్ బ్రిడ్జి మార్గంలో వర్షం వచ్చిందంటే నీరుచేరుతోంది. దీంతో వందలాది మంది రైతులు ఇబ్బందులు పడుతున్నారు. రెండు నెలల క్రితం సీటీఎం ఆంజనేయస్వామి ఆలయం దిగువన అధికారులు రైల్వే లైన్ కింద అండర్ బ్రిడ్జి నిర్మించారు. ఈ మార్గం ద్వారా పెతతూ రైల్వేలైన్ కు అటుపక్కన వందలాది మంది రైతులు వ్యవసాయం చేసుకుంటున్నారు. కాగా ఈ బ్రిడ్జి భూమికంటే 13 అడుగుల లోతున వుండటంతో మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి వర్షపు నీరంతా బ్రిడ్జి మార్గంలో నిలిచిపోయింది. ఈ నీరు బయటకు వెళ్లే మార్గం లేకపోవడంతో నడుములోతు నీళ్లు నిలిచిపోయాయి. దీంతో వ్యవసాయ ఉత్పత్తులు తీసుకెళ్లేందుకు రైతులు కష్టాలు పడుతున్నారు. చేసేది లేక సైకిళ్లపై టమోటా క్రేట్లను తీసుకుని రైల్వేలైన్ దాటిస్తున్నారు. ప్రమాదమైనా జీవనం గడవాలంటే తప్పదు కదా అని రైతులు అంటున్నారు. ఇకనైనా రైల్వే అధికారులు స్పందించి వర్షపునీరు రైల్వేబ్రిడ్జి మార్గంలో నిలవకుండా ప్రత్యామ్నయ చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

మొక్కలు నాటి సంరక్షించుకుందాం

మదనపల్లెటౌన్: మొక్కలను నాటడంతో పాటు వాటిని సంరక్షించుకుందామని మదనపల్లె గ్రూప్ టెంపుల్స్ ఈవో రాజగోపాల్‌రెడ్డి పిలుపునిచ్చారు. వనం మనం కార్యక్రమంలో భాగంగా శ్రీ యోగభోగేశ్వరస్వామి, అయ్యప్పస్వామి ఆలయాల్లో గురువారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మదనపల్లె గ్రూపు టెంపుల్స్‌లో విరివిగా మొక్కలు నాటుతూ పచ్చదనం పెంపొందించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు విశ్వేశ్వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సేవలను సద్వినియోగం చేసుకోండి

బి.కొత్తకోట: రెవెన్యూ సేవలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ హనుమంతు గురువారం రైతు కోసం రెవెన్యూ శాఖ కార్యక్రమంలో పేర్కొన్నారు. మండలంలోని కోటావూరు పంచాయతీలోని అమరనారాయణస్వామి ఆలయంలో ఆయన కొంతమంది రైతులకు ఈ-పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. భూసమస్యలు ఉన్న వారు అక్కడే ఆన్ లైన్ నమోదు చేశారు. ఈకార్యక్రమంలో ఆర్ఐ లక్ష్మీ, వీఆర్వోలు శివశంకర్, చంద్రశేఖర్, రవికుమార్, సర్వేయర్ గోపినాథ్, స్థానిక సర్పంచ్ జయచంద్రారెడ్డి, తదితరులుపాల్గొన్నారు.

గ్రామసభల్లో వినతుల వెల్లువ



ముస్తూరులో పక్కాగృహాల కోసం దరఖాస్తు చేసుకుంటున్న ప్రజలు

నిమ్మనపల్లె: మండలంలోని ఆరు గ్రామ పంచాయతీల్లో గురువారం జరిగిన ఎన్టీఆర్ గృహ లబ్ధిదారుల వినతులు వెల్లువెత్తాయి. ప్రజా సాధికారిక సర్వేను ఆధారం చేసుకుని రెవెన్యూ, హౌసింగ్, పంచాయతీ కార్యదర్శులు గ్రామసభలు నిర్వహించారు. అగ్రహారం, సామకోటవారిపల్లెలో 81కి 55మంది, ముస్తూరు కొండయ్యగారిపల్లె 251కి 173, తవళం 121కి 103, బండ్లపై 60కి 43 కుటుంబాలను గుర్తించినట్లు హౌసింగ్ అధికారులు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరి జాబితాను సిద్ధం చేసి అందరికీ ఇళ్లు వచ్చేలా నివేదిక పంపనున్నట్లు ఎంపీడీవో గంగయ్య తెలిపారు. గ్రామసభల్లో ఇచ్చిన దరఖాస్తులను పరిశీలించిన అనంతరం లబ్ధిదారులను ఎంపిక చేయనున్నట్లు ఆయన తెలిపారు. శుక్రవారం నిమ్మనపల్లె, కొండయ్యగారిపల్లె, రెడ్డివారిపల్లె, రాచవేటివారిపల్లెలో గ్రామసభలు నిర్వహిస్తామన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ లు రమణ, రెడ్డెప్ప, పద్మావతమ్మ, ప్రసన్నలక్ష్మీ, ప్రజలు పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్ విజయవంతం



మానవహారంగా ఏర్పడి ప్రదర్శన నిర్వహిస్తున్న ఏఐఎస్‌ఎఫ్ నాయకులు, విద్యార్థులు

మదనపల్లె రూరల్: ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గురువారం మదనపల్లెలో నిర్వహించిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద విద్యార్థులు మానవహారంగా ఏర్పడి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ మదనపల్లె డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు పవన్ కుమార్, సుబ్బరాయుడులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలో అధికారంలోకి వచ్చిన నేతలు ఎన్నికలకు ముందు హామీలు గుప్పించారని, కేజీ నుంచి పీజీ చదువు వరకు ఉచిత విద్య అందిస్తామని చెప్పారని, కానీ మూడేళ్లు అవుతున్నా ఎటువంటి స్పందన లేదన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో, హాస్టళ్లలో భోజనం తయారుకు సన్నబియ్యం సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. మెస్, కాస్మటిక్ చార్జీలు పెంచాలని, పెండింగ్‌లో వున్న ఉపకారవేతనాలను వెంటనే విడుదల చేయాలన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఖాళీగా వున్న పోస్టులను భర్తీ చేయాలన్నారు. పట్టణంలోని అన్ని విద్యాసంస్థలు ముందస్తుగానే మూసివేయడంతో శాంతియుతంగా బంద్ నిర్వహించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు రాజశేఖర్, నవీన్ కుమార్, వెంకటేష్, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి శ్రీకాళహస్తి టౌన్
చిత్తూరు | శుక్రవారం 11 ఆగస్టు 2017 | 5

రాధారెడ్డికి సుధీర్‌రెడ్డి పరామర్శ

శ్రీకాళహస్తి: పురపాలక సంఘ చైర్మన్‌ రాధారెడ్డిని శ్రీకాళహస్తిలోని ఆయన స్వగృహంలో గురువారం టీడీపీ యువనేత బొజ్జల సుధీర్‌రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసు కున్నారు. రాధారెడ్డి త్వరగా కోలుకోవాలని శ్రీకాళహస్తీ శ్వరుడిని ప్రార్థిస్తున్నట్లు సుధీర్ చెప్పారు.


రాధారెడ్డిని పరామర్శిస్తున్న సుధీర్

విద్యాసంస్థల బంద్ విజయవంతం


బంద్‌లో పాల్గొన్న విద్యార్థులు

శ్రీకాళహస్తి: ప్రభుత్వ విద్యాసంస్థల్లో దీర్ఘ కాలికంగా ఉన్న సమస్యలను పరిష్కరించా లని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్, ఎస్ ఎఫ్ఐ,పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన బంద్ జయప్రదమైంది. ఈ సందర్భంగా వారు పట్టణంలోని కళాశాలలు, పాఠశాలలను మూయించారు.వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగాన్ని బలహీనం చేసేందుకు పాల కులు కంకణం కట్టుకున్నారని ఆరోపించారు. ఇందులో భాగంగానే వారు ప్రైవేటు విద్యను ప్రోత్సహిస్తున్నారన్నారు.ప్రభుత్వ జూనియర్ కళాశాలలు పునఃప్రారంభించి రెండు నెలలు కావస్తున్నా ఇప్పటి వరకు పాఠ్యపుస్తకాలు అందజేయక పోవడం బాధాకరమన్నారు. దీంతో విద్యార్థుల చదువు ప్రశ్నార్థకంగా మారుతోందన్నారు. ప్రైవేటు విద్యా సంస్థలు ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు.వసతి గృహాలను వేస్తుండడంతో గ్రామీణ పేద విద్యార్థులకు చదువు దూరమవుతుందని చెప్పారు. వసతిగృహాల్లో విద్యార్థులకు భోజ నం, కాస్మోటిక్ ఛార్జీలు పెంచాలని, ప్రతి నెలా వైద్య శిబిరాలు నిర్వహించాలని కోరా రు. లేదంటే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కత్తి రవి, ఏఐఎస్ఎఫ్ ఏరియా కార్యదర్శి వినోద్ కుమార్, పీడీ ఎస్‌యూ జిల్లా కార్యదర్శి జాకీర్, ముబషీర్, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కృష్ణ, భానుగణేష్, గోవర్ధన్‌, విఘ్నేష్, హేమంత్‌, శశి, తదితరులు పాల్గొన్నారు.

రైతుల సేవే రెవెన్యూశాఖ లక్ష్యం



పట్టాదారు పాసుపుస్తకం అందిస్తున్న తహసీల్దారు సుబ్రహ్మణ్యం

శ్రీకాళహస్తి: రైతుల సేవే రెవెన్యూశాఖ లక్ష్యమని శ్రీకాళహస్తి తహసీల్దారు సుబ్రహ్మ ణ్యం తెలిపారు. మండలంలోని అమ్మచెరు వులో గురువారం 'రైతు సేవలో రెవెన్యూ శాఖ' కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని భూ సమస్యలను పరిష్కరించాలన్న ప్రధాన ఆశయంతో ఈ కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. భూ సమస్యలు ఏవైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. వీలైనంత వరకు సమస్య లను సభలోనే పరిష్కరిస్తామన్నారు. సమస్యల పరిష్కారానికి రైతులు కూడా సహకరించాలని కోరారు.

గ్రామీణ ప్రాంతాల్లోని రైతుల సమ స్యలను తెలుసుకోవడానికి పల్లెనిద్ర కూడా నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సుబ్రహ్మణ్యం, సర్వేయర్ హరనాథ్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎస్ఎస్ దిష్టిబొమ్మ దహనం


ఆర్ఎస్ఎస్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నేతలు

శ్రీకాళహస్తి: మధ్యప్రదేశ్‌ లో జాతా నిర్వహిస్తున్న ఏఐఎస్ఎఫ్, ఏఐ వైఎఫ్ నేతలపై ఆర్ఎస్ఎస్ వారు దాడి చేయడాన్ని నిరసిస్తూ శ్రీకాళ హస్తిలో గురువారం ఆర్ఎస్ఎస్ దిష్టిబొమ్మను దహనం చేశారు. పట్ట ణంలోని శివ సర్కిల్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి రవి, ఏఐఎస్ఎఫ్ డివిజన్‌ కార్యదర్శి వినోద్‌కుమార్ మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా విద్యావైద్యం, ఉపాధి కోసం ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో లాంగ్‌మార్చ్ నిర్వహిస్తున్నామన్నారు. ప్రస్తు తం మధ్యప్రదేశ్‌ లో ఈ జాతా నిర్వహిస్తున్న తమ నేతలపై ఆర్ఎస్ ఎస్, ఏబీవీపీ, బీజేపీ, వీహెచ్‌ పీ నేతలు దాడులు చేయడం దారుణ మన్నారు.బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత దళితులు,మైనార్టీలు, రచయితలపైన మతోన్మాదుల దాడులు పెరిగిపోయాయన్నారు. తమ నేతలపై జరిగిన దాడిని ప్రతి ఒక్కరూ ఖండించాలని కోరారు. కార్య క్రమంలో శ్రీకాంత్‌, భూపతి, కిరణ్, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీతోనే బీసీల అభ్యున్నతి

శ్రీకాళహస్తి: టీడీపీతోనే బీసీలు అభివృద్ధి చెందుతున్నారని ఆ పార్టీ నాయకులు తెలిపారు. గురువారం వారు పట్టణంలోని ఎన్టీఆర్ భవన్‌ లో విలేకరులతో మాట్లాడుతూ... టీడీపీ ప్రభుత్వం నిరంతరం బీసీల అభివృద్ధికి కృషి చేస్తోందన్నారు. అయితే ఏపీబీసీ సంఘం రాష్ట్ర యువత అధ్యక్షుడు బాలాజీప్రసాద రెడ్డి టీడీపీని విమర్శించడం బాధాకరమన్నారు. అభివృద్ధి గురించి అవగాహన లేకుండా మాట్లా డటం మంచిది కాదన్నారు. బొజ్జలను విమర్శించే అర్హత బాలాజీ ప్రసాదరెడ్డికి లేదన్నారు. టీడీపీ కౌన్సిలర్లు ఎం.రవి, లీలావతి, శాంతి, నాయకులు కుమార్, హరనాథ్, తదితరులు పాల్గొన్నారు.

'ఎంఆర్ వ్యాక్సిన్‌ 'తో సంపూర్ణ ఆరోగ్యం

శ్రీకాళహస్తి రూరల్: మీజిల్-రూబెల్లా వ్యాక్సిన్‌ ద్వారా అనేక వ్యాధులు చిన్నారుల దరి చేరవని ఏఎన్‌ ఎం జ్యోతిలక్ష్మి తెలిపారు. మండలంలోని రాచగున్నేరి ప్రభుత్వ పాఠశాలలో గురు వారం ఆమె చిన్నారులకు రూబెల్లా వ్యాక్సిన్‌ వేశారు. కాగా, మద్దిలేడులో నిర్వహిం చిన ఎంఆర్ టీకా కార్యక్ర మంలో సర్పంచ్‌ పజులల్లా ఖాన్‌, వైద్య సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తిలో సినిమాలు...

సాయిరాం	: లై
బలరాం	: గౌతమ్‌నందా
శ్రీనివాస	: ఫిదా
విజయలక్ష్మి	: నేనే రాజు నేనే మంత్రి
ఆర్.ఆర్	: ధర్టీగేమ్
రామచంద్ర	: జయ జానకి నాయక

ప్రజలకు అందుబాటులో ఉంటా : సుధీర్‌రెడ్డి


విలేకరులతో మాట్లాడుతున్న సుధీర్

శ్రీకాళహస్తి: నియోజకవర్గ ప్రజలకు అన్ని వేళలా అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే బొజ్జల గోపాలకృష్ణారెడ్డి కుమా రుడు సుధీర్‌రెడ్డి చెప్పారు. పట్టణంలోని పంచాయతీరాజ్ అతిథిగృహంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... తన తండ్రి గోపాలకృష్ణారెడ్డికి ఆరోగ్యం సహక రించకపోవడంతో నియోజకవర్గ బాధ్యత లను చూసుకోవాలని సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ తనకు సూచించినట్లు సుధీర్ రెడ్డి చెప్పారు. వారి సూచనల మేరకే శ్రీకాళ హస్తి నియోజకవర్గంలో పూర్తిస్థాయిలో బాధ్యతలు తీసుకున్నానన్నారు. తన తండ్రి వలే తాను కూడా చంద్రబాబు,లోకేష్ వెంట నడుస్తానని వివరించారు.సమావేశంలో పుర పాలక సంఘ వైస్‌చైర్మన్‌ పార్థసారథి, ధర్మకర్తలమండలి సభ్యులు కాసరం రమేష్, కౌన్సిలర్ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

ఉద్యోగమేళాలో 32 మంది ఎంపిక

శ్రీకాళహస్తి: పట్టణంలోని ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో గురువారం నిర్వహించిన ఉద్యోగ మేళాలో 32 మంది ఎంపికయ్యారు. డిగ్రీ కళాశాలలోని జేకేసీ విభాగం, చెన్నైకు చెందిన హెల్త్‌కేర్ కంపెనీ సంయుక్తంగా ఈ మేళా చేపట్టారు. మేళాకు 70 మంది హాజరు కాగా, వివిధ పరీక్షలు, ఇంటర్వ్యూలో 32 మందిని ఎంపిక చేసుకు న్నారు. ఎంపికైన వారికి అక్కడే నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ వీరయ్య, జేకేసీ కో-ఆర్డినేటర్ పంకజ, గిరిజ, లక్ష్మి, కీర్తి, రేవతి, హెల్త్‌కేర్ కంపెనీ డైరెక్టర్ శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

చందాలకోసం బెదిరిస్తే కఠిన చర్యలు

ఆడికృత్తిక, గంధోత్సవాలకు ప్రత్యేక బందోబస్తు : డీఎస్పీ


సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ

శ్రీకాళహస్తిరూరల్:వినాయకచవితి ఉత్స వాల నిర్వహణకు చందాల కోసం ఎవరైనా బెదిరింపు చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని డీఎస్పీ వెంకటకిషోర్ హెచ్చరిం చారు. ఒకటవ పట్టణ పోలీస్‌స్టేషన్‌ లో గురు వారం ఆయన విలేకరుల సమావేశం నిర్వ హించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ... దుకాణదారులు స్వచ్ఛందంగా చం దాలు ఇస్తే తీసుకోవచ్చని, అయితే బలవం తంగా వసూలు చేయరాదన్నారు. కాగా, ఆడికృత్తిక,గంధోత్సవం పర్వదినాల రోజుల్లో భక్తుల రద్దీని నియంత్రించేందుకు ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఆడికృత్తిక రోజున కుమారస్వామి దర్శనార్థం కొండపైకి వెళ్లే భక్తులకు ఎక్కేం దుకు, దిగేందుకు రెండు వేర్వేరు మార్గాలు ఏర్పాటు చేశామన్నారు. ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్‌లను అరికట్టేందుకు కళాశాలల వారీగా కౌన్సెలింగ్ నిర్వహిస్తామన్నారు.కాగా, మద్యం సేవించి వాహనాలు నడిపితే గతంలో జరిమానా మాత్రమే విధించేవార మని, కానీ ఇప్పుడు కేసులు నమోదుచేసి, జైలుకు పంపుతున్నట్లు ఆయన గుర్తుచే శారు. పట్టణంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు, శాంతి భద్రతలకు ప్రజలు సహకరించాల న్నారు. కార్యక్రమంలో సీఐ చిన్న గోవిందు, ఎస్ఐ సంజీవకుమార్, పాల్గొన్నారు.

దళారీలపై దృష్టి సారించండి


సెక్యూరిటీ సిబ్బందితో సమావేశమైన ఈవో భ్రమరాంబ

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలో దళారీలపై దృష్టి సారించా లని ఈవో భ్రమరాంబ సెక్యూరిటీ సిబ్బందికి సూచించారు. గురు వారం ఆమె ఆలయ పరిపాలన భవనంలో సెక్యూరిటీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... కొందరు దళారీలుగా అవతారమెత్తి ముక్కంటి దర్శనానికి వచ్చే భక్తు లను మోసగిస్తున్నారన్నారు. దర్శనం పేరుతో భక్తుల నుంచి డబ్బు వసూలు చేస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. ఇలాంటి వ్యక్తులపై నిఘా ఉంచాలన్నారు. దళారీ పనులకు పాల్పడితే పోలీసులకు అప్ప గించాలని సూచించారు. క్యూలైన్ల వద్ద సమస్యలు రాకుండా చూసి, భక్తులకు సులభంగా దర్శనం జరిగేలా చూడాలని సూచించారు.ఈకా వెంకటనారాయణ,సెక్యూరిటీ అధికారులు పాల్గొన్నారు.

అర్చకులకు న్యాయం చేయండి


వినతిపత్రం సమర్పిస్తున్న అర్చకులు

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వ రాలయంలో పనిచేస్తున్న అర్చ కులకు న్యాయం చేయాలని అర్చకుల సంఘం నేతలు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వారు గురువారం ఎమ్మెల్యే బొజ్జల గోపాలకృష్ణా రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ఆలయంలో అర్చకులకు నిత్యం వేధింపులు ఎక్కువవుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈవో భ్రమరాంబ తమను అవమానకరంగా మాట్లాడుతోందని చెప్పారు.భక్తుల వద్ద కానుకలు తీసుకుంటున్నామనే సాకుతో తమను నిత్యం తనిఖీలు చేయడం సబబు కాదన్నారు. ముఖ్యంగా కిందిస్థాయి ఉద్యోగులు తమను తనిఖీలు చేస్తుండటం బాధాకరమన్నారు. తమకు న్యాయం చేయాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో శివప్రసాద్‌శర్మ, నరసింహ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

13న శ్రీకాళహస్తీశ్వర క్షేత్ర పరిరక్షణ సమితి సమావేశం

శ్రీకాళహస్తీశ్వర క్షేత్ర పరిరక్షణ సమితి సమావేశం 13వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు పట్టణంలోని ముత్యాలమ్మ గుడి వీధిలోని సరస్వతీ శిశుమందిర్‌లో నిర్వహించనున్నట్లు సమితి అధ్య క్షుడు పురుషోత్తంగౌడ్ తెలిపారు. ప్రజలందరూ సమావేశానికి తప్పక హాజరు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

పేదల సంక్షేమమే టీడీపీ ప్రభుత్వ ధ్యేయం

కల్లూరు: పేదల సంక్షేమమే టీడీపీ ప్రభుత్వ ధ్యేయమని కల్లూరు సర్పంచు షబానా, టీడీపీ నాయకుడు అన్వర్‌బాషా అన్నారు. గురువారం కల్లూరులో వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందిస్తామని అన్నారు. పంచాయతీ పరిధిలో సిమెంటు రోడ్డు నిర్మాణాలు, డంపింగ్‌యార్డు నిర్మాణాలు చేపట్టినట్లు సర్పంచు తెలిపారు. సమావేశంలో టీడీపీ నాయకులు పురుషోత్తంచౌదరి, నూర్‌బాషా, అబ్బాస్, ఖాదర్‌వల్లీ, బాబు, అల్తాఫ్, రామకృష్ణనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ర్యాగింగ్ చేయడం నేరం


కళాశాలలో మాట్లాడుతున్న ఎస్ఐ పురుషోత్తంరెడ్డి

కలికిరి: ర్యాగింగ్ చేయడం చట్టప్రకారం నేరమని ఎస్ఐ పురుషోత్తంరెడ్డి అన్నారు. గురువారం స్థానిక ఉద్యాన ప్రాజెక్టు కళాశాలలో ప్రిన్సిపాల్ బయన్న ఆధ్వర్యంలో ర్యాగింగ్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎస్ఐ మాట్లాడుతూ ర్యాగింగ్ పేరిట వేధించడం, దాడి చేయడం, అక్రమంగా నిర్బంధించడం, నేరపూరితంగా భయపెట్టడం, మరణాలకు కారణం కావడం చేయకూడదన్నారు. ర్యాగింగ్‌కు పాల్పడితే విధించే జరిమానా, జైలుశిక్ష గురించి వివరించారు. ర్యాగింగ్‌కు పాల్పడితే సహాయక ఫోన్ నంబర్లు 18001805522, స్థానిక ఎస్ఐ 9440796746కు సమాచారం ఇవ్వాలని అన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు తిరుమలేష్, నందిని, ఎస్‌పి విజయభాస్కర్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

పరిశుభ్ర పట్టణంగా పీలేరు: సర్పంచు


పారిశుధ్య పనులను పర్యవేక్షిస్తున్న సర్పంచు హుమయూన్

పీలేరు: పీలేరును పరిశుభ్ర పట్టణంగా తీర్చిదిద్దుతామని సర్పంచు హుమయూన్ అన్నారు. గురువారం పంచాయతీ కార్యాలయంలో చేపట్టిన పారిశుధ్య పనులను సర్పంచు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో పారిశుధ్య నివారణకు అన్ని చర్యలు చేపట్టామని, పరిశుభ్రంగా ఉండేవిధంగా ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వరప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రవికుమార్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా వృద్ధిచెందాలి


బ్యూటీషియన్ కోర్సును ప్రారంభిస్తున్న లక్ష్మీ తదితరులు

పీలేరు: మహిళలు ఆర్థికంగా వృద్ధిచెందాలని రాష్ట్ర మహిళా పతంజలి అధ్యక్షురాలు పీవీఎస్ లక్ష్మి, జిల్లా గిరిజన అధ్యక్షురాలు సోనాబాయి అన్నారు. గురువారం చిత్తూరు నెహ్రూ యువజన కేంద్రం, పీలేరు షైన్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత బ్యూటీషియన్ కోర్సును వారు ప్రారంభించారు. ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో షైన్ సొసైటీ అధ్యక్షుడు బబ్లూన్, బ్యూటీషియన్ శిక్షకులు సైదున్నీషా, సభ్యులు లత శ్రీ, జవహీరా, రోజా, భాను, మహబూబ్‌బాషా, మహిళలు పాల్గొన్నారు.

అక్రమ బోర్లను సీజ్ చేయండి

కలికిరి: మండలంలోని మహల్‌కు సమీపంలో బాహుదానదిలో తాగునీటి పథకం బోర్ల పక్కనే రైతులు అక్రమంగా బోర్లు వేశారని సర్పంచు ఖాజాహుస్సేన్, కార్యదర్శి ప్రవీణ్ గురువారం ఇన్‌చార్జి తహసీల్దార్ మహేశ్వరికి ఫిర్యాదు చేశారు. అక్రమ బోర్లతో గ్రామంలో తాగునీటికి సమస్య ఏర్పడుతోందని, వాటిని సీజ్ చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. స్పందించిన తహసీల్దార్ బోరును పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు.

ఉద్యాన పంటలతో రైతుల ఆర్థికాభివృద్ధి

భాకరాపేట: రైతులు ఉద్యాన పంటలు సాగు చేసి ఆర్థిక అభివృద్ధి సాధించవచ్చని రాష్ట్ర ఉద్యానవనశాఖ కమిషనర్ చిరంజీవి చౌదరి అన్నారు. గురువారం చిన్నగొట్టిగల్లు మండలంలో సిరికల్చర్ సాగు, మామిడి తోటల పెంపకం, సూక్ష్మనీటి పారుదల కింద చేపట్టిన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనుము, జీలుగ వంటి పచ్చిరొట్ట ఎరువులు వేయడం వల్ల భూములు సారవంతంగా ఉండి మంచి దిగుబడులు వస్తాయన్నారు. సంప్రదాయ పంటలతో పాటు మల్బరీ సాగు చేపట్టడం వల్ల తక్కువ కాలంలో మంచి ఆదాయం పొందవచ్చన్నారు. నెమలిగుండ్ల వద్ద చేపట్టిన మల్బరీ సాగు, పట్టుపరిశ్రమ, చట్టేవారిపాళెం వద్ద మామిడి తోటలను, కూరగాయల సాగును పరిశీలించారు. పంట దిగుబడులు గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. డ్రిప్ పద్ధతిలో సాగు చేయడం వల్ల తక్కువ నీటితో ఎక్కువ సాగుచేయవచ్చని, మామిడిలో పూతల అనంతరం కత్తరింపులు చేపట్టడం వల్ల మంచి దిగుబడులు వస్తాయన్నారు. కార్యక్రమంలో హార్టికల్చర్ డిప్యూటీ డైరెక్టర్ సరస్వతి, ఏపీఎంఐపీ పీడీ విద్యాశంకర్, హార్టికల్చర్ ఏడీ సుభాషిణి, సిరికల్చర్ ఏడీ దేవకుమార్ నాయక్, హెచ్‌వో అనూష, రైతులు పాల్గొన్నారు.


చట్టేవారిపాళెం వద్ద రైతులతో మాట్లాడుతున్న కమిషనర్

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత


ర్యాలీని ప్రారంభిస్తున్న ఎస్ఐ చాంద్‌బాషా తదితరులు

కలకడ: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని కలకడ ఎస్ఐ చాంద్‌బాషా అన్నారు. గురువారం నవసమాజ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, అందు కోసం మొక్కల పెంపకం చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎఫ్ నాయకులు నాగేంద్ర, వెంకటకిరీటి, మహమ్మద్అలీ, మల్లికార్జున, నిరంజనకుమార్, మహేంద్ర, ప్రభుతేజ, వెంకటరమణనాయక్, పోలీసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పల్లెముంగిట రెవెన్యూశాఖ

భూ సమస్యల పరిష్కారానికి అధికారుల పల్లెనిద్ర

పీలేరు/రొంపిచెర్ల/కల్లూరు/భాకరాపేట/కలికిరి/కేవీపల్లె: భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ యంత్రాంగం పల్లెముంగిటకు తరలివచ్చింది. దీర్ఘకాలంగా ఉన్న భూ సమస్యలను పరిష్కరించే నేపథ్యంలో అధికారులు పల్లెనిద్ర చేపట్టారు. రెవెన్యూ అధికారులందరూ ఉదయంనుంచి సాయంత్రం వరకు గ్రామసభలు నిర్వహించి ప్రజలు ఇచ్చిన ప్రతి అర్జీని నిశితంగా పరిశీలించారు. గురువారం పీలేరు మండలం కావలిపల్లె పంచాయతీ ఆవువారిపల్లె తహసీల్దార్ మునిప్రకాశం ఆధ్వర్యంలో రైతు సేవలో రెవెన్యూశాఖ కార్యక్రమంలో భాగంగా గ్రామసభ నిర్వహించి భూ సమస్యలపై అర్జీలను స్వీకరించి రికార్డుల మేరకు పరిశీలించి వాటిని పరిష్కరించారు. భూ వివాదాలపై ప్రత్యేక నివేదికను తయారు చేశారు. గ్రామసభలో సర్పంచు గీతాంజలి, మహబూబ్‌బాషా, ఆర్ఐ వెంకటరమణారెడ్డి, వీఆర్వోలు పాల్గొన్నారు. ● రొంపిచెర్ల మండలం బండకిందపల్లెలో తహసీల్దార్ వెంకటకృష్ణుడు అధ్యక్షతన జరిగిన గ్రామసభలో 12 భూ సమస్యలు వచ్చాయి. తహసీల్దార్ మాట్లాడుతూ భూముల వివరాలను ఆన్‌లైన్ చేసుకోని వారు వెంటనే నిబంధనల మేరకు ఆన్‌లైన్ నమోదు చేయించుకోవాలని సూచించారు. వీఆర్వో శ్రీకాంత్, వీఆర్ఏ అల్తాఫ్, సర్వేయర్, రైతులు పాల్గొన్నారు. ● పులిచెర్ల మండలం రాయవారిపల్లెలో ఇన్‌చార్జి తహసీల్దార్ రహంతుల్లా అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. పలువురు తమ భూ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురాగా వాటి పరిష్కారానికి రెవెన్యూ యంత్రాంగం అక్కడికక్కడే శ్రీకారం చుట్టింది. టీడీపీ నాయకులు రామనాథంనాయుడు, నాగరాజ నాయుడు, ఆర్ఐ వరప్రసాద్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. ● చిన్నగొట్టిగల్లు మండలం కోటపల్లెలో తహసీల్దార్ భాగ్యలక్ష్మి అధ్యక్షతన జరిగిన గ్రామసభలో 16మంది రైతులు తమ భూ సమస్యలపై వినతిపత్రాలు సమర్పించారు. ఆర్ఐ శ్రీనివాసులురెడ్డి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. ● కలికిరి మండలం మహల్ పంచాయతీలో ఇన్‌చార్జి తహసీల్దార్ మహేశ్వరి అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో ఏడుగురు రైతులు తమ భూ సమస్యలను అధికారులకు తెలియజేయగా వాటి పరిష్కారానికి అధికారులు చర్యలు చేపట్టారు. ఆర్ఐ భార్గవి, సర్వేయర్ శ్రీనివాసులు, వీఆర్వో ప్రసాద్‌రెడ్డి, సర్పంచు ఖాజాహుస్సేన్, టీడీపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు రిజ్వానుల్లా పాల్గొన్నారు. ● కేవీపల్లె మండలం తువ్వపల్లెలో తహసీల్దార్ రాము అధ్యక్షతన జరిగిన గ్రామసభలో పలువురు తమ భూ సమస్యలను అధికారులకు విన్నవించారు.


పీలేరు మండలం ఆవువారిపల్లె గ్రామసభలో రైతుల నుంచి వినతిపత్రాలను స్వీకరిస్తున్న తహసీల్దార్ మునిప్రకాశం

బ్యాంకు అధికారులపై కమిటీల పెత్తనమా!

పీలేరు: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వసుంధర అధ్యక్షతన జరిగిన బ్యాంకు అధికారుల సమావేశం వాడీవేడిగా జరిగింది. ప్రభుత్వం మంజూరు చేసిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, కాపు రుణాల లక్ష్యాలను పూర్తి చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో చర్చించారు. ఎంపీడీవో వసుంధర మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన లబ్ధిదారుల టార్గెట్లను సకాలంలో మంజూరు చేయాలని కోరారు. బ్యాంకు అధికారులు మాట్లాడుతూ రుణాల మంజూరులో ప్రభుత్వం నియమించిన కమిటీలు పెత్తనం చేయడం సబబు కాదని, రుణాల మంజూరుకు అందరూ సిఫార్సులు చేస్తారని, తీసుకున్న రుణాలను లబ్ధిదారులు చెల్లించలేనప్పుడు బ్యాంకు అధికారులదే బాధ్యత అంటారని, అప్పుడు కమిటీ సభ్యులు కనపడరని వాపోయారు. బ్యాంకు అధికారుల సూచనలను పరిగణలోకి తీసుకున్న ఎంపీడీవో స్పందిస్తూ ప్రభుత్వం నిబంధనల మేరకు వ్యవహరించాలని, రుణాలను నిర్దిష్ట గడువు లోపు పంపిణీ చేయాలని సూచించారు. గతంలోనూ బ్యాంకులు ప్రభుత్వం నిర్దేశించిన టార్గెట్లను పూర్తి స్థాయిలో మంజూరు చేయలేదని, ఈ సారి అలా చేయకుండా వందశాతం టార్గెట్లను రుణ మంజూరు చేయాలని, ఈ నెల 21, 22, 23 తేదీల్లో లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు నిర్వహించే విధంగా బ్యాంకు అధికారులు సహకరించాలని ఎంపీడీవో అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ హరిత, ఈవోపీఆర్‌ఆర్‌డీ దేవేంద్రబాబు, జాండ్ల సర్పంచు శ్రీనివాసులు, సీనియర్ అసిస్టెంట్ సోమశేఖర్‌రెడ్డి, వివిధ బ్యాంకు మేనేజర్లు పాల్గొన్నారు.


బ్యాంకు అధికారులతో మాట్లాడుతున్న ఎంపీడీవో వసుంధర

డంపింగ్‌యార్డులతో గ్రామాల్లో పరిశుభ్రత


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ కుసుమకుమారి

కేవీపల్లె: డంపింగ్‌యార్డు నిర్మాణాలతో గ్రామాల్లో పరిశుభ్రత ఏర్పడుతుందని ఎంపీపీ కుసుమకుమారి అన్నారు. గురువారం కేవీపల్లెలో డంపింగ్‌యార్డు నిర్మాణాలపై ప్రజాప్రతినిధులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డీఆర్పీ షణ్ముగరావు మాట్లాడుతూ ఉపాధి నిధులతో పంచాయతీల్లో డంపింగ్‌యార్డుల నిర్మాణాలను చేపట్టడం జరిగిందన్నారు. దీంతో గ్రామాల్లో పరిశుభ్రతతో పాటు చెత్త ద్వారా సంపద చేకూరి పంచాయతీలకు ఆదాయం సమకూరుతుందని అన్నారు. కార్యక్రమంలో నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

600మంది విద్యార్థులకు కంటి పరీక్షలు

ఎర్రావారిపాళెం: ఎర్రావారి పాళెం ఉన్నత పాఠశాల, కేజీబీవీ పాఠశాల, మోడల్ స్కూలులోని 600మంది విద్యార్థులకు తిరుపతికి చెందిన జపాలీ హనుమాన్ నేత్ర ఐ క్లినిక్ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అరుంధతి మాట్లాడుతూ చిన్న వయసులో నేత్ర సంబంధమైన వ్యాధులను గుర్తించి చికిత్స తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఎంఈవో వెంకటబాలసుబ్రహ్మణ్యం, హెచ్ఎం శివకుమార్, ప్రత్యేకాధికారి స్వరూప, ప్రిన్సిపాల్ శ్రీదేవి, ఉపాధ్యాయులు రెడ్డప్ప, వరప్రసాద్, హరికృష్ణారెడ్డి, అలివేలు తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

సినిమా గైడ్

షుకూర్	పిదా
ఎస్వీ మహల్	నక్షత్రం
ఎస్వీ డీలక్స్	దర్శకుడు
అజంతా	గౌతమ్‌నంద

చింతలపట్టెడలో ఘనంగా దీపపు పూజలు

నగరి: నగరి మున్సిపాలిటీ చింతలపట్టెడలో ద్రౌపదీ సమేత శ్రీ ధర్మరాజుల తిరుణాళ్ళను పురస్కరించుకుని గురువారం దీపపు పూజలు ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అమ్మవారిని పుష్పాలంకరణతో అలంకరించి మహిళలచే దీపపు పూజలు చేపట్టారు. ఆలయ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు నటరాజX , సభ్యులు పాల్గొన్నారు.



తప్పుడు సర్వేల గ్రామ సభ మాకొద్దు

సభను అడ్డుకున్న ఎంపీటీసీ మోహన్‌మొదలి

నాగలాపురం: తప్పుడు సర్వేలతో నిర్వహిస్తున్న గ్రామసభ మాకొద్దంటూ నాగలాపురం ఎంపీటీసీ మోహాX మొదలి గ్రామసభను అడ్డుకున్నారు. గురువారం నాగలాపురంలోని పంచాయతీ కార్యాలయ ఆవరణలో సర్పంచ్X మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. గత 6 నెలలకు ముందు నాగలాపురంలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కింద పక్కా గృహాలు లేని వారికి గృహాల మంజూరు కోసం ప్రత్యేక సర్వేను నిర్వహించారు. ఈ సర్వేలో పక్కా గృహాలు మంజూరైన వారి వివరాల పట్టికను ఈ గ్రామసభ ప్రారంభ దశలో పంచాయతీ సిబ్బంది చదివి వినిపిస్తుండగా గ్రామసభకు హాజరైన ఎంపీటీసీ మోహన మొదలి మాట్లాడుతూ పక్కాగృహాలు ఉన్న ధనవంతులకు మళ్లీ ఇండ్లు మంజూరు చేయడం ఏమిటని ఎంపీడీవో కలీల్ షాహెబ్‌ను ప్రశ్నించారు. తప్పుడు సర్వేలతో పేద వారి కడుపు కొట్టవద్దని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీలకు అతీతంగా ప్రభుత్వ పథకాలను నిరుపేద ప్రజలకు అందించాలే తప్ప ఇలా ఇష్టానుసారం దోచుకోవడం సరికాదన్నారు. ఈతప్పుడు సర్వేను రద్దు చేసి రీ సర్వే చేయాలంటూ గ్రామసభను అడ్డుకోవడంతో ప్రారంభమైన 15 నిమిషాల్లోనే సభ ఆగిపోయింది. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ సుధాకర్, పంచాయితీ ఈవో నాగరాజు, జన్మభూమి కమిటీ సభ్యుడు పార్థిబX , ఉప సర్పంచ్X అభిరామి, వార్డు సభ్యులు బాబు, నళX పాల్గొన్నారు.


గ్రామసభలో అధికారులను ప్రశ్నిస్తున్న ఎంపీటీసీ మోహాX మొదలి

సమస్యల పరిష్కారానికే పల్లెనిద్ర

నారాయణవనం: 'పల్లెనిద్రలో రెవెన్యూ అధికారులు' కార్యక్రమంలో మండలంలోని పాలమంగళం దక్షిణపు కండ్రిగలో తహసీల్దార్ కరుణకుమారి తమ సిబ్బందితో పల్లెనిద్ర చేపట్టారు. ఈ పల్లెనిద్ర కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జాయింట్ కలెక్టర్ గిరీషా మాట్లాడుతూ స్థానికుల నుంచి సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి అలాగే పట్టాదారు పాసుపుస్తకం పొందని వారిని గుర్తించి భూమి హక్కు కలిగిన వారికి పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీకి చర్యలు తీసుకుంటున్నట్టు వెల్లడించారు. అలాగే ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్న వారి వివరాలను తెలుసుకుని అర్హతగల వారికి ప్రభుత్వ నిబంధనల మేరకు పట్టా మంజూరు చేసేందుకు తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రేషX కార్డులు లేని కుటుంబాలను గుర్తించి కార్డుల మంజూరుకు జిల్లా ఉన్నతాధికారులకు నివేదించనున్నట్టు తెలిపారు. గ్రామంలో ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందించి జిల్లా ఉన్నతాధికారులకు నివేదించి పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్X బాల సుబ్రహ్మణ్యం, రెవెన్యూ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

పాపిరెడ్డిపల్లెలో..

శ్రీరంగరాజపురం: ఎస్ఆర్‌పురం మండలం పాపిరెడ్డిపల్లెలో రెవెన్యూ అధికారులు పల్లెనిద్ర నిర్వహించారు. గురువారం రాత్రి పాపిరెడ్డిపల్లె గ్రామంలో వినాయకస్వామి ఆలయంలో పల్లెనిద్ర చేసి అక్కడే గ్రామస్థులతో మమేకమై భూసమస్యలు లేకుండా పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటలక్ష్మమ్మ, ఆర్ఐ ఏకాంబరం, వీఆర్‌వో గోవర్ధX రెడ్డి, డీలర్ల సంఘ అధ్యక్షుడు జయరాంనాయుడు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.


పాపిరెడ్డిపల్లెలో జరిగిన పల్లెనిద్రలో రికార్డులను పరిశీలిస్తున్న రెవెన్యూ సిబ్బంది

ఉత్తరపు కండ్రిగలో..

పుత్తూరురూరల్: పల్లెనిద్రలో రెవెన్యూ అధికారుల కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఉత్తరపుకండ్రిగలో తహసీల్దార్ రంగస్వామి తమ సిబ్బందితో పల్లెనిద్ర చేపట్టారు. స్థానికుల నుంచి సమస్యలను అడిగి తెలుసుకుని, పట్టాదారు పాసుపుస్తకం పొందని వారిని గుర్తించి భూమిహక్కు కలిగిన వారికి పట్టాదారు పాసుపుస్తకం పంపిణీకి చర్యలు తీసుకుంటున్నట్టు వెల్లడించారు. అలాగే ప్రభుత్వభూమిని ఆక్రమించుకున్న వారి వివరాలను తెలుసుకుని అర్హతగల వారికి ప్రభుత్వ నిబంధనల మేరకు పట్టా మంజూరు చేసేందుకు తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే రేషX కార్డులు లేని కుటుంబాలను గుర్తించి నిత్యావసర వస్తువులను పొందేందుకు కార్డుల మంజూరుకై జిల్లా ఉన్నతాధికారులకు నివేదించనున్నట్టు తెలిపారు. గ్రామంలో ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందించి జిల్లా ఉన్నతాధికారులకు నివేదించి పరిష్కారానికి కృషి చేయడం వంటి కార్యక్రమాలను పారదర్శకంగా చేపట్టడమే ప్రధాన ముఖ్యాంశాలను పల్లెనిద్ర కార్యక్రమంలో చేపట్టనున్నట్టు రంగస్వామి తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ కృష్ణయ్య, సర్వేయర్ సురేష్, రెవెన్యూ కార్యదర్శి అరుణ, సర్పంచ్X లత పాల్గొన్నారు.

కన్నికాపురం రైతుల సేవలో రెవెన్యూ శాఖ

నగరి: నగరి మండలంలోని కన్నికాపురం గ్రామంలో గురువారం తహసీల్దార్ వెంకటరమణ ఆధ్వర్యంలో రైతుల సేవలో రెవెన్యూశాఖ కార్యక్రమం జరిగింది. గ్రామ పరిధిలోని రైతులు పాల్గొన్నారు. ఇప్పటివరకు పట్టాదారు పాసుపుస్తకాలు పొందని వారు, వX బీ ఖాతాలో భూముల సర్వే నంబర్లు నమోదు కాకపోయినా అలాంటి సమస్యలు పరిష్కరించుకోవచ్చని, ఇక్కడే దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ రైతులను కోరారు. గ్రామంలో చెరువులు, గుంటలు ఆక్రమణలకు గురై ఉంటే చెప్పాలని రైతులను కోరారు. ఈ సందర్భంగా కన్నికాపురం గ్రామంలో 25 మంది రైతులు పాసుపుస్తకాలు ఇప్పటి వరకు పొందకపోవడంతో అందులో 12 మందికి అక్కడికక్కడే పంపిణీ చేశారు. భూముల విస్తీర్ణతలకు సంబంధించి ఐదు దరఖాస్తులు అందడంతో ఆ సమస్యలను పరిష్కరించారు. రైతులు వారి వారి సమస్యలను అధికారుల దృష్టికి తెచ్చారు. కార్యక్రమంలో ఆర్ఐలు ధనంజయలు, మునికృష్ణ, సర్వేయర్ వాసు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.


కన్నికాపురంలో రైతులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తున్న తహసిల్దార్, సిబ్బంది

దళవాయి అగ్రహారంలో రెవెన్యూ అధికారులు

సత్యవేడు: రైతుసేవలో రెవెన్యూశాఖ కార్యక్రమంలో భాగంగా తహశీల్దార్ బృందం గురువారం దళవాయి అగ్రహారంలో పర్యటించింది. జిల్లాకలెక్టర్ ఆదేశాలమేరకు దళవాయి అగ్రహారం రెవెన్యూ గ్రామాన్ని మొదటగా ఎంపికచేసుకుని వందశాతం రెవెన్యూ సమస్యలు లేని గ్రామంగా తీర్చిదిద్దేదిశగా తహసీల్దార్ పి.సి.శ్రీనివాసులు కృషిచేస్తున్నారు. ఇందులోభాగంగానే దళవాయిఅగ్రహారం వెళ్లిన సుమారు 200మంది రైతులకు 1బి ఖాతానంబర్లు కలిగిన నకల్లను పంపిణీ చేశారు. ఇందులో ఏవైనా తప్పులు ఉన్నట్లైతే తమదృష్టికి తీసుకురావాలని సూచించారు. వీటితో పాటు గ్రామంలో మరేఇతర రెవెన్యూ సమస్యలు ఉన్న తమదృష్టికి తీసుకువస్తే తక్షణం పరిష్కరిస్తామని తహసీల్దార్ తెలిపారు. పట్టాదార్ పాసుపుస్తకాలు, ఆన్‌లైన్‌లో పేర్లు తప్పుగానమోదై ఉన్నాయని, సేర్వేనంబర్లు కొన్ని పట్టాదార్‌పాసుపుస్తకాల్లో నమోదు కాలేదని 20 మంది రైతులు ఆర్జీలు సమర్పించారు. వీటిని మీసేవాకేంద్రాల్లో నమోదు చేసుకుని వచ్చిన వెంటనే సమస్యలను పరిష్కారిస్తామని తహసీల్దార్ రైతులకు తెలిపారు.

సర్వేయర్ లేకుండా..

రెవెన్యూ సమస్యలు అధికభాగం సర్వేయర్ తోనే ముడిపడి ఉంటాయి. మండలంలో గురువారం ప్రారంభమైన రైతుసేవలో రెవెన్యూశాఖ కార్యక్రమానికి సర్వేయర్ లేకుండానే కార్యక్రమం సాగింది. 1బి ఖాతాల్లో కొలతల నిర్ధరణ జరుగుతుంది. అలాంటిది వందశాతం రెవెన్యూసమస్యల పరిష్కారానికి సర్వేయర్ లేకుండా కార్యక్రమం సాగడంపై రైతులు కొందరు ఈకార్యక్రమంపై నిరాశ వ్యక్త పరుస్తున్నారు. ఈకార్యక్రమంలో ఆర్ఐ అనిల్‌కుమార్, ఇన్‌చార్జి వీఆర్వో విద్యాసాగర్ తదితరులుపాల్గొన్నారు.

పోలీసుల కొవ్వొత్తుల ర్యాలీ

సత్యవేడు: ప్రమాదరహిత సత్యవేడు నిర్మాణం దిశగా ప్రతి ఒక్కరు అడుగు ముందుకేసి పోలీసులకు సహకరించాలని కోరుతూ సత్యవేడు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నరసింహులు ఆధ్వర్యంలో పట్టణంలో బుధవారం సాయంత్రం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్యవేడు పరిసరగ్రామల నుంచి కొందరు మద్యం తాగి వాహనాలు నడుపుతూ నిత్యం ప్రమాదాల బారిన పడుతున్నారన్నారు. మనకున్న అంతంత మాత్రం రోడ్లపై అతివేగంగా వాహనాలు నడపడం వల్లకూడా అనేక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయన్నారు. వీటన్నింటిని రూపుమాపే దిశగా సత్యవేడు సర్కిల్ పరిది లోని అన్ని పోలీస్టేషన్‌ల పరిధిలో ప్రమాదాలను నివారించేందుకు అనేకచర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఒక్కరు ప్రమాదాల బారిన పడకుండా హెల్మెట్ ఉపయోగించాలని, మద్యంతాగి వాహనాలు నడపడం, లైసెన్స్‌లు లేకుండా వాహనాలు నడపటం చట్టరీత్యానేరమని ఆయన పేర్కొన్నారు. ఇందులో భాగంగానే పట్టణంలో అవగాహనకోసం కొవొత్తుల ర్యాలీ నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మల్లేష్‌యాదవ్, మేజర్‌పంచాయితీ ఈవో గిరిధర్, పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు, స్థానిక యువత పాల్గొన్నారు.


కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు

మద్యం దుకాణం వద్దంటూ జనం నిరసన

సత్యవేడు: చర్చ్ సమీపంలో మద్యం దుకాణం ఏర్పాటు చేసి తమమనోభావాలు దెబ్బతీయొద్దని కోమిగుంటవాసులు గురువారం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. గత వారం క్రితం ఎక్సైజ్‌శాఖ సీఐ శ్రీహరి రెడ్డిని కలిసి తమ గోడు వెల్లబోసుకున్నా సంబంధిత అధికారులు స్పందించలేదని వారు వాపోయారు. పట్టణంలో మద్యం దుకాణాలు ఉండకూడదని ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు ఉన్న నేపథ్యంలో కొన్ని చోట్ల దుకాణాలను పట్టణానికి దూరంగా ఏర్పాటు చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఓమద్యం దుకాణాన్ని సరిహద్దులో ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేశారు. దీనిని గుర్తించిన గ్రామస్తులు తమ గ్రామ సమీపంలో మద్యం దుకాణం వద్దని అత్యంతసమీపంలో ఇంజనీరింగ్ కళాశాల, చర్చి ఉన్నందున దుకాణం ఏర్పాటు చేయొద్దని చర్చ్‌ఫాదర్ నాగరాజు పేర్కొన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థులకు చదువులకు ఇబ్బంది అవుతుందని దీనిని దృష్టిలో ఉంచుకుని షాపు పెట్టవద్దని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ శ్రీనివాసులుకు వినతి పత్రం ఇచ్చారు.


ర్యాలీ నిర్వహిస్తున్న కోమిటిగుంట వాసులు

1వ వార్డులో అభివృద్ధి శూన్యం

నగరి: నగరి మున్సిపాలిటీ 1వ వార్డులో మూడేళ్ళవుతున్నా ఇంతవరకు ఎలాంటి అభివృద్ధి జరగలేదని ప్రజలు తమను దుమ్మెత్తిపోస్తున్నారని వార్డు టీడీపీ కౌన్సిలర్ లత, పార్టీ అధ్యక్షుడు చలపతి తెలిపారు. గురువారం వార్డులోని గ్రామదేవత సామాలమ్మ ఆలయం వద్ద టీడీపీ వార్డు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1వ వార్డు పరిధిలో 14 గ్రామాలు ఉన్నాయని ఇంత వరకు సిమెంటు రోడ్లు, వీధిలైట్లు, తాగునీటి వసతులు లేవన్నారు. జాతీయ రహదారిలో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, అందుచేత రోడ్డుకు ఇరువైపులా మున్సిపాలిటీ పరిధిలో లైట్లు వేయాలన్నారు. అభివృద్ధి జరగలేకపోవడంపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని కౌన్సిలర్ లత, చలపతి తెలిపారు. పార్టీ కార్యదర్శి మురళి, గోపి, మునస్వామి, నాగభూషణం, భారతి, మరగదం పాల్గొన్నారు.

విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్

విజయపురం: విజయపురం, ఆలపాకకండ్రిగ విద్యార్థులకు గురువారం వైద్యసిబ్బంది ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు. పాఠశాలకు గైర్హాజరు అయిన విద్యార్థులు సమీప పాఠశాలలో వేస్తున్నప్పుడు కూడా సద్వినియోగం చేసుకోవచ్చని వైద్యాధికారి గుణశేఖర్ తెలిపారు.

సంపూర్ణ మద్యనిషేధం అమలు చేయాలి

పుంగనూరు రూరల్: రాష్ట్రంలో సంపూర్ణ మద్యనిషేధం అమలు చేయాలని ఎంపీపీ నరసింహులు, జడ్పీటీసీ వెంకటరెడ్డియాదవ్ డిమాండ్ చేశారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యాసంస్థల మధ్యలో మద్యం షాపులు ఏర్పాటు చేయడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. మద్యం విక్రయాల వల్ల రైతులు, కూలీల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని మండిపడ్డారు. తాండాల్లో నాటు సారా తయారీని అరికట్టినట్టే మద్యం షాపులను పూర్తిగా రద్దు చేయాలన్నారు. సమావేశంలో ఎంపీటీసీ హేమచంద్ర, వైసీపీ నాయకులు బాబునాయక్, వెంకటరెడ్డి, రమణ తదితరులు పాల్గొన్నారు.

పక్కాగృహాలకు లబ్ధిదారులను గుర్తించేందుకే గ్రామసభలు


గ్రామసభలో మాట్లాడుతున్న ఎంపీడీవో లక్ష్మీపతినాయుడు

పుంగనూరు రూరల్/రామసముద్రం/సోమల/చౌడేపల్లె: ఇళ్లులేని నిరుపేదలను గుర్తించడానికి గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు పుంగనూరు ఎంపీడీవో లక్ష్మీపతి నాయుడు తెలిపారు. గురువారం పుంగనూరు మండలం లోని సుగాలిమిట్ట పంచాయతీలో జరిగిన గ్రామసభలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 16 తేదీ వరకు గృహ నిర్మాణాల కోసం దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉందన్నారు. గ్రామంలో ఇళ్లులేని వారు ఆధార్, రేషన్ కార్డులు సర్పంచ్, కార్యదర్శికి అందజేయాలన్నారు. సమావేశంలో హౌసింగ్ ఏఈ ఓబుల్‌రెడ్డి, సర్పంచ్ వెంకటరమణనాయక్, కార్యదర్శి సరోజమ్మ, జన్మభూమి కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు. ● రామస ముద్రం మండలంలోని కేసీపల్లె, మినికి, రాగిమాకుల పల్లె, కాప్పల్లె, పెద్దకురప్పల్లె, చెంబకూరు పంచాయతీల్లో గ్రామసభలు ఏర్పాటు చేసి ఇళ్లులేని లబ్ధిదారులను ఎంపిక చేసి జిల్లా అధికారులకు పంపనున్నట్లు ఎంపీ డీవో వెంకటసిద్దయ్య తెలిపారు. సర్పంచ్‌లు తిప్పన్న, ఎంపీ.రమణ, రెడ్డిశేఖర్, కార్యదర్శులు నవాజ్, వసుంధర, పుష్పావతి, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. ● సోమల మండలంలోని పొదలగుంట్లపల్లెలో జరిగిన గ్రామసభలో తహసీల్దార్ వెంకటస్వామి మాట్లాడుతూ పీఎంఏవైపై పథకం ద్వారా ఇళ్లులేని వారి వివరాలు సేక రించి అర్హులైన వారికి గృహాలు మంజూరు చేస్తామ న్నారు. సమావేశంలో హౌసింగ్ ఏఈ శ్రీరాములు, సర్పంచ్ సుజాత, ఆర్ఐలు విష్ణురాం, బాజీ, లబ్ధిదారులు పాల్గొన్నారు ● చౌడేపల్లె మండలం చారాల పంచాయతీ కార్యాలయంలో జరిగిన గ్రామసభలో తహసీల్దార్ భాగ్య లత మాట్లాడుతూ వివిధ భూ సమస్యలపై అర్జీలు వచ్చినట్లు తెలిపారు. చారాల గ్రామంలోనే పల్లెనిద్ర చేస్తున్నట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ శ్రీనివా సరావు, సర్వేయర్ రవి, వీఆర్వో అశోక్‌రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

నవోదయం పథకంతో జీవనోపాధి


గిరిజనలకు పాడి ఆవులను పంపిణీ చేస్తున్న అధికారులు

పుంగనూరు రూరల్: నాటుసారా తయారీ అరికట్టడం ద్వారా జీవనోపాధి కోల్పోయిన కుటుంబాలను ఆదుకునేం దుకు ప్రభుత్వం నవోదయం పథకం ద్వారా పాడి ఆవులను అందజేస్తున్నట్లు ఎంపీడీవో లక్ష్మీపతినాయుడు తెలిపారు. గురువారం మండలంలోని సుగాలిమిట్ట పంచా యతీలోని ఏడు తాండాల్లో 30 కుటుంబాలకు పాడి ఆవులు, ఏడు కుటుంబాలకు గొర్రెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ సారా తయారీ, విక్రయం నిలిపివేసిన 68 కుటుంబాలకు నవోదయ పథకం ద్వారా జీవనోపాధి కల్పనకు ప్రభుత్వానికి ప్రతి పాదనలు పంపగా 37 యూనిట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. యూనిట్‌కు ప్రభుత్వం సబ్సిడీతో రూ.60వేలు మంజూరు చేయగా బ్యాంక్ ద్వారా రూ.40వేలు మంజూ రు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటరమణ, ఎస్‌బీఐ అధికారులు పాల్గొన్నారు.

సంఘాలతో రైతుల ఆర్థికాభివృద్ధి


రైతులకు చెక్కులు అందజేస్తున్న డీఆర్‌డీఏ డీపీవో కనకరాజు

చౌడేపల్లె: సంఘాలతో రైతులు ఆర్థికాభివృద్ధి చెందుతారని డీఆర్‌డీఏ డీపీవో కనకరాజు అన్నారు. గురువారం స్థానిక వెలుగు కార్యాలయంలో జరి గిన రైతుసంఘ సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతుల పండించిన పంటలకు గిట్టు బాటు ధరలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లాలో 12 మండ లాల నుంచి 1650 రైతు సంఘాలు ఏర్పాటు చేసి నట్లు తెలిపారు. రైతు సంఘాలకు వెలుగు ద్వారా నిధుల అందజేసి వివిధ రకాల వ్యాపారాలు చేసు కోవడానికి అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. చౌడేపల్లె మండలం చింతపండు వ్యాపారానికి పేరుపొందడంతో వ్యాపారం చేయడానికి అధిక ప్రాధాన్యం కల్పించడం జరుగుతుందన్నారు. అనంతరం రైతులకు రూ.25లక్షల విలువ చేసే చెక్కులను అందజే శారు. కార్యక్రమంలో ఎంపీపీ అంజిబాబు, ఎంపీడీవో శంకరయ్య, ఏపీఎం నరోత్తమరెడ్డి, సీసీ ప్రకాశ్, సిబ్బంది, రైతుసంఘ మండలాధ్యక్షుడు పాలేటి, మహిళా సభ్యులు పాల్గొన్నారు.

పాడి పరిశ్రమతో రైతుల ఆర్థికాభివృద్ధి


రైతులకు జొన్నలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ అంజిబాబు

చౌడేపల్లె: పాడి పరిశ్రమతో రైతులు ఆర్థికాభివృద్ధి చెందుతారని ఎంపీపీ అంజిబాబు అన్నారు. గురువారం చౌడేపల్లె పశువైద్య కార్యాలయంలో సబ్సిడీ విత్తన జొన్నలను పాడి రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్ విలువ రూ.252ఉన్న 5 కిలోల జొన్నలను ప్రభుత్వం 75శాతం రాయితీతో రూ.70.50కే అందిస్తున్నట్లు తెలిపారు. ఒక్కో రైతులకు 10కిలోల జొన్నలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో శంకరయ్య, పశువైద్యాధికారి దినేశ్‌రెడ్డి, ఎంపీటీసీ పద్మనాభరెడ్డి, పాడి రైతులు పాల్గొన్నారు.

14న ఉచిత వైద్యశిబిరం


పోస్టర్లు ఆవిష్కరిస్తున్న శ్రీనాథరెడ్డి తదితరులు

పుంగనూరు: మాజీ ఎంపీ ఎన్.రామకృష్ణారెడ్డి ఏడో వర్ధంతి సందర్భంగా ఈ నెల 14న పుంగనూరు పట్టణం లోని ప్రజాదర్బార్ భవన్‌లో ఉచిత వైద్యశిబిరం నిర్వ హించనున్నట్లు టీడీపీ నాయకుడు శ్రీనాథరెడ్డి తెలిపారు. గురువారం ఉచిత వైద్యశిబిరం పోస్టర్లను ఆవిష్కరిం చారు. గుండెజబ్బులు, మూత్ర పిండాల సమస్యలు, మలేరియా, మధుమేహం, డెంగీ టైఫాయిడ్, ఎముకలు, దంత సమస్యలు, చర్మవ్యాధులు, చిన్నపిల్లలు, స్త్రీలకు సంబంధించిన వ్యాధులకు చికిత్స అందించడం జరుగు తుందన్నారు. ఈ అవకాశాన్ని రామసముద్రం, చౌడేపల్లె, పెద్దపంజాణి, పుంగనూరు మండలాల ప్రజలు సద్వి నియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు రత్నమ్మ, వెంకటరమణ, నరేంద్ర బాబు, కృష్ణప్ప తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే దేశాభివృద్ధి సాధ్యం


విద్యా సామగ్రి అందిస్తున్న దాత పవన్‌కుమార్‌రెడ్డి

రామసముద్రం: విద్యతోనే దేశాభివృద్ధి సాధ్యమవు తుందని మల్లెల ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, ప్రముఖ పారిశ్రామికవేత్త మల్లెల పవన్‌కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం రామసముద్రం మండలం కాప్పల్లె పంచా యతీలోని కాప్పల్లె, చెన్నారెడ్డిపల్లె, దిన్నిమీద దిగువహ రిజనవాడ, బలిజపల్లె, దిగువపల్లె, అజ్జురెడ్డిపల్లె, నల్లజి న్నేపల్లె పాఠశాలల్లో విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రతి విద్యార్థి పాఠశాల స్థాయినుంచి మంచి న డవడికతో విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ఎంపీ.రమణ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి బాగా చదవి తల్లిదండ్రులకు, పాఠశాలకు, ఉపాధ్యాయులకు మంచిపేరు తీసుకురావాలని కోరారు. సదుం రవీంద్ర మాట్లాడుతూ మల్లెల ఫౌండేషన్ ఉన్నత ఆశయంతో మండలంలోని 10 వేల మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. దాత ఆశయం మేరకు విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ శంకర, హెచ్ఎంలు యర్రయ్య, బాలాజీ, మహీధరరావు, ప్రసన్నలక్ష్మి, ఉపాధ్యాయులు ప్రవీణ, మీనాకుమారి, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంటింటి సర్వేలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు


సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ వర్మ

పుంగనూరు: పట్టణ పరిధిలో నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ కెవిఎల్.వర్మ హెచ్చరించారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో బిల్‌కలెక్టర్లు, మున్సిపల్ రెవెన్యూశాఖ అధికారుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మౌలిక వసతులు కల్పించాలంటే వార్డుల్లోని ప్రతి ఇంటి వివరాలు పూర్తి స్థాయిలో సేకరించాలన్నారు. చిరునామా కోసం ఇబ్బందులు పడకుండా వీధిలోకి వెళ్లగానే ఆ ప్రాంతంలోని ఇళ్ల వివరాలు బోర్డులో తెలిసే విధంగా పనిచేయాలన్నారు. సమావేశంలో మేనేజర్ వెంకట్రామయ్య, టీపీవో కృష్ణారావు, ఆర్ఐ సబ్దర్‌హుసేన్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం చంద్రబాబుపై జగన్ వ్యాఖ్యలు సరికాదు

సోమల: సీఎం చంద్రబాబుపై వైసీపీ అధ్యక్షుడు జగన్మోహనరెడ్డి చేస్తున్న వ్యాఖ్య లను టీడీపీ నాయకులు ఖండించారు. గురువారం ఇరికిపెంటలో జరిగిన కార్య కర్తల సమావేశంలో తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి మధుసూదన్‌నాయుడు మాట్లాడు తూ రాష్ట్రాభివృద్ధి కోసం అహర్నిశలు కష్టప డుతున్న చంద్రబాబుపై జగన్ వ్యాఖ్యలు సరికాదన్నారు. టీడీపీ నేతలు సుబ్రహ్మణ్యం నాయుడు, రెడ్డిశేఖర్ నాయుడు, ఉమాపతి, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనుల్లో జాప్యం వద్దు

రొంపిచెర్ల /కల్లూరు: మండలంలో చేపట్టిన ఉపాధి పనుల్లో జాప్యం చేయొద్దని ఏపీడీ నందకుమార్‌రెడ్డి అన్నారు. గురు వారం ఆయన ఉపాధిహామీ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. వచ్చే నెలాఖరుకు మండలంలో 455 మరుగుదొడ్ల నిర్మాణాలు, 300 ఫారంపాండ్‌లు, 450 ఎకరాల్లో మామిడి మొక్కల పెంపకం పనులు పూర్తి చేయాలన్నారు. ఏపీవో వెంకటేష్ వీసీవో వెంకటరమణ, టీఏ కృష్ణ య్య, కీర్తి, మల్లికార్జున పాల్గొన్నారు. ● పులిచెర్ల ఉపాధి కార్యాలయంలో ఏపీడీ నందకుమార్‌రెడ్డి ఉపాధి పనుల ప్రగతిని సమీక్షించారు. ఏపీవో సుజాత, ఈసీ రెడ్డప్ప, టీఏలు పాల్గొన్నారు.

జిప్సంతో వేరుశనగలో నూనెశాతం వృద్ధి


నంజంపేటలో వేరుశనగ పొలాలను పరిశీలిస్తున్న డీడీఏ భగవత్ స్వరూప్

సోమల: జిప్సం వాడకంతో వేరుశనగలో నూనెశాతం వృద్ధి చెందుతుందని రాష్ట్ర వ్యవసాయశాఖ డీడీఏ అధికారి భగవత్ స్వరూప్ అన్నారు. గురువారం సోమల మండలంలోని నంజంపేటలో చంద్రన్న రైతు క్షేత్రం పొలాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేరుశనగలో అంతర పంటలుగా జొన్న, కంది, అనప, అలసందలు వేయడం వల్ల కలిగే ప్రయోజనాలు వివరించా రు. విత్తన శుద్ధి చేయడం వల్ల కలిగే ఉపయోగాలు, మొక్కల సాంద్రత, శత్రువు మిత్ర పురు గుల నిష్పత్తిపై అవగాహన కల్పించారు. ఏడీఏ శివకుమార్, ఏవోలు షణ్ముగం, భారతి, రామాంజనేయరెడ్డి, ఏఈవోలు, ఎంపీఈవోలు పాల్గొన్నారు.

నేడు ఇరికిపెంటలో శ్రీనివాస కల్యాణోత్సవం

సోమల: మండలంలోని ఇరికిపెంటలో తిరుమల-తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీనివాస కల్యాణోత్సవం నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం సాయంత్రం 4 గంటల నుంచి అన్నమాచార్య కళాకారులచే సంగీత కా ర్యక్రమాలు, 5నుంచి హరికథలు, 6గంటలకు శ్రీనివాస కల్యాణోత్సవం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.